website : www.yagnopaveetham.co.in e-mail : yagnopaveetham@gmail.com



# యజ్ఞోపవీతం

బ్రాహ్మణ చైతన్య మాస పత్రిక

సంపాదకులు :
"సమాజ సేవారత్న" ఒరుగంటి మల్లిక్
విడిప్రతి : రూ. 15/-










శ్రీ సాయి సమాధి శతాబ్ది ఉత్సవాల సందర్భముగా
సాయిసన్నిధి పత్రిక అందిస్తున్న కానుక !

ఈ ఆఫర్ ఈ జూన్ 18 వరకు మాత్రమే.

5 సం॥రాలు సాయిసన్నిధి మాస పత్రిక చందా రూ. 950/- చెల్లించిన వారికి
శ్రీ పత్తి నారాయణరావు గారు రచించిన శ్రీ సాయి సచ్చరిత్రము పారాయణ గ్రంథం
+ బాబా కలర్ ఫోటో (రూ. 100/- విలువ చేసే) ఉచితంగా
మీకు కొరియర్ / రిజిష్టర్ పోస్టులో పంపబడును.

చిరునామా : సాయిసన్నిధి, 5/51, శివాలయం వీధి,
మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా. సెల్ : 9966250595 కు పంపగలరు.

SBI Online A/c. No. 30760713875 IFS Code : SBIN0012918 కు పంపవచ్చు లేదా
PAYTM - 9966250595 కు పంపవచ్చు. ఇదే నెంబరుకు మీ చిరునామా ను SMS చేయవచ్చు.

యజుర్వేద సంధ్యా వందన వి.సి.డి. లు లభించును.



+



=150/-

సంధ్యావందనం ఎలా చేయాలి ? ఉచ్ఛరణ, ముద్రలు, ఆచరణ పద్ధతులు మీకు వీడియోగా చూపిస్తూ సంధ్యావందనం
(యజుర్వేదం) ఆచరించబడింది. వెల రూ. 130/- ఈ వి.సి.డి. తోపాటు సంధ్యావందన పుస్తకం కూడా యివ్వబడును. ఇతర రాష్ట్రాలవారు,
రిజిష్టర్ పోస్ట్‌లో కోరువారు రూ. 150/- లు చెల్లించవలెను.

వివరములకు : యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595 , 94404 58966

## ఈ పత్రిక ముఖ్యోద్ధేశ్యం

**పురాణ ఇతిహాసాలు వెల్లడించినట్లు బ్రాహ్మణుడు ఆదర్శవంతుడుగా ఉండాలి. అపుడే సమాజం బాగుంటుంది. "సర్వేజనా సుఖినోభవంతు" అని కోరుకునే బ్రాహ్మణుడు తాను ఆచరించాల్సిన బాధ్యతలను గుర్తుచేసి, తద్వారా సమాజంలో మంచి ఆదర్శవంతమైన మార్పు తేవడానికే ఈపత్రిక కృషిచేస్తుంది.**

ఈ పత్రికలోని ప్రతి అంశం ప్రతి మనిషీ ఆచరిస్తే **"స్వర్గథామమే"** అవుతుంది.

**ఇది ఒక కులపత్రిక కాదు.ఇది ప్రజాహిత పత్రిక**

**ప్రతి బ్రాహ్మణుడిపై వున్న బాధ్యతలు :**

**1.దేశభక్తి** **2.హిందుత్వం**
**3.ఆస్తికత్వం** **4.సదాచారాల సంరక్షణ**
**5.వేదాల పరిరక్షణ** **6.శీలత**

**ఇత్యాది గుణాలు కలిగి, సంఘంలో ఆదర్శపాయ్రుడై వుండాలని 'యజ్ఞోపవీతం' అభిలషిస్తుంది.**

**యజ్ఞోపవీతం పత్రిక చందా వివరాలు**

**వార్షిక చందా రు. 200/-**
**3సం॥లకు రు. 580/-**
**5సం॥లకు రు. 950/-**
**జీవితచందా రు. 2,000/-**

<u>గమనిక:</u>- పైకం యం.ఓ. లేదా ఆన్‌లైన్ ద్వారా పంపగలరు.
<u>చిరునామా :</u>-యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి, మార్కాపురం- 523316కు పంపండి.

**S.B.I.Online A/C No: నెం:30186257961For NETT BANKING I.F.S.Code: S.B.I.N0012918**
**SYNDICATE BANK.Online A/C No: నెం:36673070001720,**
**I.F.S.Code: Sy.NB.00013667,**
**S.B.I.ఆన్‌లైన్‌లో నగదుగా చెల్లించేవారు అదనంగా రు.60/- చెల్లించవలెను.**

**యజ్ఞోపవీతం పత్రిక్కి చందా రూ.250/- Paytm ద్వారా 9966250595 కు కూడా చెల్లించవచ్చు!డి.డి.లు/చెక్కులు యజ్ఞోపవీతం,మార్కాపురం పేరుతో పంపవచ్చు.**

వివరాలకు : యజ్ఞోపవీతం,
5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316, ప్రకాశంజిల్లా.
సెల్: 9966250595/9440458966.
ప్రకటనదారులు కూడా పైచిరునామాను సంప్రదించగలరు.
సెల్:9440458966.
ఫోన్: 08596-222325./08596-222216.


ప్రారంభం: అక్టోబర్-2004

# యజ్ఞోపవీతం

5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా
సెల్: 9966250595, ఫ్యాక్స్: 08596-222325.



**<u>గాయత్రి మంత్రం</u>**
ఓం భూర్భువ స్సువ: । ఓం తత్సవితు ర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి । ధియో యోన:ప్రచోదయాత్



**సంపుటి : 15(9) జూన్- 2018 సంచిక : 3**

## విషయసూచిక

| | |
|---|---|
| లేఖలు | : 4 |
| సంపాదకీయం | : 5 |
| జులై,ఆగషు,సెప్టెంబరు ముహూర్తాలు,పండుగలు,సెలవులు | : 6 |
| కేంద్రసాహిత్య అకాడమి అవార్డు గ్రహీత పెద్దిబొట్ల ఇకలేరు. | |
| హరికథకులు శ్రీగుండు వెంకట్రామశాస్త్రి కన్నుమూత | : 7 |
| రమణదీక్షితులు ఆరోపణలపై సి.బి.ఐ.విచారణ ఎందుకు వేయరు? | : 8 |
| వార్తలు | : 9 |
| తిరుమల ఏమి జరిగింది? ఏమి జరుగుతున్నది... | : 10,11 |
| భగవద్గీత-ఒక మానసిక చికిత్స | : 12,13 |
| వార్తలు | : 14 |
| ఒకవైపు దీక్షితులకు ద్రోహం,మరోవైపు అర్చకులకు అభయహస్తం అంటూ తాయిలం | : 15 |
| **ధారావాహిక:** బ్రాహ్మణౌన్నత్వము -శ్రీమేరికపూడి సీతాపతిరావు | : 16 |
| యజ్ఞోపవీతం -వివాహ బంధ: (8పేజీల అనుబంధం) | : 17 నుండి 24 వరకు |
| **ధారావాహిక:**: ఉపనిష్కథలు-ఎవరు గొప్ప | : 25,26 |
| **ధారావాహిక:** వ్యక్తిత్వ వికాసం- రామనామ మహిమ | : 27 |
| **ధారావాహిక: మహనీయులు:** విజయకృష్ణగోస్వామి | : 28 |
| వార్తలు | : 29,30 |
| **ధారావాహిక:**: మహిళాపేజిపోలికవల్లనే ఆదర్శం,అసూయ | : 31 |
| పితృదేవలు | : 32 |
| **ధారావాహిక:** ఆరోగ్య యజ్ఞం-బత్తిడి | : 33 |
| **ధారావాహిక:** ఉద్యోగ సమాచారం | : 34 |
| **ధారావాహిక:** చిన్నారుల పేజి- యదుష్టిధర్మబుద్ధి | : 36 |
| **ధారావాహిక:** మహిళాపేజి- పురాణ ఇతిహాసాలలో దర్శింపబడు సాధ్వీమణులు | : 35,36 |
| **ధారావాహిక:** మేనెల రాశిఫలాలు | : 37,38 |
| క్లాసిఫైడ్స్ | : 38 |

**email : yagnopaveetham@gmail.com**
**Website : www.yagnopaveetham.co.in**

*గమనిక:* ఈపత్రికలో ప్రచురించిన వ్యాసాలు రచయిత వ్యక్తిగత అభిప్రాయాలే. వాటికి పబ్లిషర్‌కు గానీ, ఎడిటర్‌కు గానీ సంబంధంలేదని స్పష్టం చేయుచున్నాము. - **సంపాదకులు**

# యజ్ఞ లేఖలు

## బ్రాహ్మణుని ఆరోగ్యానికి ఏది రక్ష!

ఆర్యా! మే నెల సంపాదకీయం బాగుంది. ప్రభుతంవ పరంగా కార్పొరేషన్ వారు ప్రభుత్వ నోటీసుకు తీసుకపోవాలి. బ్రాహ్మణుల్లో ఆర్థిరంగా వెనుకబడిన వారికి వైద్యపరంగా ఆర్థిక సహాయం లేదా వైద్య సహాయం పొందేలా చూడాలి.

**-శ్రీమతి హిమబిందు,విశాఖపట్టణం.**

ఆర్యా! మే నెల "దొందూ దొందే" వ్యాసం బాగుంది. ఆంధ్రరాష్ట్రంలో నిధులకొరత, తెలంగాణాలో నిధులు ఖర్చుచేయలేక పోవడం చాలా దౌర్భాగ్యం. ఇరువురూ వారికి చెందినవారికే ఋణాలు,సబ్సిడీలు మంజూరు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు వారిపై తగు చర్య తీసుకోవాలని కోరుతున్నాం. **-శ్రీయం.వి.కే.ఆచార్యులు,కావలి.**

ఆర్యా! మే నెలలో 30వ పేజీలో ప్రచురించిన మృత సమయము నందు అశౌచ సమయ నిర్ణయ చక్రము గురించి మేము తెలుకోగలిగాము ధన్యవాదాలు. **-శ్రీకె.యం.శేషాద్రి,ఒరిస్సా.**

ఆర్యా! మే నెలలో శ్రీయం.వి.ఆర్‌శాస్త్రిగారు సేకరించిన "వేదాలను వెక్కిరించే వెదవలకు కలనైనా ఊహించని నిజాలు"వ్యాసం బాగుంది. నమస్కారములు **-శ్రీజి.వి.కె.శాస్త్రి,విజయవాడ.**

***గమనిక:*** స్థలాభావం వల్ల అన్ని లేఖలను ప్రచురించలేకపోయాము. పాఠకులు సూచనలు కూడా పంపగలరు.-సంపాదకులు

## మా స్వచ్ఛంద ప్రతినిధులు

శ్రీఏ.సుదర్శనరావు,మియాపూర్,హైదరాబాద్,సెల్: 9963203924

శ్రీదోర్భాల కాశీనాథ్‌శర్మ,ఫతేనగర్,హైదరాబాద్,సెల్: 9441674418.

శ్రీకొండూరి వెంకట సుబ్రహ్మణ్యం,ఉండి,సెల్:9292659347,8816276614.

శ్రీచీమలమర్తి వెంకట సుబ్బారావు,ఒంగోలు, ఫోన్: 08592-237035.

శ్రీముప్పాళ్ళ శివప్రసాదరావు,నరసరావుపేట,సెల్:9247332807,08647-231580.

శ్రీ యం.సుబ్రహ్మణ్యశర్మ,రైల్వేకోడూరు,కడపజిల్లా,సెల్:7702632655.

### విలేకరులు

శ్రీ వంకా శ్రీహరిప్రసాదరావు,నెల్లూరు,సెల్: 8019979039.

శ్రీ గుదె అనంతరామయ్య,దుర్గి,గుంటూరుజిల్లా,సెల్: 9959147854.

శ్రీమతి కంభాలూరు వాణీమూర్తి(భాగ్యలక్ష్మి),సోమశిల,నెల్లూరుజిల్లా,

శ్రీ ద్వారకా శ్రీనివాస్,విజయనగరం,సెల్: 9849434509/7396560574.

శ్రీ కె.కృష్ణకిషోర్,ధర్మవరం,అనంతపురం జిల్లా,సెల్:9246865655.

శ్రీ నిట్టూరు జగదీష్‌బాబు,కానాల,కర్నూలుజిల్లా,సెల్:8978328266.

శ్రీవి.రమేష్‌శర్మ,విజయపురం,చిత్తూరుజిల్లా,సెల్:8096875111.

శ్రీసోమయాజుల రవీంద్రశర్మ,తోఫ్రాన్,మెదక్‌జిల్లా,సెల్:9440324181.

శ్రీలోకా రమేష్ చంద్ర,కనిగిరి,ప్రకాశంజిల్లా,సెల్: 9912309893.

శ్రీఅన్నవరం సత్యనారాయణరావు,నెల్లూరు,సెల్:9000744463

శ్రీఇసకపల్లి నాగరాజు,అద్దంకి,ప్రకాశం జిల్లా,సెల్:9700042625.

***గమనిక:*** **ప్రాతినిధ్యంలేనిప్రాంతాల్లో విలేకరులను తీసుకొనబడుతుంది. ఆసక్తి ఉన్నవారు సెల్:9966250595 ను సంప్రదించగలరు.2పాస్ పోర్టుసైజు ఫోటోలు,బయోడేటా, రూ.200/- పంపిన, వారికి ఐడెంటిటి కార్డు, ఒక బ్యానర్,రసీదు పుస్తకము పంపబడును. నియమితులైనవారు వార్తలు పంపుతూ,యజ్ఞోపవీతంపత్రిక చందాలు బుక్ చేయ వచ్చును.**

## యజ్ఞోపవీతం పత్రిక ఉన్న ఇంట సకల సౌభాగ్యాలే!

## యజ్ఞోపవీతం పత్రిక, సాయిసన్నిధి,వార్షిక చందాలు ఇక్కడ చెల్లించవచ్చు.

హైదరాబాద్‌లో - శ్రీఏ.సుదర్శనరావు,మియాపూర్,హైదరాబాద్ ,సెల్: 9963203924.

హైదరాబాద్‌లో - చందానగర్,హైదరాబాద్,సెల్: 7702221053.

తమిళనాడులో - పోరూరు,మద్రాసు,సెల్:9500039386.

నెల్లూరులో- శ్రీకామేశ్వరప్రసాద్-సెల్: 9492933026,8309768129.

ఒంగోలులో -ఖద్దర్‌రోడ్ సెల్:8886133123.

వారిని సంప్రదించి అక్కడనే డబ్బు చెల్లించి పొందవచ్చును.

### మేనెలలో యజ్ఞోపవీతం పత్రిక చందాలు చేర్పించిన ఆత్మీయులు

మా ప్రతినిధి శ్రీవంకాశ్రీహరిప్రసాదరావు,నెల్లూరు-3వార్షిక చందాలు

మా ప్రతినిధి శ్రీఇసుకపల్లినాగరావు,అద్దంకి-6వార్షిక చందాలు.

మా ఆత్మీయులు శ్రీయస్.నరసింహారావు,ఖమ్మం వారు-ఒక వార్షిక చందా.

వీరందరికీ ధన్యవాదాలు!

### యజ్ఞోపవీతం పత్రిక్కి చందాలు పంపేందుకు సులువైన మార్గాలు -

**S.B.I.Online A/C No:**

**నెం:30186257961For NETT BANKING**

**I.F.S.Code: S.B.I.N0012918**

**SYNDICATE BANK.Online A/C No:**

**నెం:36673070001720,**

**I.F.S.Code: Sy.NB.00013667,**

**పోస్టాఫీసులో ఈ.యం.ఓ పంపవచ్చు లేదా**

**Paytm** ద్వారా 9966250595 కు కూడా చెల్లించవచ్చు! డి.డి.లు/ చెక్కులు యజ్ఞోపవీతం,మార్కాపురం పేరుతో పంపవచ్చు. లేదా ఓరుగంటి అశ్వర్థ మల్లికార్జున్ పేరుతోగల పోస్టల్ సేవింగ్ ఖాతా నెం.3038427696,మార్కాపురం శాఖకు మీ ఊరి నుండి ఈ ఖాతాకు జమ చేయవచ్చును. ఈవిధానాలలో ఏదైనా వినియోగించుకుంటే మీరు 9440458966 కు ఎందుకొరకు పంపుతున్నారో తెలిపి,మీచిరునామా పంపండి! -సంపాదకులు

**మనము ఇతరుల తప్పల్ని మన ముందుంచుకొని, మన స్వంత తప్పలనువెనుక దాచుకుంటాము.**



# జులై,ఆగష్టు,సెప్టెంబర్ నెలల ముహుర్తాలు,పండుగలు,

పంచాంగకర్త
డా॥శంకరమంచి

.జులై-2018

1-7-2018 ఆదివారం నిజజ్యేష్ఠ బహుళ చవితి ధనిష్ఠ మీన రా.11.43 వివాహం

5-7-2018 గురువారం నిజజ్యేష్ఠ బహుళ అష్టమి ఉత్తరాభాద్రా వృషభ తె.3.17 వివాహం

6-7-2018 శుక్రవారం నిజజ్యేష్ఠ బహుళ నవమి రేవతి వృషభ తె.3.13 వివాహం.

ఆషాఢము- 14-7-2018 నుండి 11-8-2018 వరకు ముహూర్తాలు లేవు.

15-7-2018 ఆదివారం ఆషాఢ శుద్ధ చవితి మఘ కుంభ రా.10.08 వ్యాపారం.

16-7-2018 సోమవారం ఆషాఢ శుద్ధ చవితి మఘ సింహ ఉ.9.40 వ్యాపారం,అన్నప్రాశన

19-7-2018 గురువారం ఆషాడ శుద్ధ అష్టమి చిత్ర కుంభా.9.52 వ్యాపారం.

20-7-2018 శుక్రవారం ఆషాఢ శుద్ధ పవమి స్వాతి కుంభ రా.9.48 వ్యాపారం.

22-7-2018 ఆదివారం ఆషాఢ శుద్ధ ఏకాదశి అనూరాధ కుంభ రా.9.40 వ్యాపారం,అన్నప్రాశన.

25-7-2018 బుధవారం ఆషాఢ శుద్ధ త్రయోదశి మూల సింహ ఉ.9.04 వ్యాపారం,అన్నప్రాశన.
ఆషాఢ శుద్ధ త్రయోదశి మూల కన్య ఉ.10.40 వ్యాపారం,అన్నప్రాశన.

**సంపూర్ణ చంద్రగ్రహణం : శనివారం 28-7-2018 రాత్రి గం.1.52ని॥లకు గ్రహణ మధ్యకాలం అవుతుంది.**

29-7-2018 ఆదివారం ఆషాఢ బహుళ విదియ ధనిష్ఠ కుంభ రా.9.13 వ్యాపారం.

30-7-2018 సోమవారం ఆషాఢ బహుళ శతభిషం కన్య ఉ.10.21 వ్యాపారం,అన్నప్రాశన.

## ఆగష్టు-2018 - శ్రావణమాసం

16-8-2018 గురువారం షష్ఠి చిత్త,కన్యాలగ్నం ఉ.9.01 శంకుస్థాపన
మేషలఘ్నం రా.11.06ని.లకు వివాహం,గర్భాదానం.

17-8-2018 శుక్రవారం సప్తమి స్వాతి,కన్యాలగ్నం ఉ.9.30ని.లకు రా. అక్షరాభ్యాసం,
అన్న ప్రాశన,వ్యాపారం,సీమంతం.
మీనలగ్నం రా.8.30ని.లకు వివాహం,గర్భాదానం.

18-8-2018 శనివారం అనూరాధ,మేషట్నం రా.10.50ని.లకు గర్భాదానం.

19-8-2018 ఆదివారం,నవమి అనూరాధ,కన్యాలగ్నం ఉ.8.50ని.లకు అన్నప్రాశన,
అక్షరాభ్యాసం, వివాహం,వ్యాపారం,శంకుస్థాపన

23-8-2018 గురువారం ద్వాదశి ఉత్తరాషాఢ,కన్యాఅగ్నం,ఉ.8.38ని.లకు అన్నప్రాశన,అక్షరా
భ్యాసం,వివాహం,వ్యాపారం,శంకుస్థాపన.

24-08-2018 శుక్రవారం,త్రయోదశి శ్రవణం,తులాలట్నం ఉ.10.55ని.లకు,అన్నప్రాశన,
అక్షరాభ్యాసం,వివాహం,శంకుస్థాపన.

25-08-2018 శనివారం,చతుర్ధశి శ్రవణం,తులాలగ్నం,ఉ.11.13ని.లకు అన్నప్రాశన.
అక్షరాభ్యాసం,వివాహం,వ్యాపారం,శంకుస్దాపన.

27-08-2018 సోమవారం బహుళ పాడ్యమి శతభిషం,తులాలగ్నం ఉ.11.10ని.లకు
శంకుస్థాపన,వ్యాపారం,సీమంతం.

29-08-2018 బుధవారం తదియ ఉత్తరాభాద్ర,తులాలగ్నం ఉ.10.57ని.లకు శంకుస్థాపన,
వివాహం, గృహారంభం, వ్యాపారం,సీమంతం,అన్నప్రాశన,అక్షరాభ్యాసం.

30-08-2018 గురువారం చవితి రేవతి,తులాలగ్నం ఉ.10.53ని.లకు అన్నప్రాశన,అక్షరాభ్యాసం,
వివాహం,గృహారంభం,వ్యాపారం,సీమంతం.

## జూలైనెల పండుగలు,సెలవలు

1వతేది సంకటహర చతుర్థి
6వతేది పునర్వసు కార్తె
11వతేది మాస శివరాత్రి
14వతేది పూరి జగన్నాధ రథయాత్ర
17వ తేది దక్షిణాయన కాల ప్రారంభం
20వతేది మహాలక్ష్మివ్రతారంభం
27వతేది గురుపౌర్ణమి,వ్యాసపూర్ణిమ
31వతేది సంకటహర చతుర్థి


## ఆగష్టునెలపండుగలు,సెలవలు

3వతేది ఆశ్లేషకార్తె
5వతేది ఫ్రెండ్‌షిప్‌డే
9వతేది మాసశివరాత్రి
12వతేది చంద్రదర్శనం
15వ తేది భారతదేశం స్వాతంత్ర్యదినోత్సవం
24వతేది వరలక్ష్మివ్రతం
26వతేది గురుపౌర్ణమి,జంధ్యాలపూర్ణమి
28వతేది శ్రీరాఘవేంద్రస్వామి ఆరాధన కార్యక్రమాలు ప్రారంభం

## సెప్టెంబరునెలపండుగలు,సెలవలు

2వతేది స్మార్తమధ్వ శ్రీకృష్ణాష్టమి
5వతేది టీయర్స్ డే
8వతేది మాసశివరాత్రి
12వతేది వరాహ జయంతి
13వతేది వినాయక చతుర్థి
14వతేది ఋషిపంచమి,ఉత్తరకార్తె
21వతేది మొహరం.
22వతేది శని త్రయోదశి
23వతేది అనంతపద్మనాభవ్రతం.
25వతేది మహాలయ తద్దె
28వతేది సంకష్టహర చతుర్థి

**ఒక తప్పుచేసి దాన్ని దాచిపెట్టాలనుకొని,రెండో తప్ప చేస్తారు.**







# సంపాదకీయం

## రమణదీక్షుతులపై జరిగే దాడి యావత్ బ్రాహ్మణీకంపై జరిపే దాడే!

**తి**రుమల తిరుపతి దేవస్ధాన ప్రధాన అర్చకుడైన రమణదీక్షితులుపై నేటి రాష్ట్ర ప్రభుత్వం,తెలుగుదేశంపార్టీ నాయకులు మరియు తిరుమల తిరుపతి దేవస్ధాన పాలకవర్గం, కార్యనిర్వహణాధికారి చేసిన, చేస్తున్న ఆరోపణలు యావత్ బ్రాహ్మణీకంపై జరుపుతున్న దాడులే. ఇందులో ఎలాంటి సందేహం లేదు.

తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ప్రతిష్ఠను రమణదీక్షితులు దిగజార్చారట. తిరుమల శ్రీవారి ప్రతిష్ట ఇపుడేకాదు ఎప్పుడూ రాజకీయ జోక్యం ఎక్కువయ్యిందో అపుడే ఆ ప్రతిష్ట దిగజారింది. ఒకప్పుడు యన్.టి.ఆర్,ఆతర్వాత వై.యస్.ఆర్ ఇపుడు చంద్రబాబు ఎవరికెవరూ తీసిపోరు. రమణదీక్షితులు మీడియా ముందుకు వచ్చి తిరుమల దేవస్ధానంలో జరుగుతున్న తీరును వెల్లడిస్తే...ఆయన ఆఫ్ట్రాల్ అర్చకుడు,ఆయన ఏమైనా రాజకీయనాయకుడా? ఆయన ప్రెస్‌మీట్ పెట్టడం ఏమిటి? తిరుమల దేవస్ధానం గురించి అలా విమర్శాస్త్రాలు సంధించవచ్చా? అంటూ చంద్రబాబు కళ్ళెర్రచేసి, ఆయనను మిరాశీ వ్యవస్థ నుండి తొలగించండం అంతటితో ఆగకుండా,తిరుమలలో పనిచేసే అర్చకులకు 65సం॥ల రిటైర్మ్‌మెంట్ ప్రకటించడం ఎంతవరకు సబబు? మిరాశీవ్యవస్థలో ఉన్న రమణదీక్షితులును తొలగించడానికి ఏదోకారణం చూపలేక అందరికీ ఇది ఆపాదించారా? మరి ఆయన తప్పుచేసారనిపిస్తే ఆయనొక్కడినే తొలగించవచ్చు కదా!

అన్యమతప్రచారకుడని సోషల్ మీడియాలో సాక్ష్యాలతో వెల్లడించిన ఆయనే అర్చకుల రిటైర్మంటును 65కు కుదించిన ఘనత ఆయనదే. రాత్రికిరాత్రే ఆయన అనుమతితో ప్రెస్‌లో వెల్లడించారు. రమణదీక్షితుల ఆరోపణలకు తగిన వివరణ ఇచ్చుకోలేక,ఆయనపై చర్యపైనే కాకుండా, ఖబర్ధార్ ! మాజోలికి వచ్చి మమ్మల్ని ప్రశ్నిస్తే ఎంతటికైనా బరితెగిస్తాం అంటూ అర్చకులను హెచ్చరించేందుకు తి.తి.దేవస్ధానం అధికారగణం,ప్రభుత్వ యంత్రాంగం ఈ చర్యకు పాల్పడింది. బ్రాహ్మణుడ్ని బ్రాహ్మణుల చేత విమర్శించడం చంద్రబాబు ఫార్ములా. అందుకే బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ పదవి నుండి ఐ.వై.ఆర్‌ను తొలగించిన తర్వాత ప్రభుత్వం సలహాదారు పరకాల ప్రభాకర్‌చేత విమర్శలు గుప్పించారు. ఇపుడు రమణదీక్షితులను తొలగించిన తర్వాత ఇప్పటి కార్పొరేషన్ ఛైర్మన్ ఆనందసూర్యచే విమర్శింప చేశారు. అపుడు పరకాల ప్రభాకర్ ఆయన పదవికే మంగళం పాడ్డం రేపో,మాపో జరుగనున్నది. కొందరు తెలుగుదేశంపార్టీ సోదరులు తమ సామాజికవర్గానికి గౌరవించకుండా రమణదీక్షతులపై మండిపడుతున్నారు. దీనివల్ల వారిని ఈజాతి క్షమించదు. ఎవరి సామాజికవర్గంవారు ఆ సామాజికవర్గం వారిని సమర్ధించి,ఏదైనా పొరపాటును సరిదిద్దే ప్రయత్నం చేయాలిగానీ,రెచ్చిపోయి తమకేదో రమణదీక్షితుల్ని తిడితే తమ నాయకుడు పదవులు ఇస్తారని భావిస్తూ ప్రెస్‌నోట్లు,వీడియో క్లిప్పింగులు పెట్టడం సబబుకాదు. ఇది తెలుగు తమ్ముళ్ళు తెలుసుకోవాలి. **రమణదీక్షితులకు, మిరాశీవ్యవస్థకు,అర్చకుల రిటైర్మెంటుపై న్యాయం జరిగేంతవరకు మనమందరం ఏకత్రాటిపై పోరాటం చేయాల్సివుంది. మనం ఒకరిపైనొకరు విమర్శాస్త్రాలు సంధించుకొంటే నిర్వీర్యమయ్యేది మనమేనన్నది మరువరాదు.**



– ఓరుగంటి మల్లిక్,
సంపాదకుడు

సంపాదకీయంపై మీ అభిప్రాయాలు ఈ.మైల్‌కు **yagnopaveetham@gmail.com** పంపండి!

# కేంద్రసాహిత్య అకాడమి అవార్డు గ్రహీత పెద్దిభొట్ల ఇకలేరు




**అ**మరావతి: ప్రముఖులు కథా, నవలా రచయిత కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు గ్రహీత పెద్దిభోట్ల సుబ్బరామయ్య(80) మే 17వ తేదీన మధ్యాహ్నం 2.15 గంటలకు ఆయన తుదిశ్వాస విడిచారు.మే 18వ తేదీన అనంతరం పెద్దిభోట్ల భౌతిక కాయాన్ని విశాలాంధ్ర పత్రిక కార్యాలయం ఆవరణకు తరలించగా.....అక్కడ పార్థివ దేహాన్ని పలువురు సాహితీ వేత్తలు, కవులు, నగర ప్రముఖులు, రాజకీయ పార్టీల నాయకులు సందర్శించి నివాళులర్పించారు.

***విజయవాడతోనే అనుబంధం......*** పెద్దిబోట్ల సుబ్బరామయ్య 1938 డిసెంబర్ 15 న ఒంగోలు సమీపంలోని వల్లూరులో జన్మించారు. తల్లిదండ్రులు కృష్ణశాస్త్రి, అన్నపూర్ణలు, తండ్రి రైల్వేశాఖలో ఉద్యోగి కావడంతో ఉద్యోగరీత్యా పలు ప్రాంతాలకు బదిలీపై వెళ్లడంతో సుబ్బరామయ్య విద్యాభ్యాసం కూడా వివిధ ప్రాంతాల్లో కొనసాగింది. ఆ క్రమంలోనే విజయవాడకు బదిలీపై వచ్చారు. ఇక్కడే మాచవరంలోని ఎస్.ఆర్.ఆర్.అండ్ సీవీఆర్.ప్రభుత్వ కళాశాలలో సుబ్బరామయ్య డిగ్రీతో పాటు ఎం.ఎ. కూడా పూర్తి చేశారు. గుణదలలోని ఆంధ్రా లయోలా కళాశాలలో తెలుగు అధ్యాపకులుగా 38 సంవత్సరాలపాటు విధులు నిర్వహించారు. అక్కడే పదవీ విరమణ చేశారు. ఆయన జీవితంలో ఎక్కువ భాగం విజయవాడలోనే గడిచింది. పెద్దిబొట్ల సుబ్బరామయ్య సతీమణి గీతారాణి. వీరు ఒక పాపను దత్తత తీసుకున్నారు.


**ఎన్నో పురస్కారాలు........** వృత్తిరీత్యా అధ్యాపకుడైన పెద్దిబొట్ల, ప్రవృత్తి రీత్యా కథకులు. అభ్యుదయ రచయితల సంఘంలో చురుకుగా పనిచేశారు. కృష్ణాజిల్లా రచయితల సంఘం వ్యవస్థాపక సభ్యులు కూడా. ఇప్పటివరకు ఆయన 350 కథలు, 8 నవలలు రాశారు.**ఆయన రాసిన పెద్దిబొట్ల సుబ్బరామయ్య కథా సంకలానికి 2012 లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది.** చాసో, రావిశాస్త్రి పురస్కారంతో పాటుగా పలు పురస్కారాల్ని ఆయన అందుకున్నారు. పెద్దిబొట్ల రాసిన కథలు రష్యన్ భాషలోకి కూడా అనువాదం కావడం విశేషం. ఇంగ్లీషులో **ది రైనీడే** అనే పేరుతో కథలు రాశారు.

## హరికథకులు శ్రీగుండు వెంకట్రామశర్మ కన్నుమూత!



**వ**ర్గల్(గజ్వేల్): హరికథను ఆధ్యాత్మిక ప్రచార సాధనంగా మలుచుకున్న బహుముఖ ప్రజ్ఞాశాలి,హరికథ విద్వాంసుడు దివంగత బ్రహ్మశ్రీ గుండు వెంకట్రామశర్మ (98) కు మర్కూక్ మండలం దామరకుంటలో గుండు రామచంద్రయ్య రత్నమ్మ దంపతులకు 1924 లో వెంకట్రామశర్మ జన్మించారు. ఆయనకు పిన్న వయస్సు నుంచే తల్లిదండ్రుల ద్వారా వంశపారంపర్యమైన ఆధ్యాత్మికత అలవడింది. హరికథ పితామహులుగా పేరొందిన ఆదిభట్ల నారాయణదాసు వద్ద శిష్యరికం చేసి ప్రావీణ్యం సంపాదించారు. భారత- భాగవత గ్రంథాల్లోని శ్రీకృష్ణ తులాభారం, గయోపాఖ్యానం తదితర ఘట్టాలను అవపోసన పట్టిన మేధో సంపన్నుడు. సంగీతం, సాహిత్యం , అష్టాదశ పురాణాలు, వేదాలు, ఉపనిషత్తులు అవపోసన పట్టడంతో పాటు, ఆకట్టుకునే గాత్రంతో ప్రజలను అలరించారు. భారత, భాగవత ఇతిహాసాలను నృత్య, హావభావాలతో కళ్లకు కట్టేలా ఐదు దశాబ్దాల పాటు యాదగిరిగుట్ట, వేములవాడ, నాచారంగుట్ట, అల్వాల్ శివాలయం తదితర అనేక ప్రాంతాల్లో 1500 పైగా హరికథా కాలక్షేపాలు చేశారు. మర్కూక్ భవనాందాశ్రమంతో ఏర్పడిన అనుబంధం, రజాకార్లకాలంలో ఊరూరా తిరుగుతూ తన కళ ద్వారా ప్రజల్లో ఆధ్యాత్మిక భావనలు విస్తరింపజేశారు.

# రమణదీక్షితుల ఆరోపణలపై సి.బి.ఐ.విచారణ ఎందుకు చేయరు?



రాష్ట్రప్రభుత్వానికి దమ్ముంటే రమణదీక్షితులు చేసిన ఆరోపణలపై సి.బి.ఐతో ఎందుకు విచారణ చేయించరు?అన్నది యావత్ శ్రీవేంకటేశ్వరస్వామి భక్తుల సంశయం. అంటే ఏదో తప్పులు అక్కడ జరిగాయి. జరుగుతున్నాయనే కదా! అని భక్తులు బాహాటంగానే చర్చించుకుంటున్నారు. రిటైర్ అయిన తిరుమల తిరుపతి దేవస్థాన అధికారులు పలువురు రమణదీక్షితలు అనేక తప్పులు చేశారు, అయినా ఆయన్ను క్షమించి వదిలివేశామని అంటున్నారు. అంటే ఏమిటీ అర్థం? మీ ఇష్టానుసారం పరిపాలన సాగించారనే కదా దీని అర్థం.దీనిపై కూడా సి.బి.ఐ విచారణ జరపాలి. తప్పుచేసిన వ్యక్తి,తప్పును దాటించిన వ్యక్తులపై కూడా చర్యలు తీసుకోవాలి.మన ధౌర్భాగ్యం మనకో **అంధజ్యోతి** ఉంది. అది ఉదయం లేచింది మొదలు చంద్రబాబును పొగడ్డమే కాదు, ఆయనపై విమర్శించేవాళ్ళను పనిగట్టుకొని విమర్శించి, చంద్రబాబుపై ఆ పత్రికకు ఉన్న స్వామి భక్తిని ప్రదర్శించుకోవడం జరుగుతుంది. కనుక ఆ పత్రికలో రోజుకొకరు తిరుమల దేవస్థానంలో పనిచేసిన అధికార్లు రమణదీక్షితులపై చేసిన ఆరోపణల విషయాలపై సమగ్రంగా విచారణ జరపాలి. చంద్రబాబు అయితే జరుపదు. ఇక కేంద్రప్రభుత్వమే సి.బి.ఐచే దర్యాప్తు జరిపి నిజానిజాలు శ్రీవేంకటేశ్వరస్వామి భక్తులకు వెల్లడించాలి.లేదా చంద్రబాబుకు చిత్తశుద్ధి ఉంటే ఆయనైనా 1996 నుండి ఇప్పటివరకు తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగిన అన్ని కార్యకలాపాలు,జమా ఖర్చులపై సమగ్ర విచారణ జరిపించాలి.

***విజయసాయిరెడ్డి ఆరోపరణలూ పరిగణలోకి తీసుకోవాలి:*** **–** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి చెందిన ఆభరణం మిస్ అయిందని,అది ఇతర దేశంలో విక్రయించినట్లు తెలిసిందని ఆరోపించారు రమణదీక్షితులు ఆరోపించగా, వై.యస్.ఆర్.పార్టీ నాయకులు విజయసాయిరెడ్డి ఆ ఆభరణం చంద్రబాబు ఇంట్లో ఉన్నదని ఆరోపిస్తున్నారు. మరి దీనిపై కూడా విచారణ చేపట్టాలి.ఈ విషయంపై చంద్రబాబు ఏమాత్రం స్పందించలేదు. అంటే ఏమని అర్థం తిరుమలేశా? తిరుమల జే.ఏ.వో శ్రీనివాసరావు మరియు డాలరు శేషాద్రిలకు రిటైర్మెంట్‌లు ఉండవా? వారిపై మీడియాలో వచ్చిన కథనాలపై తిరుమల దేవస్థానం గానీ రాష్ట్రప్రభుత్వం తీసుకున్న చర్యలేవి? వారప్పటికీ కొనసాగుతున్నారు.రిటైర్అయినా ఎంతకాలమైనా కొనసాగించవచ్చా? మనవాడైతే (మన చెప్పుచేతుల్లో ఉండే వాడు) ఒక న్యాయం,మరొకరికి మరో న్యాయం. ●

# రమణదీక్షితులకు జరిగిన అన్యాయంపై పీఠాధిపతులు,హిందూమత పెద్దలు జోక్యం చేసుకోవాలి!

ఈరోజు ఒక్క రమణదీక్షితులకే కాదు,మిరాశీవ్యవస్థను అపహాస్యం చేసిన తిరుమల తిరుపతి దేవస్థాన అధికార్ల, పాలకమండలినే కాదు, ప్రస్తుత రాష్ట్రప్రభుత్వం చేసిన అహంకారపూరిత చర్యను పీఠాధిపతులు మరియు హిందూమత పెద్దలు తీవ్రంగా ఖండించాలి. అంతేకాదు వీరిపై పోరాటం సాగించాలి. పీఠాధిపతులు,హిందూ పెద్దలు నిర్లక్ష్యం చేస్తే మిమ్మల్ని సాదరంగా, భక్తితో ఆహ్వానించే దిక్కు కూడా ఉండదని గుర్తించాలి. **తస్మత్‌జాగ్రత్త. ఇది ఒక అర్చకుని సమస్యకాదు. యావత్ అర్చక వ్యవస్థపైనేకాదు,యావత్ బ్రాహ్మణులపై జరిగిన దాడి అన్నది గుర్తించాలి. కేంద్రంపై ఒత్తిడి తెచ్చి సి.బి.ఐ విచారణతోపాటు,పాలకవర్గంలో రాజకీయ జోక్యం లేకుండా కేవలం పీఠాధిపతులు,హిందూ ధార్మిక కలిగిన పెద్దలకే పాలకమండలి సభ్యత్వం ఉండేలా చూడాలి.** ఇలా చేయకపోతే తిరుమల తిరుపతి దేవస్థానం అన్యమత ప్రచార కేంద్రంగా తయారయి,తాము సెక్యులరిజం పాటిస్తామని, భారతదేశంలోని అన్నిమతస్థులకు కేంద్రంగానైనా మలిచేందుకు ఈ రాష్ట్రప్రభుత్వాలు చేయవచ్చు. కనుక పీఠాధిపతులు,హిందూమత పెద్దలూ త్వరపడాల్సిన సమయం ఆసన్నమైనది గమనించి,తగు కార్యాచరణతో ముందుకు సాగాలి. ●



## రమణదీక్షితులను విమర్శించి ఆయన విలువను పెంచిన ఆనందసూర్య!

పాపం! కొందరి పరిస్థితి ఇంతే మరి! ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ వేమూరి ఆనందసూర్య రమణదీక్షితులపై విమర్శాస్త్రాలు సంధించారు. దీనిపై యావత్ బ్రాహ్మణీకం ముక్కున వ్రేలు వేసుకున్నది. ఆయన రమణదీక్షితుల్ని విమర్శించడంపై ఆనందసూర్యపైనే మండిపడుతున్నారు. రమణదీక్షితుల్ని విమర్శించే స్థాయి ఆయనకున్నదా? అని సందేహించినవారు కూడా లేకపోలేదు. బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్‌గా ఆయన్ను నియమించినపుడు ఆయన ఎవరా? అని ఆరాదీసినవారే, నెలలు గడవకముందే ఆయన్ను ఇంతటి మేథావా? అంటూ కథలు, కథలుగా ఆపార్టీవారే విమర్శలు చేశారు. పాపం! చంద్రబాబు మెప్పుకోసమే చేశారు మరి!! ●




## సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి నోటి దురుసు రేపటి ఎన్నికలకే శాపమేనా ?!

**రమణదీక్షితులును బొక్కలో తోసి నాలుగు తగిలిస్తే.....** రమణదీక్షితుల గురించి అత్యంత దురుసుగా ఒక బహిరంగ సభలో అహంకారపూరితంగా మన కర్మకొద్ది ఆయన దొడ్డిదారిన యం.యల్.సి అయి, వ్యవసాయమంత్రి అయిన వ్యక్తి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నమాటలివి. సోషల్‌మీడియాలో ఈ విషయంపై తీవ్రంగా విమర్శలు రావడంతో, ఆ పెద్దమనిషి రమణదీక్షితులు కాదు, విజయసాయిరెడ్డిని దృష్టిలో పెట్టుకొని అన్నానని సమాధానమిచ్చుకున్నారు. ఇదండి మన మంత్రి కథ ●

## శ్రీవేంకటేశ్వర స్వామి గురించి మాట్లాడుతూ వెంకన్న చౌదరి అన్న మన యం.పి.



సాక్షాత్తు మన రాజమండ్రి పార్లమెంటు సభ్యులు మరియు సినీనటులు మురళీమోహన్ ఒక బహిరంగసభలో తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి గురించి, రమణదీక్షితులు గురించి మాట్లాడుతూ... **శ్రీ వేంకటేశ్వరస్వామిని వెంకన్న చౌదరిగా అంటూ పలుసార్లు ప్రసంగించారు.** ఈ వీడియో వాట్సాప్‌లో హల్‌చల్ చేసింది. ప్రతిపక్షం విమర్శలు సంధించగా, మురళీమోహన్ తనది పొరపాటేనని పత్రికవారితో చెప్పుకొన్నారు. ఇదండి మన యం.పీ.గారి కథ. ●



## అడక్కపోయినా మహానటికి పన్నురాయితీ-చంద్రబాబు స్టైయిల్

పాపం గుణశేఖర్ తన **"రుద్రమదేవి"** సినిమాకు తెలంగాణ ప్రభుత్వం పన్నురాయితీ ఇచ్చింది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా పన్నురాయితీ ఇవ్వాలని పలుసార్లు విజ్ఞప్తిచేసినా ఇవ్వక, తన బావమరిది **శాతకర్ణికి** పన్నురాయితీ కల్పించారు. దీనిపై పలు విమర్శలు వచ్చాయి. అయితే ఇపుడు **"మహానటి"** సినిమాకు చంద్రబాబు సినిమా విడుదలై సుమారు 10రోజులైన తర్వాత పన్నురాయితీ ఇస్తానని ప్రకటించారు. విడ్డూరంగా లేదు మరి!! ●

## బాబు గోగినేనిపై మానవ హక్కుల సంఘంలో ఫిర్యాదు



మాదాపూర్ మే 11: మానవతావాది బాబు గోగినేనిపై తెలంగాణా, రాష్ట్ర మానవ హక్కుల సంఘంలో ఫిర్యాదు నమోదు అయింది. మాదాపూర్‌కు చెందిన వీరనారాయణ అనే వ్యక్తి మానవహక్కుల సంఘంలో ఫిర్యాదు చేసారు. వివరాలిలా ఉన్నాయి. మాదాపూర్‌కు చెందిన వీరనారాయణ శుక్ర వారం బాబు గోగినేని అలియాస్ రాజాజి రాజనాథబాబు గోగినేనిపై ఫిర్యాదు చేసారు. ఈ ఫిర్యాదులో **బాబు గోగినేని మానవతావాది అనే ముసుగులో అన్ని మతాలపై ఆయన చేస్తున్న దాడిని ఖండిస్తూ ఈ ఫిర్యాదు చేసారు.** ఫ్రీడం ఆఫ్ స్పీచ్ అన్న ఒక పదంతో అన్ని మీడియాలలో మాట్లాడటం జరుగుతుందని, కానీ ఆ పదంతో సమాజంలోని అన్ని వర్గాలు, మతాల ప్రజల మనోభావాలు దెబ్బతిస్తున్నాడంటూ బాబు గోగినేనిపై వీరనారాయణ ఫిర్యాదు చేసారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ కృషితో సౌదీ అరేబియాను తీవ్రవాద దేశంగా పేర్కొంటూ వారి చట్టాలను అపహేళన చేస్తూ మన దేశ సంబంధాలను సైతం దెబ్బతీయడానికి ప్రయత్నించాడంటూ వీరనారాయణ ఫిర్యాదులో పేర్కొన్నారు. మన దేశంలో పవిత్ర పురాణాలైన రామాయణం, మహాభారతం, భగవద్గీతలను సైతం బాబు గోగినేని కించపరుస్తూ మాట్లాడటం దేశ పవిత్రతనే దెబ్బతీసే విధంగా ఉందని ఫిర్యాదు చేసారు. సైన్స్ ఫర్ సొసైటీ వ్యవస్థాపక వ్యక్తిగా చెప్పుకుని చెలామణి అవుతున్న బాబు గోగినేనికి ఆ సంస్థతో ఎటువంటి సంబంధం లేదని సాక్ష్యాధారాలతో సహ ఉన్నాయని నారాయణ పేర్కొనారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఏ సంస్థ కూడా ఖచ్చితంగా ఆధార్ ఉండాలన్న నిబంధనలను, ఆధార్‌ను ఉల్లంఘిస్తున్నారంటూ నారాయణ పేర్కొన్నారు. ●

**తన ఆలోచనను అమలు పర్చడానికి భయపడని వాడే నిజమైన స్వేచ్ఛాజీవి.**

# తిరుమలలో ఏం జరిగింది? ఏమి జరుగుతున్నది...





పూర్వం నుండి తిరుమల ఆలయంలో అర్చకత్వ బాధ్యతలు నిర్వహించే అర్చక కుటుంబాలు నాలుగే ఉన్నాయి. ఈ నాలుగు కుటుంబాల వారు తిరుమలకు నడకదారి కూడా సరిగాలేని రోజుల నుండి అర్చకత్వం చేస్తున్నారు. 1900 దశకం నుండి ఆదాయం బాగా రావడం ప్రారంభమైనది. అప్పటి బ్రిటిష్ పాలకులు కూడా స్వామివారి పట్ల మంచి శ్రద్ధనే చూపారు. క్రమంగా భక్తుల రద్దీ పెరగడంతో, ఆలయనిర్వహణకు కొంతమంది అధికారుల అవసరం ఉందని గుర్తించి, కలెక్టర్ స్థాయి అధికారిని బ్రిటీష్ ప్రభుత్వం నియమించింది. తరువాత వారే హథీరాం. ఈ మఠానికి ఆలయ నిర్వహణ బాధ్యతలు అప్పగించారు. ఆలయానికి వచ్చే భక్తులకు సౌకర్యాలు చేయడం, దర్శన వేళలు పర్యవేక్షణ వారి భాధ్యతలు, స్వాతంత్ర్యం వచ్చాక, మన భారత ప్రభుత్వాలు రావడం జరిగింది. 1950 లో తిరుమల తిరుపతి దేవస్థాన పరిపాలనకు ప్రత్యేక పాలక మండలి అధికారులను, ప్రభుత్వం నియమించడం, వారు వచ్చే హుండీ ఆదాయాన్ని ధార్మిక కార్యక్రమాలకు వినియోగించడం, జరుగుతూ ఉండేది. కానీ ఎవరు కూడా స్వామివారి కైంకర్యాల విషయాలలో కలుగజేసుకునేవారు కాదు. ఆ బాధ్యతలు అర్చకులు, జీయర్ స్వాములు, ఆచార్యపురుషులు మాత్రమే నిర్వహించేవారు. సందేహాలు వస్తే, ఆస్థాన పండితులు ఉండేవారు. స్వామివారి కైంకర్యానికి వచ్చే ద్రవ్యములు, ప్రసాదములు అర్చకులకు వచ్చేవి. **ప్రత్యేక జీతభత్యాలు ఏమీ లేవు.** ఆ ద్రవ్యములు, ప్రసాదాల ఆదాయంతోనే అర్చకులు జీవనం చేసేవారు. రానురానూ ఆలయంలో భక్తులు పెరగడం, ద్రవ్య లాభం పెరుగుతుండంతో అర్చకులకు మంచి ఆదాయం సమకూరేది. ఇలా ఉండగా శ్రీ నందమూరి తారక రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అర్చక వ్యవస్థ గురించి ఒక కమీషన్‌ను వేశారు. ఆ కమిషన్ ఇచ్చిన సిఫారస్సు ఏమంటే **"అర్చకులు వంశపారంపర్య హక్కు ద్వారా, వారికుటుంబాలవారే అర్చకులుగా ఉంటున్నారు. ఇది తప్పు! ఆలయాలలో అర్చకులకు జీతభత్యాలు ఇచ్చి, అక్కడ ద్రవ్య ఆదాయం తీసివేయాలి!"** అని సిఫార్సు చేశారు. ఆ సిఫార్సుని పరిగణలోకి తీసుకున్న ప్రభుత్వం. అర్చకులకు వంశపారంపర్య హక్కు తీసివేసి, ద్రవ్య ఆదాయం స్థానంలో జీతాలు ఇస్తామన్నారు. ఇది తిరుమలకు మాత్రమే కాదు– రాష్ట్రవ్యాప్తంగా వర్తించినది. అప్పుడు అర్చకులు వారి వాదన ఇలా వినిపించారు. **" ఈ నిర్ణయం వలన దేవాలయాన్ని నమ్ముకొని కొన్ని తరాలుగా మనది అదేవృత్తి అని చిన్ననాటి నుండి ఈ శాస్త్రాన్ని, గుడిని నమ్ముకున్న వారికి, తమ తదనంతరం, ఈ అర్చకత్వం మన అబ్బాయికి రాదు అని అంటే, మరి ఆలయాలను ఎవరు చూస్తారు?** ప్రతి ఒక్క ఆలయ సంప్రదాయాలు ఎలా కాపాడబడతాయి? **పురాతన ఆలయాలలో ఉన్న అనేక కట్టుబాట్లు ఎవరు అర్ధం చేసుకొని ముందుకు తీసుకొని వెళ్ళాలి? తిరుమల ఆలయానికి అయితే రాబడి వస్తుంది కాబట్టి జీతాలు ఇస్తారు. కానీ మిగిలిన ఆలయాలకు జీతాలు ఎలా ఇస్తారు?"**ఇటువంటి ప్రశ్నలు లేవనెత్తారు కానీ ప్రభుత్వ నిర్ణయం మారలేదు. దానితో తిరుమల అర్చకులు కోర్టుమెట్లు ఎక్కారు. 1987 నుండి 1996 వరకు (9 సంవత్సరాలు కాలం) కోర్టులో కేసు జరిగింది. ఈ 9 సంవత్సరాలు టీ.టీ.డీ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతివాదులుగా ఉన్నారు. హుండీ డబ్బు ఖర్చుపెట్టి, దర్జాగా ప్రభుత్వ లాయర్లు వాదించారు. ఈ 9 సంవత్సరాలు తిరుమల అర్చకులు ద్రవ్య ఆదాయాన్ని తీసుకుంటూనే ఉన్నారు. 1996 లో సుప్రీంకోర్టు తీర్పు చెప్తూ **" వంశ పారంపర్య హక్కు అర్చకులకు లేదని, కానీ ప్రస్తుతం ఉన్నవారిని తొలగించే అధికారం ప్రభుత్వానికి లేదని, వారికి ద్రవ్య ఆదాయం మినహా అన్ని గౌరవమర్యాదలు ఇవ్వాలని, ఆగమకైంకర్యాలు వారు చెప్పినట్లే నిర్వహించాలని"** సూచించారు. దానితో అర్చక కుటుంబాలకు నిరాశ ఎదురైంది. దానినే మిరాశీవ్యవస్థ రద్దుగా చెప్తారు. రోజు రోజూకూ కేసు ప్రభుత్వం వైపు మొగ్గుతూండడంతో, ఎంతో మంది లాయర్లు చక్కగా అర్చకుల దగ్గర డబ్బులు స్వాహాచేయడం జరిగిపోయింది కానీ, ప్రయోజనం దక్కలేదు. దీనివల్ల తిరుమల అర్చకులమాట ఎలాఉన్నా, మిగిలిన దేవాలయాల అర్చకుల పిల్లలు ఎవరూ ఆగమశాస్త్ర అధ్యయనం చేయడం మానేశారు. **మనకు ఆలయం లేనప్పుడు, అన్నం దొరకాలంటే వేరొక వృత్తి చేయాలి కదా! అని ఇతర లౌకిక విద్యలకు వెళ్లిపోయారు. చాలా ఆలయాలు అర్చకులులేక మూతపడ్డాయి.** టీ.టీ.డీ. వారు ఇంతటిలో వదలక, కేసు జరుగుతున్న రోజులలో ద్రవ్య ఆదాయాన్ని అర్చకులు తీసుకున్నారు గనుక, దానిని తిరిగికట్టాలని కోర్టులో కేసువేసి గెలిచారు. దానితో అప్పటినుండీ, అర్చకులకు సంబంధించిన నలుగురి ఇళ్ళు తనఖాపెట్టుకొని, వారికి ఇచ్చే జీతంలో ప్రతినెలా డబ్బు పట్టుకొని మరీ ఇస్తున్నారు. ఇప్పటికీ 9 మంది అర్చకుల జీతంలో ఈ డబ్బు కట్ అవుతుంది. **సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అప్పుడు ఉన్న అర్చకులను తీసివేయ కూడదు. అలాగే వారు చెప్పి నట్లే కైంకర్యాలు నిర్వహించాలి. వారి గౌరవం వారికి ఉండాలి** అని చెప్పినందున ఆ తీర్పు వచ్చేనాటికి ఎంతమంది

మిగతా ప్రక్క పేజీలో .. .

**భయం ఉంది కనుకే చట్టాలు అమలవుతున్నాయి.**

10వ పేజీ తరువాయి....



దేవాలయంలో పనిచేస్తున్నారో వారిని టీటీడీ తమ ఉద్యోగులుగా భావిస్తూ జీతాలు ఇవ్వడం ప్రారంభించింది. శ్రీ రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రి అయ్యాక, **వంశపారంపర్య హక్కుకు సంబంధించి ఎండోమెంట్లో ఒక జీ.వో తెచ్చారు. దాని సారాంశం ఏమంటే- పూర్వమునుండి దేవాలయాన్ని నమ్ముకున్న అర్చక కుటుంబాలలో సమర్థులైన(అంటే) ఆగమశాస్త్రాన్ని చదువుకున్న వారసులు ఉంటే, ఇప్పుడు వారు చేస్తున్న అర్చక ఉద్యోగాన్ని తన కుమారుడికి ఇవ్వమని సిఫార్సు చేయవచ్చు..... అతను సక్రమంగా చదువుకొని ఉంటే, ఆ ఉద్యోగం అతనికే ఇవ్వాలి అన్నారు. దానివల్ల తిరిగి అర్చక కుటుంబాలలో మళ్ళీ ఆగమశాస్త్రం అధ్యయనం జరగడం కూడా కొంత పెరిగింది.** శుభపరిణామం అని అందరూ సంతోషించారు. 2010లో శ్రీకృష్ణారావుగారు తిరుమల మరియు గోవిందరాజస్వామి అర్చకుల జీతాలను కొంతమందికి రూ.33,000 చేసి పుణ్యం కట్టుకున్నారు. అప్పటిదాకా రూ.8000 మాత్రమే ఉండేది. ఇప్పటికి టీ.టీ.డీ.లో పనిచేసే 350 మంది అర్చకుల జీతం రూ.17000 మాత్రమే. ఇది ఇలా ఉండగా, 1999 లోనే అర్చకులు సుప్రీంకోర్టు 3 జడ్జీల బెంచికి కేసు పున:పరిశీలనకు అడిగారు. 3 జడ్జిల బెంచ్ దానిని విచారణకు స్వీకరించింది. 2012 దాకా దాని విచారణ కొనసాగుతూనే ఉంది. 2012 లో సుబ్రమణ్య గారు ఈ.ఓ గా ఉండగా, **" మీకు మంచి జీతాలు ఇస్తున్నాం గౌరవంగా చూస్తున్నాం! మీ తరువాత యోగ్యులైన మీకుమారులకు కూడా ఇక్కడ అవకాశాలు ఉన్నాయి కదా! మరి మీరెందుకు ఇంకా కేసు వాదిస్తారు? వెనక్కి తీసుకోమని"** కోరారు. దానితో అర్చకులు కేసు వెనక్కి తీసుకున్నారు. కానీ జడ్జిగారు-**" మీకు అన్ని మర్యాదలు జరుగుతున్నాయా? మీ కుమారులకు అర్చకత్వం ఇస్తున్నారా? ఒక వేళ మీకు ఎక్కడ అన్యాయం జరిగినా నేరుగా 3 బెంచి జడ్జిల దగ్గరకు రావచ్చు "** ని చెప్పి, కేసు వెనక్కు ఇచ్చారు. సాధారణంగా ఒక కేసులో ఎవరూ అలా అనరు కానీ **ఇప్పటికీ అర్చకుల హక్కులైన ఆలయ కైంకర్యాల నిర్వహణ, ఉత్సవాల నిర్వహణ, వంశ పారంపర్య హక్కు ద్వారా గల మర్యాదలు, అర్చకులకు ఉండాలని సుప్రీం కోర్టు చెప్పింది.** వంశపారంపర్య హక్కు గురించి కూడా మేము చదివాము అది తీసివేయడం వల్ల వచ్చిన పరిణామాలు కూడా బాగులేవని సుప్రీం కోర్టు అన్నారు. తరువాత కేసు ఆగిపోయింది కానీ చిలుకూరు దేవాలయం అయ్యవారు శ్రీ సౌందర్‌రాజన్ గారు వేరొక కేసువేసి దీని గురించి పోరాడుతూనే ఉన్నారు. ఇంకొక కేసు అయిన చిదంబరం గుడి అర్చకులకేసులో **2016లో సుప్రీంకోర్టు తీర్పుచెప్తూ. " ఆగమశాస్త్రాలను అనుసరించి మాత్రమే, ఆలయాలలో అర్చక నియామకం ఉండాలి- ఎవరిని కావాలంటే వారిని నియమించకూడదని"** అన్నది. మొత్తానికి అర్చకుల కేసు సుప్రీంకోర్టు నుండి బయట పడ్డాక, అధికారుల రాక్షస క్రీడ ప్రారంభమైనది. ఆలయం లోపలి అన్ని విషయాలలో అధికారుల హవా మొదలైనది. భక్తులరద్దీ సాకుగా కైంకర్యాలు వేళలు మార్చడం.

స్వామివారికి ఏ ఆభరణాలు అలంకరించాలి? బ్రహ్మోత్సవాలు ఎవరు చేయాలి? పవిత్రోత్సవాలు ఎవరు చేయాలి? ఇటువంటి ఎన్నో ఆగమపరమైన నిర్ణయాలను అవగాహనారాహిత్యంతో తీసుకున్నారు. ప్రధాన అర్చకులు వ్యతిరేకించినా లెక్క పెట్టలేదు. **ప్రస్తుతం తిరుమలలో అర్చకుల సంఖ్య గణనీయంగా పెరగాల్సిన పరిస్థితి ఉంది. మిరాశీ అర్చకులు మా కుమారులు ఉన్నారు కదా? వారిని తీసుకోవాలని విజ్ఞపి చేశారు. టీటీడీ వారు ఒప్పుకోలేదు. జి.ఓ. ప్రకారం మీరు టీటీడీ ఎంప్లాయిస్‌గా ఉంటే, మీకు మేము స్కేలు జీతం ఇచ్చి, అప్పుడు మీరు 65 ఏళ్ళు వచ్చాక విరమణ చేస్తే ఇస్తాము, లేకపోతే లేదు అన్నారు. మేము ఉద్యోగులం కాదు- ఇది ఒక బాధ్యత మాకు- మీ రూల్స్ ఎలా పెడతారు? అని అడిగి, హైకోర్టులో వేశారు.** హైకోర్టు తీర్పు చెప్తూ, **మిరాశీ అర్చకుల కుమారులను వెంటనే విధులలోకి తీసుకోవాలని, సుప్రీంకోర్టు వారికి ఆ విధమైన సౌకర్యాలు ఇచ్చిందనీ, కైంకర్యాలు ఉత్సవాలు వారు చెప్పినట్టే చేయాలని వారి గౌరవం కాపాడాలని మళ్ళీ తీర్పు ఇచ్చింది. ఇలా ఉండగా, అధికారగణం మెల్లగా ఆ అర్చక వర్గాలలో చీలిక తెచ్చింది.** మీకు మీరు చేరినప్పటి నుండి స్కేలు జీతం ఇస్తాము, మీరు 65 ఏళ్ళ వరకు ఉద్యోగం చేయొచ్చు. తరవాత మీ పిల్లలు ఉంటే, వారికి ఇస్తాము కదా! మీకు ఒక 20 లక్షలు అరియర్స్ వస్తాయి. రిటైర్ అయ్యాక పెన్షన్ వస్తుంది ఎందుకు మీకీ హక్కులు? వీటివల్ల మీకు ఏమి ఒరిగింది?? దేవుడికి జరిగేది జరుగుతుందీ. ఎవరో ఒకరు చూస్తారు...... ఇలాంటి మాయ మాటలు చెప్పి అర్చకులలో ఒక వర్గాన్ని ఉద్యోగులుగా మార్చడానికి రంగం సిద్ధం చేసింది. దీని వల్ల బాధ ఏమిటంటే, ఎప్పుడైతే అర్చకుడు ఉద్యోగిగా మారతాడో, అపుడతను తనకన్నా ఎక్కువ జీతం తీసుకునే ప్రతిఒక్కరికీ అతను సబ్- ఆర్డినేట్ అవుతాడు. సర్వీస్ రూల్స్ ప్రకారం తిరుపతిలోని అర్చకులను బొంబాయికి, ఢిల్లీకి కూడా ట్రాన్సఫర్ చేయొచ్చు! వారు చెప్పినది వినకపోతే ఏమైనా చేయొచ్చు!!. కైంకర్యాలు వారు చెప్పినట్టు చేయాలి.... ఉత్సవాలు వాళ్ళు మొత్తం, వెళ్లిపోతే , ఇప్పటికే కొన్ని దేవాలయాలు ఏరకంగా ఎండోమెంట్ వారు నాశనం చేస్తున్నారో చూస్తున్నాం కదా! అదే గతి మన తిరుమలకూ, పట్టబోతోంది..... ఇప్పటికైనా అర్థం చేసుకోవాలి. **ఆలయ కైంకర్యాలూ , అర్చకుల విషయంలో అధికార జోక్యం ఎంతప్రమాదమో గుర్తించిన రమణదీక్షితులుగారు ఎదురు తిరిగారు.** తరువాత ఏం జరుగుతోందో మీకు తెలుసు!! ధర్మో రక్షతి రక్షిత: – జగన్నాథ ,(ఫేస్‌బుక్ కథనం సౌజన్యంతో)

**భయం నిజానికి, నైతికతకు తల్లి.**

# భగవద్గీత - ఒక మానసిక చికిత్సా శాస్త్రం



**భ**గవద్గీత ఒక బృహత్తరమైన మనోవిజ్ఞాన శాస్త్రం. ఎన్నో పార్శ్వాలు. మానసిక సమస్యలకు పరిష్కారాలు ఉన్నాయి. ఒక ఉదాహరణ నేడు చర్చించు కుందాము. –

**మహాత్మాగాంధీ కూడా ఎప్పుడైనా దౌర్బల్యానికి గురయినప్పుడు ఆయనను సంభాలించుకునేలా చేసినది ఒక్క భగవద్గీత అని చెప్పుకుని వున్నారు.** ఎందరో దేశ విదేశీయులు భగవద్గీతలోని మానసిక చికిత్సా పద్ధతులను వేనోళ్ళ కొనియాడారు. ఇప్పటికీ ఈ అంశం మీద ఎన్నో పరిశోధనలు జరుగుతున్నాయి. నేటి టపాలో ఒక పద్ధతిని వివరిస్తున్నాను. విషాద యాగంలో అర్జునుని పరిస్థితి వివరించబడి వుంది. తన బంధువులును, గురువులను చూపాక అతని దు:ఖం,ఆందోళన,భయం, అపరాధభావం వలన తన కర్తవ్యం మీద అలక్ష్యం వలన తన గాండీవాన్ని వదిలి నిస్సహాయ స్థితిలో కృష్ణుని శరణువేడుతాడు. **శిష్యతే అహం సాధిమాం త్వం ప్రసన్నం** అని అతడు సర్వశ్యశరణాగతి వేడుతాడు. ఇప్పుడు ఈ చికిత్సా విధానం వైపు నుండి తరచి చూస్తే చికిత్సా నేపధ్యం. అర్జునుడు రోగి, కృష్ణుడు వైద్యుడు, ఒకే సమావేశ చికిత్స, రోగి సలహాదారు అతడి దగ్గర బంధువు. చికిత్సకుడు రోగితో సంక్షోభ సమయంలో తోడుగా వున్నాడు. రోగికి తన చికిత్సకుని మీద పరిపూర్ణ నమ్మకం వున్నది. మానసిక సాంకేతిక పరిభాషలో ఐదవ స్థాయి ఆధారం. ఎవరిమీద పడితే వారి మీద ఎప్పుడు పడితే అప్పుడు అనువర్తింపబడదు. ఇత:పూర్వం ఎన్నడూ కూడా ఎప్పుడూ మానసిక దౌర్బల్యానికి గురవ్వలేదు. అరణ్యావాసం, అజ్ఞాత వాసం, లక్కగృహ దహనంలో బృహన్నలాగా మసలవలసిన అవసరం వచ్చినప్పుడు కానీ, ద్రౌపదీ వస్త్రాపహరణం సమయంలో కానీ ఎప్పుడూ ఆయన ఇంతలా ఢీలా పడిపోలేదు.

ఆయన **సీదంతి మామ గాత్రాణి ముఖంచ పరిశుష్యతి వేపత: చ శరీరే మే రోమవార్శ్వ: చజాయతే** అనగా అవయవాలు పట్టుకోల్పోవడం, నోరు ఎండిపోయి నట్టు, శరీరం వణుకు, ఇతరత్రా లక్షణాలు అతని ఆరాటం చూపుతున్నాయి.

అలాగే ఆయన **"న కాంక్షే విజయం కృష్ణా ఆహోబత మహత్పావం"** తో పాటు ఇతర శ్లోకాలలో ఆయన శ్లోకం వివరిస్తాడు. అతనికి విజయం వద్దని, తాను ఎంతో పాపం చేస్తున్నానని పరితాపం చెందడం, దీనికన్నా తన ఆత్మ త్యాగం మేలని మాంద్యానికి గురయ్యాడు.

**చికిత్సా విధానం:**

ముందుగా కృష్ణుడు అనివార్యమైన జననమరణ చక్రం గురించి వివరించి తాత్వికమైన ఆలోచన ప్రచోదనం చేసాడు. అలాగే అతడిలోని అపరాధ భావాన్ని ముందు తొలగించి అతడిని తిరిగి చైతన్య పరిచాడు.

**అశోచన్ అన్వసోచస్త్వం..........**నీ కారణం లేని సంఘటనల గురించి కుమిలిపోవద్దు. తెలివైన వారు ఇటువంటి పాడు ఆలోచనలు చెయ్యరు అని ముందు అతడిని ఓదార్పు చేసాడు.

**వాసాంసి జీర్ణాని యదా విహాయ ......** – ఆత్మ నిత్యం, పాత బట్టలను వదిలి కొత్త బట్టలు వేసుకున్నట్టు ఆత్మ కొత్త శరీరం తొడుగుతుంది. కావున మరణం అన్నది శాశ్వతం అని చెబుతాడు.

**నైనం చిస్థంతి శాస్త్రాణి .....**–ఆత్మ విషయం పూర్తిగా బోధించాడు. కాబట్టి ఇప్పుడు వారికి రాబోయే మరణం అనివార్యం. మరల వారు మరో శరీరం ధారణ చేస్తారు, నీ పని నిమిత్తమాత్రం అని –

**జాతస్యహి ధ్రువో మృత్యు......–** వీరు ఈ యుద్ధంలో చనిపోకపోయినా వారు కాలగమనంలో మరణించవలసిన వారని తాత్వికంగా వివరించాడు.

**అధచేత్వమిమాం ధర్మస్య..........–** అని వారు ఎలాగూ చనిపోతారు. నువ్వు నీ కర్తవ్యమ్ చెయ్యకపోతే పాపం చేసినవాడవు అవుతావు.

మిగతా ప్రక్కపేజీలో. . .

**నేరం చేసాక భయం పుడుతుంది.భయమే ఆ నేరానికి శిక్ష.**

12వ పేజీ తరువాయి.....

ధర్మాన్ని తప్పినవాడవు అవుతానని అతడిని ప్రతికూలంగా చైతన్య పరుస్తాడు.

.............**సంభావితస్య చకీర్తి హయ్ మరణాధతిరిచ్యతే** – అని గొప్పవారికి వారి అవమానం మృత్యువు కన్నా ఘోరమని చైతన్య పరుస్తాడు. **హతోవా ప్రాప్స్యసి స్వరం.......** – ఒకవేళ తన కర్మ చేస్తూ తానే దేహం చాలిస్తే అతడికి స్వర్గం థామం అవుతుందని వివరిస్తాడు.

**నిష్కామ కర్మ:-**

ఒక అత్యద్భుతమైన భావన అందరికీ నచ్చినది నిష్కామ కర్మ చెయ్యడం. మరే ఇతర పద్ధతులలో, మతాలలో వీటి గురించి వివరింపబడలేదు. ఇది గీత ప్రపంచానికి ఇచ్చిన అతి గొప్పదైన బహుమతి. అకర్మ అనేది అసలు ఆమోద నీయం కాదని కానీ కర్మ చేసిన దాని ఫలితం మీద మాత్రం మనసు పెట్టుకోవద్దని అర్జునుని ఉద్యుక్తుడిని చేస్తాడు.

**కర్మణ్యే వాధికారస్తే.....** "ఈ శ్లోకాన్ని ఉటంకించని శాస్త్రం ఏమి వుండదు.

అలాగే అతడి శక్తియుక్తుల మీద అతడికి నమ్మకం కలుగ చెయ్యడం, ఎలాగ ఒక వ్యక్తి తన చర్యల ద్వారా తనకొచ్చే ఫలితాలు ఎలా మార్పు చేసుకోవచ్చో చెబుతాడు.

**ఉద్ధరేదాత్మనాత్మానం ఆత్మానం......** –నువ్వే నీకు మిత్రుడు, శత్రువు అని బోధ చేస్తాడు.

విశ్వరూపదర్శనం ద్వారా అతడిని సమ్మోహన వశీకరణ చేసుకోవడం, తద్వారా అతడికి చెప్పేవారి మీద పూర్తి నమ్మకం కల్పించడం, అప్పుడు ఆయన చెప్పిన విషయం పూర్తిగా నమ్మకంతో ఆచరించచెయ్యడం, ఇది అత్యంత గొప్ప మానసిక సమతుల్యం సాధించే పద్ధతి. **వేదానం సామవేదోస్మి.......** – నేనే అంతర్యామిని, ఇతరత్రా భగవ ద్విషయాలను ప్రస్తావన చేసి అతడి మనసు మీద ఆధీనం చేసుకోవడం.

–శ్రీతోటపల్లి శ్రీధర్‌శర్మ

**కూకట్‌పల్లిలో జూన్ 24వతేదీన వివాహపరిచయవేదిక**

వయసుమీరిన,విడాకులు,వితంతువులకు,స్వల్పఆదాయం కలిగినవారికి మరియు వికలాంగులకు 24వతేదీ హైదరా బాద్‌లోని న్యూబాలాజీనగర్,కూకట్‌పల్లిలో జరుగును. **వివరాలకు:** సి.వి.రావు,సెల్:9989229271,బి.ఆర్.కె. శివప్రసాదు,సెల్:9866552247ను సంప్రదించగలరు.

# అద్భుతమైన శ్లోకం

*"తం భూసుతా ముక్తిముదార హాసం*
*వందే యతో భవ్యభవం దయాశ్రీ:।*
*శ్రీ యాదవం భవ్య భతోయ దేవం*
*సంహరదా ముక్తి ముతా సుభూతం॥*

ఈ శ్లోకం శ్రీ రామకృష్ణ విలోమ కావ్యం లోనిది. కవిపేరు పండిత దైవజ్ఞ సూర్య సూరి 14వ శతాబ్దపు, దివిసీమ తాలూకా కవి. ఈ శ్లోక విశేషమేమిటంటే మొదటి నుంచి చివరి వరకు చదివినా, చివరినుంచి వెనుకకు చదివినా ఒకేలాగ ఉంటుంది. అంటే వికటకవి లాగా అన్నమాట. ఇంగ్లీషులో దీనిని ప్యాలిన్డ్రోమ్ అంటారు. అర్థభేదం మాత్రం ఉంటుంది.

ఎడమనుండి కుడికి చదివినప్పుడు శ్రీరామ పదం గాను, కుడినుండి ఎడమకు చదివినప్పుడు శ్రీ కృష్ణపరంగానూ ఉంటుంది. చూడండి. ఎడమనుండి చదివినప్పుడు ఎవరైతే సీతను రక్షించారో,ఎవరి చిరునవ్వు మనోమోహనంగా ఉం టుందో, ఎవరి అవతార విశేషం పరమ అద్భుతమో, ఎవరి నుండైతే దయ. అద్భుతమా అన్నది వర్షిస్తుందో అట్టి శ్రీ రామునికి నమస్కరిస్తున్నాను అనే అర్థం వస్తుంది.

అదే కుడి నుండి సూర్య చంద్రులకు శ్రీ యాదవ ప్రాణాధారమైన, పూతనను సంహరించిన, సకల సృష్టికి ఆత్మయైనట్టి శ్రీకృష్ణునికి నమస్కరిస్తున్నాను అని అర్థం వస్తుంది . ఎంత ఘనమైన శ్లోకం!

## ఆచార్యుడిగా పదేళ్ల చిన్నారి నియామకం



మైసూరు, పదేళ్ల వయస్సులోనే భగవద్గీతలోని 700 శ్లోకాల్ని అనర్గళంగా వల్లిస్తోన్న బెంగుళూరుకు చెందిన అభిగ్యకు అరుదైన అవకాశం వచ్చింది . ఈ చిన్నారిని గుజరాత్‌లోని మహర్షి వేదవ్యాస అంతర్జాతీయ సంప్రదాయ వేద విశ్వ విద్యాలయం ఆచార్యుడిగా నియమించారు. నియామక పత్రం అందినట్లు అభిగ్య తండ్రి సుబ్రమణియన్ గురువారం వెల్లడించారు. ప్రస్తుతం అభిగ్య వేదిక్ మైక్రోబయాలజీలో ఏడాది డిప్లోమో కోర్సు చేస్తున్నాడు. ఇటీవలే అమెరికా లోని గీతా సోసైటీ అభిగ్యను ఘనంగా సన్మానించింది. అభిగ్య సోదరి అభిదేయ కూడా భగవద్గీతలో పది అధ్యాయాల్ని అలవోకగా వల్లిస్తుంది.

# టి.టి.డిచర్యపై వివిధవర్గాల నుండి ప్రతిఘటనలు!



## బ్రాహ్మణుల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం

అమరావతి: బ్రాహ్మణుల్లో ఐక్యతను దెబ్బతీసి వారి మధ్య చిచ్చు పెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు ప్రయత్నిస్తున్నారని **బ్రాహ్మణ ఐక్య వేదిక** తీవ్రంగా తప్పుపట్టింది. తిరుమల ఆలయంలో భద్రతపై సూటిగా ప్రశ్నించిన రమణదీక్షితులును ఆలయ ప్రధాన అర్చక బాధ్యతల నుంచి తప్పించడాన్ని తప్పుపడుతూ బ్రాహ్మణ ఐక్యవేదిక ఇటీవల విజయవాడలో సమావేశం నిర్వహించింది. వంశపారంపర్య అర్చకుల సర్వీసు రూల్స్ అంశంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఐవైఆర్ కృష్ణారావు పై ప్రభుత్వ పెద్దలు కొందరు బ్రాహ్మణులను ఉసిగొలిపి అప్పట్లో సమస్యను పక్కదారి పట్టించే ప్రయత్నం చేశారన్నారు. తాజాగా రమణ దీక్షితులు అంశంలోనూ అదే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వ పెద్దల సూచనలతో బ్రాహ్మణులను తిడుతున్న వారికైనా న్యాయం జరిగితే సంతోషమన్నారు. అయితే కరుడుగట్టిన కులస్వామ్యపార్టీలో అలాంటిది సాధ్యం కాదని తాము అభిప్రాయపడుతున్నామన్నారు. **రమణదీక్షితులును టీటీడీ ప్రధాన అర్చక బాధ్యతల నుంచి తొలగించడం ప్రభుత్వం తీసుకొన్న తొందరపాటు చర్యగా గన్నవరం భువనేశ్వరి పీఠాధిపతి సత్యానంద భారతీ స్వామి అభిప్రాయపడ్డారు.** భవిష్యత్‌లో దీని ప్రభావం అనేక దుర్మార్గాలకు దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. రమణ దీక్షితులు తిరిగి ఆ బాధ్యతల్లో నియమితులయ్యే వరకు ఐక్యంగా పోరాడదామని ఆయన పిలుపునిచ్చారు.

## చిన్న ఆలయాల్లో పనిచేసే వారికి ప్రమాదమే

టీటీడీ ప్రధాన అర్చక బాధ్యతల నుంచి రమణదీక్షితులు తొలగింపు భవిష్యత్‌లో చిన్న ఆలయాలపైనా ప్రభావం చూపే అవకాశం ఉందని ఐవైఆర్ కృష్ణారావు ఆందోళ వ్యక్తం చేశారు. **టీటీడీలోనే వంశపారం పర్య అర్చకులను తొలగించిన ప్రభుత్వం చిన్న ఆలయాల్లో తొలగించదా అని ప్రశ్నించారు.** ఇదే జరిగితే హైందవ వర్గంపైనే తీవ్ర ప్రభావం ఉం టుందని ఆందోళన వ్యక్తం చేశారు. **రమణ దీక్షితులు చేసిన ఆరోపణలకు ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు సూటిగా జవాబు చెప్పిన వారు లేరని.....ఆయా అంశాలపై విచారణ జరిపించాల్సిన అవసరం ఉందదని ఐవైఆర్ డిమాండ్ చేశారు.** సుప్రీం కోర్టు ధార్మిక పరిషత్ ద్వారా ఆమోదం పొందిన నిర్ణయంపై చర్య తీసుకునే అధికారం టీటీడీ పాలక మండలికి ఎలా ఉంటుందని ప్రశ్నించారు. చంద్రబాబు తాను బాగా పనిచేస్తున్నానని చెప్పుకోవడానికి అరగంట చేయాల్సిన సమీక్షను నాలుగు గంటలు చేస్తారని...... కానీ ఫలితం కనిపించదని విమర్శించారు.

## దీక్షితులు ఆరోపణలపై సీబీఐ విచారణ జరపాలి

**టీటీడీలో జరుగుతున్న అపచారాలపై రమణ దీక్షితులు చెబుతున్న మాటలను రాష్ట్రంలో భక్తులు నమ్ముతున్నారని, దానిపై సీబీఐ విచారణ జరిపించాలని ఎమ్మెల్యే కోన రఘుపతి డిమాండ్ చేశారు.** బ్రాహ్మణ సామాజిక వర్గానికి జరుగుతున్న అన్యాయాలపై పోరాడే బ్రాహ్మణుల వెంట నడిచేందుకు సిద్ధమని ప్రకటించారు. **రమణ దీక్షితులుకు న్యాయం చేయాలంటూ బాపట్ల నుంచి తిరుమల వరకు పాదయాత్ర చేయడానికి తాను సిద్ధమని రఘుపతి ప్రకటించారు.** టీడీపి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి దేవదాయ, ధార్మిక వ్యవస్థ నిర్వీర్యమవుతోందని మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఆరోపించారు. రాష్ట్రంలోని బ్రాహ్మణులు, అర్చకులు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. **వంశపారపర్య అర్చకులకు వయోపరిమితి లేదని టీడీపీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిందని....మరి రమణదీక్షితులును అధికారంలోకి** వచ్చిన నాలుగేళ్ళ తర్వాత ఎందుకు తొలగించాల్సి వచ్చిందన్నది తేల్చాలని ద్రోణంరాజు రవికుమార్ అన్నారు. పిడుగురాళ్లలో తన భూములను అధికార పార్టీ ఎమ్మెల్యే ఆక్రమించుకుంటే ముఖ్యమంత్రికీ,1100 ఫిర్యాదు చేసినా ఫలితం లేదని బ్రాహ్మణ సంఘాల ప్రతినిధి నారాయణ శర్మ ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో ఐదు తీర్మానాలను శర్మ ఆవేదన వ్యక్తం ఆమోదించారు.సత్యనారాయణపురంలోని సీతారామ కళ్యాణ మండపాన్ని బ్రాహ్మణ సంఘాలకు అప్పగించాలని.... రమణ దీక్షితులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని.... సదావర్తికి భూములను ఇచ్చిన దాతల స్ఫూర్తిని కొనసాగించాలని.....ఐవైఆర్ పట్ల ప్రభుత్వం చూపిన అనుచిత వైఖరికి క్షమాపణ చెప్పాలని..... దుర్గగుడిలో తాంత్రిక పూజలపై నివేదికను బహిర్గతం చేయాలని బ్రాహ్మణ ఐక్యవేదిక ఏకగ్రీవంగా తీర్మానించింది. కార్యక్రమంలో ఇంకా **బ్రాహ్మణ సంఘాల ప్రతినిధుల కొప్పర బలరామకృష్ణమూర్తి, లక్ష్మీపతి, డాక్టర్ పార్ధసారధి, డాక్టర్ పాలపర్తి శ్యామలానంద ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.**

## ఒకవైపు దీక్షితులకు ద్రోహం మరోవైపు అర్చకులకు అభయహస్తం పేరుతో తాయిలం!!

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో అర్చకులు ఎన్నాళ్లగానో వేచి చూస్తున్న కొన్ని ముఖ్యాంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో అర్చకులకు 65 ఏళ్లకే పదవీవిరమణగా నిర్ణయించిన నేపధ్యం లో రాష్ట్ర వ్యాప్తంగా అర్చకుల్లో రేగిన అలజడిని, అనుమా నాలను ప్రభుత్వం నివృత్తి చేసే నిర్ణయాలు వెల్లడించింది–. తితిదే బోర్డు తీసుకున్న నిర్ణయం కేవలం అక్కడికే పరిమిత మని స్పష్టం చేసింది. ఆంధ్రప్రదేశ్ దేవదాయశాఖలో అర్చకుల పదవీవిరమణకు సంబంధించి ప్రస్తుతం ఏ విధానం ఉందో అదే యధాతథంగా కొనసాగుతుందని ప్రకటించింది. ఇందు లో ఏ మార్పు లేదని పేర్కొంది. పైగా అర్చకులు ఎన్నాళ్లగానో కోరుకుంటున్న డిమాండ్లను నెరవేర్చే ప్రక్రియకు ముఖ్యమంత్రి వద్ద శనివారం ఇందుకు సంబంధించి ఉన్నతాధికారులతో ఒక కీలక సమావేశం జరిగింది.

**1.** ఆంధ్రప్రదేశ్ ధార్మిక సంస్థలు, హిందూ ధార్మిక సంస్థలు, దేవదాయశాఖలో వంశపారంపర్యంగా పని చేస్తున్న వారి అర్హతలు, విధివిధానాలు నిర్ణయిస్తూ 2017లో తెదేపా ప్రభుత్వం సిద్ధం చేసిన జీవో 76కు తుది నోటిఫికేషన్ ఇచ్చే వ్యవహారాన్ని నెల రోజుల్లోగా పరిష్కరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ నోటిఫికేషన్‌లో కొందరు అర్చకులు సవరణలు కావాలని కోరుతున్నారని, ఒక కమిటీని ఏర్పాటు చేసి ఈ విషయాలను పరిశీలించి తుది నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు.

**2.** తక్షణమే ధార్మిక పరిషత్తును ఏర్పాటు చేయాలన్నారు.

**3.** హైదారాబాద్‌లో అర్చక సంక్షేమ భవన్ మాదిరి అమరా వతిలో కూడా తక్షణమే అర్చక సంక్షేమ భవన్ నిర్మించాలి. ఇందుకు అంచనాలు సిద్ధం చేయాలి.

**4.** రూ.2 లక్షల కన్నా తక్కువ ఆదాయం ఉండే ఆలయాలు రాష్ట్రంలో 20 వేల వరకు ఉన్నాయి. ఈ ఆలయాలను ఇక ప్రభుత్వ అజమాయిషీలో లేకుండా అక్కడ ఉన్న అర్చకులకు, గ్రామ కమిటీకి అప్పచెబితే ఎలా ఉంటుందని ముఖ్యమంత్రి అధికారులతో చర్చించారు. దీనిపై కూలంకషంగా అధ్యయనం చేయాలన్నారు. దీనిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు.

### పదవీవిరమణపై స్పష్టత.........

అర్చకుల పదవీవిరమణకు సంబంధించి దేవదాయ ఉన్న తాధికారులు స్పష్టత ఇచ్చారు. అర్చకులకు అమలు చేస్తున్న కార్యక్రమాలు వివరించారు.

**1.** దేవదాయ శాఖ చట్టంలో 34(3) సెక్షన్ కింద పని చేస్తున్న అర్చకులు ఎవరికీ పదవీ విరమణ ఉండదు.

**2.** భూములు దున్నుకుంటూ ఆలయాలను చూసుకుంటున్న అర్చకులు ఉన్నారు. వారికి కూడా పదవీవిరమణ ఉండదు.

**3.** కాంట్రాక్టు పద్ధతిలో అర్చకత్వం చేస్తున్న వారికి పదవీ విరమణ లేదు.


**4.** కేవలం జీవో 888 ప్రకారం 2015 వేతన స్కేలు అనుభ విస్తున్న 11 ప్రధాన ఆలయాల్లోని అర్చకులకు, ధార్మిక సిబ్బందికి మాత్రమే 65 ఏళ్లకు పదవీవిరమణ వర్తిస్తుంది. వీరికి పెన్షన్ సౌకర్యం కూడా ఉంది.

**5.** అర్చక సంక్షేమ నిధి నుంచి వేతనాలు

సుప్రీం కోర్టు ఉత్తర్వులు, 2014 డిసెంబరులో ప్రభుత్వం ఇచ్చిన జీవో 417 ప్రకారం రూ.250 కోట్లతో నిధి ఏర్పాటు చేసి ఆ వడ్డీతో 1680 మంది ధార్మిక సిబ్బందికి కొందరికి రూ. 10 వేలు, మరికొందరికి రూ. 5 వేలు వేతనాలు చెల్లిస్తున్నాం. రూ. 50 వేల కన్నా తక్కువ ఆదాయం ఉన్న వాటిలో 1400 చోట్ల ధూపదీప నైవేద్యం పథకం కింద ఖర్చులు ఇస్తున్నాం.

**1.** అర్చకులందరినీ చంద్రన్న భీమా కిందకు తీసుకొచ్చాం. వారు భీమా వసతి పొందుతున్నారు. అర్చక అకాడమీ ఏర్పా టైంది. సిలబస్ సిద్ధమయింది.


**2.** చిన్న ఆలయాల్లో అర్చకులకు జీతాలు ఇచ్చిన తర్వాతే మిగిలిన సిబ్బందికి జీతాలు ఇవ్వాలనే నిబంధన పెట్టాం. ప్రతి చోట అసిస్టెంట్ కమిషనర్‌లు మచ్చుకు తనిఖీలు చేసి నివేదికలు ఇవ్వాలి. రూ. 5లక్షల లోపు ఆదాయం ఉన్న చోట ప్రత్యేక కార్యక్రమాల సమయంలో అదనపు హుండీలు ఏర్పాటు చేయవద్దని కూడా ఆదేశించాం.



## రమణ దీక్షితుల తొలగింపును సుప్రీంకోర్టులో సవాల్ చేస్తా- శ్రీ సుబ్రమణ్య స్వామి

దిల్లీ: తిరుమల ప్రధాన అర్చకుడి బాధ్యతల నుంచి రమణ దీక్షితులను తొలగించడాన్ని వ్యతిరేకిస్తూ తాను సుప్రీంకోర్టుకు వెళ్లనున్నట్టు భాజపా నేత సుబ్ర మణ్యస్వామి చెప్పారు. ఆలయ నిధులను తితిదే దుర్వి నియోగం చేసిందని ఆరోపిస్తూ దీనిపై కోర్టు పర్యవేక్షణలోని సీబీఐ దర్యాప్తు కోరతానని తెలిపారు. రమణదీక్షితులను తొలగించడంలో తితిదే అధికార దుర్వినియోగానికి పాల్పడిం దని సుబ్రమణ్య స్వామి ఆరోపించారు.



# బ్రాహ్మణౌన్నత్యము

రచన:- శ్రీ మేరికపూడి సీతాపతిరావు,గుంటూరు

## భృగుమహర్షి

మహర్షులల్లో భృగుమహర్షి ఒకడు. ఆయన గొప్ప తపస్సంపన్నుడు. అరికాలిలో కన్నున్నవాడు. ఒకనాడు ఋషు లందరు సమావేశమైనారు. ఇక్కడ మనం ఋషికి మునికి భేదం గమనించాలి. గొప్ప తపస్సు చేసిన వారు మునులు. తపస్సు చేస్తూ వేద మంత్రములను దర్శించి లోకానికనుగ్రహించిన వారు ఋషులు. విశ్వామిత్రుడు గాయత్రీ మంత్రమును దర్శించినవాడు. కనుక ఆయన ఋషి. విశ్వామిత్రుడంటే గాధి కొడుకు కాదు. వేరే మహర్షి. సమావేశంలో త్రిమూర్తులలో ఎవరు గొప్ప వారో కనిపెట్టమని భృగుమహర్షినడిగేరు. ఆయన అంగీకరించి ముందుగా బ్రహ్మలోకానికి వెళ్లి బ్రహ్మను దర్శించాడు. బ్రహ్మ భృగువును పట్టించుకొనలేదు. ఆయన కోపంతో ఇక లోకంలో బ్రహ్మకు పూజా,పునస్కారాలుండవని శపించి, శివుడు దగ్గరకు కైలాసానికి బయలుదేరాడు. శివుడు పార్వతితో ప్రణయ తాండవం చేస్తూ భృగువునాదరించలేదు. ఆయన కోపంతో శివుని నీకు నీ రూపంలో పూజలందుకొనే అర్హతలేదు. లింగరూపంలో మాత్రమే నీవు పూజలందుతావని శపించి చివరగా, విష్ణువును చూడటానికి ఆయన లోకానికి చేరుకొన్నాడు. ఆయన శేషతలం మీద పవళించి ఉన్నాడు. భృగుడు విష్ణువును చూడగానే ఆయన ఎదురు రొమ్ము మీద తన్నేడు. విష్ణువు చిరునవ్వుతో ఆయన పాదం పట్టుకొని మెత్తని నీ పాదం నా గట్టి రొమ్ము వల్ల బాధపడిందేమో అంటూ పాదం పట్టుకొని అరికాలిలోని కన్నును చిదిమి వేశాడు. భృగుమ తనకు తెలియకుండానే తన శక్తులు కోల్పోయాడు. వక్ష స్థలం లక్ష్మీకి స్థానం. ఆమె కోపంతో నా స్థానాన్ని తన్ని అవమాన పరిచావు గనుక ఇక ముందు బ్రాహ్మణులు దరిద్రులవుతారని శపించింది. చాలాకాలం తరువాత పశ్చాత్తాపం పొందిన భృగువు లక్ష్మీ కోసం తపస్సు చేసి ఆమెను మెప్పించి, ఆమెను తన కూతురుగా జన్మించమని వరం కోరేడు. ఆమె అనుగ్రహించింది. కనుకనే లక్ష్మీని భార్గవి అంటారు.

లక్ష్మీ రుక్మిణిగా అవతరించినప్పుడు అగ్ని ద్యోతనుడనే బ్రాహ్మణుడు రుక్మిణి కోరిక మేరకు కృష్ణుని దగ్గరకు వెళ్లి రుక్మిణి ప్రేమ వ్యవహారం వివరించి రుక్మిణి కృష్ణుల వివాహానికి కారకుడవుతాడు. ప్రీతి చెందిన రుక్మిణి ఇక ముందు బ్రాహ్మణులను దరిద్రం బాధించదని వరం ఇచ్చింది. ఈ కథలో వున్నంత శక్తి సామర్థ్యాలున్నా అహంకారం కూడదని అహంకరిం చిన వ్యక్తి బాధల పాల్పడతాడని అది తనకే గాక, తన వంశానికి కూడా చేటు చేస్తుందని గ్రహించాలి. భృగుకు తన శక్తులు కోల్పోవటమే గాక బ్రాహ్మణ వంశానికి దరిద్రం వచ్చేటట్టు చేశాడు. ఎవరైనా అహంకరించ గూడదు. ముఖ్యంగా సమాజానికి ఆదర్శంగా ఉండవలసిన బ్రాహ్మణుడు పొరపాటున కూడా అహం కారానికి లోనుకాకూడదు. త్రిమూర్తులలో విష్ణువు గొప్పవాడని ఋషులకు వివరించాడు.

మిగతా వచ్చే సంచికలో ...

## ఆలయాలపై విశ్వాసం పెరిగేలా...... అర్చకులకు సుశిక్షణ గుడి ఏమిచ్చింది ద్వారా ప్రజల వద్దకే అర్చకులు

**దీర్ఘసుమంగళీ భవ.. అని ఆశీర్వదించిన** అర్చకుడిపై ఆమె ఏకంగా సీఎం కార్యాలయానికి ఫిర్యాదు చేసింది!!. **కారణం ఆమె.. సన్యాసిని!** మంత్రాలపై అవగాహన ఉన్న ఆమె.. సన్యాసిని! తన ఏడో ఏటనే సన్యాసం తీసుకున్నట్లు ఆ అర్చకుడికి కూడా తెలుసు. ఎవరిని ఎలా ఆశీర్వదించాలో పెద్దగా అవగాహన లేని ఆ అర్చ కుడు అందరికీ మాదిరిగానే ఆమెనూ దీవించాడు. ఫిర్యాదును పరిశీలించిన సీఎం చంద్రబాబు ఓ చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్నారు. దేవుడిపై భక్తితో గుడికి వచ్చే భక్తుల నమ్మకాన్ని వమ్ము చేయకూడదనే ఉద్దేశంతో.. అర్చకులకు సుశిక్షణ ఇప్పిం చాలన్న ధ్యేయంతో 2017లో దేశంలో మొట్టమొదటి సారిగా అర్చక ట్రైనింగ్ అకాడమీకి శ్రీకారం చుట్టారు. రాజధాని అమరా వతిలోని తాడేపల్లిలో స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెంపుల్ అడ్మినిస్ట్రేషన్ కింద ఏర్పాటైన ఈ అకాడమీ ద్వారా ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 8వేల మంది అర్చకులకు శిక్షణ ఇచ్చారు. దేవదాయశాఖ పరిధి లోని ఆలయాల్లో సుమారు 13వేల మంది అర్చకులున్నారు. వేద, ఆగమ పాఠశాలల్లో చదువు కున్నవారికి సైతం వారు చదువుతున్న మంత్రాలు, ఆశీర్వాదాలపై పెద్దగా అవగాహన లేదని ట్రైనింగ్ అకాడమీ అంచనా వేసింది. దీంతో అందరికీ ఒకేసారి శిక్షణ సాధ్యంకాదు కనుక జిల్లాకు 13మంది చొప్పున 169మందిని ఎంపిక చేసి, వారికి శిక్షణనిచ్చి తద్వారా గ్రామస్థాయిలో గత సంవత్సరకాలంలో ఎనిమిది వేల మందికి శిక్షణ నిప్పించింది. సమాజానికి గుడి ఏమిచ్చింది? ఇంతకాలం ప్రజలు గుడి కోసం కానుకలు,దానాలు చేశారు. కానీ గుడి సమాజానికి ఏమిచ్చింది అనే నినాదంతో అర్చక అకాడమీ కొత్త కార్యక్రమాలకు నాంది పలుకుతోంది. ఆయా గ్రామాల్లో ఏవైనా శుభకార్యాలు, కార్యాలు జరిగితే వెంటనే అక్కడికి వెళ్లి పూజలు చేసి, ప్రజలను ఆశీర్వదిం చేలా కొత్త కార్యక్రమాన్ని అమలుచేయనున్నారు. పుట్టిన రోజులు, వివాహాలు, ఖర్మలు, గృహప్రవేశాలు అన్నిటికీ అర్చకుడే స్వయంగా వారి ఇంటికెళ్లి పూజలు చేసే విధానం తీసుకొస్తున్నారు. భక్తులు కోరుకున్నవిధంగా పూజలు చేసి, దేవుడిపై వారికున్న విశ్వా సాన్ని కాపాడాల్సిన బాధ్యత అర్చకులపై ఉందని సీ ఎం చంద్రబాబు చెప్పారని, ఆ ఆలోచనలకు అనుగుణంగా మెరుగైన శిక్షణ ఇస్తు న్నట్లు **అకాడమీ డైరెక్టర్ రాజగోపాల చక్రవర్తి** తెలిపారు.

**పొగడ్డం తేలికే,కానీ ప్రశంసించడమే కష్టం.**





# యజ్ఞోపవీతం
# వివాహబంధం

## ప్రతినెలా 8పేజీల అనుబంధం
## జూన్ - 2018

## వధువులు

**1.**వైదికి-వెలనాడు-కౌండిన్యస-లంకా యన్ లక్ష్మీప్రవల్లిక-1-9-1995-6.11పి.యం-విశాఖ-అనూరాధ-1వ పాదం-5.8"-బి.యస్.సి.కంప్యూటర్స్,హిందీ ప్రవీణ-ఇ.యస్.ఓ,యాక్సిస్‌బ్యాంక్,సత్తుపల్లి,జీతం రూ.15వేలు,**కా.వి:** బ్యాంకు/ప్రభుత్వ ఉద్యోగం,సాఫ్ట్‌వేర్,**కాంటాక్టు:** యల్‌జకోటేశ్వరశర్మ,2-3/ఏ,శివాలయం వీధి,రాఘవపురం,చింతలపూడి మండలం,పశ్చిమగోదావరి జిల్లా,సెల్: 9492226534/7989228975.

**2.**వైదికి-వెలనాడు-హరితస-తూములూరి సౌమ్యశ్రీ-5-9-1995-9.32పి.యం-హైదరాబాద్-ఉత్తరాషాఢ-2వపాదం-5.4"-బి.యస్.సి.,-ఇన్‌ఫోసిస్,హైదరాబాద్-రూ.25వేలు,**కా.వి:** సాఫ్ట్‌వేర్ ఇంజనీరు,4-5సం॥ వయసు తేడా,**కాంటాక్టు:** బి.కృష్ణప్రసాదు,42-4-121/ఏ,హనుమాన్ నిలయం,ఆర్.కె.పురం,విజయవాడ,సెల్:9849611176.

**3.**వైదికి-వెలనాడు-బుర్రా లోహిత-21-8-1993-3.30పి.యం-చిత్తా-2వ పాదం-5.2"-యం.యస్.సి.(చదువుతున్నది).**కా.వి:** బి.టెక్/పి.జి/ ప్రభుత్వ ఉద్యోగి,2-3స:77ల వయసు తేడా,**కాంటాక్టు:** బి.లక్ష్మీ,బి-43-17-21,సింగ్‌నగర్,విజయవాడ,సెల్:7842184672/8143292046.

**4.**వైదికి-వెలనాడు-కాశ్యప-శిష్టా నాగ వైష్ణవి-29-1-1998-11.36ఏ.యం-నెల్లూరు-ధనిష్ఠ-2వ పాదం-5.3"-బి.కామ్ (చదువుతున్నది)-**కా.వి:** ప్రభుత్వఉద్యోగి,5సం।7ల వయసు తేడా ఉండాలి.**కాంటాక్టు:** యస్.శ్రీనివాసమూర్తి,237 శ్రీనివాసనగర్ బ్యాంకు కాలని-3,విజయవాడ-8,సెల్: 9490041491.

**5.**వైదికి-తెలగాణ్యులు-భారద్వాజస-పుల్లాభొట్ల శ్రీలక్ష్మి-26-1-1990-10.30ఏ.యం-హైదరాబాద్-ఉత్తరాషాఢ-3వ పాదం-బి.ఏ.,యల్.యల్.బి.,-జుడీషియల్ డిపార్టుమెంట్-నెలకు రూ.30వేలు-**కా.వి:** యల్.యల్.బి/యం.యస్.సి, 4-5సం॥ల వయసు తేడా,**కాంటాక్టు:** పి.వెంకటాచార్యులు,ప్లాట్-66,హైదరాబాద్,సెల్:9849792467.

**6.**వైదికి-వెలనాడు-కౌసిక-అంబటిపూడి వి.యన్ సాయి సుమ-3-5-1997-5.45పి.యం-విజయవాడ-ఉత్తరాభాద్ర-1వ పాదం-బి.బి.యం.-5.4"-**కా.వి:** ప్రభుత్వ/ సాఫ్ట్‌వేర్/బ్యాంకు,5సం॥ల వయసు తేడా,**కాంటాక్టు:** ఏ.రవి కుమార్, లైన్స్‌క్లబ్‌రోడ్,యం.డి.భవన్-టి-3,చుట్టుకుంట,విజయవాడ,సెల్: 9398205117/9440511658.

**7.**వైదికి-వెలనాడు-హరితస-గడియారం సావిత్రి-20-9-1997-12.22పి.యం-గుంటూరు-భరణి-3వ పాదం-5.8" తెలుపు-బి.కామ్,ఐపి.సి.సి-(సి.ఏ)-అసిస్టెంట్ మేనేజరు-జె.పి.మార్గన్,బెంగళూరు-**కా.వి:** బి.టెక్/3-6సం॥ వయసు తేడా,**కాంటాక్టు:** జి.రామకృష్ణ,డి-301,వాసవీటవర్స్-యన్.ఏ.బి.జెంక్షన్,విశాఖపట్టణం-6,సెల్:9490532712.

**8.**వైదికి-వెలనాడు-పలపర్తి వి.సాయి లలిత-22-5-1994-5.45ఏ.యం-భీమవరం-చిత్తా-1వ పాదం-5.4"-బి.ఆర్కిటిక్-విజయవాడలో ఉద్యోగం-రూ.1.8లక్షలు వార్షికంగా-**కా.వి:** బి.ఆర్చ్,బి.ఇ.,/ప్రభుత్వ ఉద్యోగి,**కాంటాక్టు:** పి.శైలేశ్వరశర్మ,1-4/4-31,శంకరమఠం వీధి,కామకోటినగర్,విజయవాడ,సెల్:0866-2418844/9848317901.

**9.**ఆరువేలనియోగులు-భారద్వాజస-వలిచెర్ల సాయిసుధామాధురి-ఇంటర్(సి.ఏ)-23-5-1995-రాత్రి.1.45-మార్కాపురం-పూర్వాభాద్ర-2వ పాదం-5.4",**కా.వి:** ప్రభుత్వ ఉద్యోగి/హైస్కూలు టీచర్/బ్యాంకు ఉద్యోగి,**కాంటాక్టు:** శ్రీమతి సర్ణలత, టైపిస్టు-అగ్రికల్చర్ ఆఫీసు-మార్కాపురం,ప్రకాశంజిల్లా,సెల్: 9493605818.

# యజ్ఞోపవీతం వివాహ బంధం

శివాలయం వీధి,మార్కాపురం,ప్రకాశంజిల్లా,సెల్: 9966250595.

## వధువులు వధువులు

**10.** ఆరువేలనియోగులు–కౌండిన్యస–వడ్లమూడి వెంకట గౌతమి మంగసాయి–26–4–1992–5.08ఏ.యం–ఒంగోలు–ధనిష్ఠ– 1వ పాదం–5.7"–బి.యస్.సి మాథ్స్–ఒంగోలు ప్రవేట్ టీచర్–నెలకు రూ. 8వేలు–**కా.వి:** సాఫ్టువేర్ ఇంజనీర్/ప్రభుత్వ ఉద్యోగి,4–5సం॥ల వయసు తేడా,**కాంటాక్టు:** శింగరాజు సత్యనారాయణ,సన్ఆఫ్ రామారావు,నియర్ ఆర్.ఆర్.బ్యాంకు,ఇంనెం. 9–2–29,బ్రాహ్మణ సేవాసమితి ఎదురుగా,ఒంగోలు,సెల్: 9642188845/8019878476.

**11.** ఆరువేలనియోగులు–కశ్యపస–భృగుబండ బిందు వాగ్దేవి–26–11–1992–మిడ్‌నైట్–1 ఏ.యం–మూలా–4వ పాదం–5.5"–ఎరుపు–కంప్యూటర్ బి.యస్.సి.,–టీచర్,నెలకు రూ. 8వేలు–**కా.వి:** డిగ్రీ,మంచి ఉద్యోగం,**కాంటాక్టు:** బి. నరసింహ మూర్తి,బృగుబండ,సత్తెనపల్లి తాలూక,గుంటూరుజిల్లా,సెల్: 9603281098.

**12.** ఆరువేలనియోగులు–హరితస–కోన లక్ష్మీప్రసన్న–25–9–1983–9పి.యం–పరుచూరు–భరణి–2వ పాదం–5.2"–బి.యస్.సి.బి.ఇ.డి.,ప్రభుత్వ టీచరు,నెలకు రూ. 40వేలు–**కా.వి:** ప్రభుత్వ టీచరు/లెక్చరర్,**కాంటాక్టు:** కె.వి.యల్. సత్యనారాయణ,10/69–16,ఇందిరాకాలని,మార్టూరు,ప్రకాశంజిల్లా,సెల్: 9704718932.

**13.** ఆరువేలనియోగులు–కౌడిన్యస–వడ్లమూడి వి.జి.మంగతాయి–26–4–1992–5ఏ.యం–ఒంగోలు–ధనిష్ఠ–1వ పాదం–5.6"బి.యస్.సి.బి.ఇ.డి., ప్రైవేట్ టీచరు,నెలకు రూ. 8వేలు–**కా.వి:** మంచి ఉద్యోగస్థుడు,**కాంటాక్టు:** వి.సత్యనారాయణ,9–2–29,బాలాజీరావు పేట,ఒంగోలు,ప్రకాశంజిల్లా,సెల్: 9642188845.

**14.** నందవైదీకులు–శ్రీవత్సస–రూపరాజు సాయి తులసి–1–1–1998–రాత్రి. 1.51–బద్వేల్–5.2"–బి.యస్.సి.,–**కా.వి:** ఏదైనా ప్రభుత్వ ఉద్యోగి,**కాంటాక్టు:** ఆర్.చంద్రశేఖరరావు,అడ్వకేట్,ఇంనెం. 8–176,మహబూబ్‌నగర్ వీధి,ఆర్.టి.సి డిపో,బద్వేల్,కడపజిల్లా,సెల్: 9550462643/9959846715.

**15.** ఆరువేలనియోగులు–భారద్వాజ–పూండ్ల లక్ష్మీహైందవీ ప్రియాంక–13–11–1995–2.20పి.యం–కందుకూరు–పుష్యమి– 1వ పాదం–5"–బి.కామ్.,(కంప్యూటర్స్),**కా.వి:** ప్రభుత్వ ఉద్యోగం,3–5సం॥ల వయసు తేడా,**కాంటాక్టు:** పి.ఆనంద కృష్ణమోహన్,కేరాఫ్ యం.వి.కృష్ణకుమార్,మాచవరం,వయా కందుకూరుమండలం,ప్రకాశం జిల్లా,సెల్: 9948588565.

**16.** ఆరువేలనియోగులు–కౌశికస–పావని–20–9–1988–6.50పి.యం–కందుకూరు–పూర్వాషాఢ–3వ పాదం–5.7"–బి.యస్.సి.,(బయోటెక్నాలజి)–కా.వి: డిగ్రి,5.9"ఎత్తు,మంచి ఉద్యోగస్తుడు–**కాంటాక్టు:** నాగభూషణరావు,రిటైర్డ్ టీచరు,10–11–7,నియర్ గీతాంజలి స్కూలు,రాజీవీధి,నియర్ రైల్వేస్టేషన్,కావలి,నెల్లూరుజిల్లా,సెల్: 9676499946.

**17.** ఆరువేల నియోగులు–శ్రీవత్సస–కేశినపల్లి వి.యన్.యస్.లక్ష్మీరూప–1–11–93–10.30పి.యం–గుంటూరు–కృత్తికా– 4వ పాదం–5.7"–బి.యస్.సి.అగ్రికల్చరల్, యం.బి.ఏ–ఎరుపు–**కా.వి:** మంచి ఉద్యోగస్తుడు,**కాంటాక్టు:** కె.వినియకరావు,5–8–25/2,పాతూరు,రజకవాడ,నరసరావుపేట,గుంటూరుజిల్లా,సెల్: 8500067954.

**18.** ఆరువేలనియోగులు–ఆత్రేయస–చల్లాపల్లి నిహారిక–25–10–1987–8.20పి.యం–గుంటూరు–అనూరాధ–4వ పాదం–5.1"–బి.యస్.సి.,–ఐ.టి.డిపార్టుమెంట్–రూ. 3.60లక్షలు వార్షికంగా–**కా.వి:** ప్రభుత్వ ఉద్యోగి,**కాంటాక్టు:** సి.హెచ్. సీతారామస్వామి,5వలైన్,శ్రీనివాసరావు పేట,గుంటూరు,సెల్: 9700310784.

**19.** ఆరువేలనియోగులు–శాండిల్యస–ఆదిపూడి భార్గవి–16–2–1982–9.40ఏ.యం–బాపట్ల–మూలా–4వ పాదం–5.2"–బి.ఏ., టీచరు–రూ. 6వేలు–**కా.వి:** ప్రభుత్వ ఉద్యోగి,**కాంటాక్టు:** ఏ.హరినారాయణ,11–10–45,కాటకమ్మవారి వీధి,పేరాల,చీరాల,ప్రకాశంజిల్లా,సెల్: 9951929126.

**20.** ఆరువేలనియోగులు–లోహితస–గేదుచిత్రమల్లిక–17–4–1992–4ఏ.యం–గురజాల,చిత్తా–2వ పాదం,5.2"–బి.ఏ.,**కా.వి:** డిగ్రి,మంచిఉద్యోగం,**కాంటాక్టు:** జి.వి.కృష్ణయ్య,15–288/6,నియర్ నవోదయ కాలేజి,గురజాల,గుంటూరుజిల్లా,సెల్ :9440261453.

మిగతా ప్రక్క పేజీలో . . .

**శరీరం బాధకంటే,మనసు బాధ తీవ్రమైనది.**

# వధువులు

**21.** వైదికి-వెలనాడు-కౌండిన్యస-చల్లా బాలత్రిపురసుందరి-22-4-1988-11.30 ఏ.యం-గుంటూరు-అనూరాధ-4వ పాదం-5.1"-డ్రైవర్సీ-యం.యస్.సి.,యం.ఏ.,-ఆర్ట్ టీచర్-తెనాలి,రూ.18వేలు-**కావి:** మంచి ఉద్యోగస్థుడు, **కాంటాక్టు:** గురునాధరావు,ఇంటి.నెం.21-4-7,రామలింగేశ్వరరావుపేట,తెనాలి,సెల్: 9246026999.

**22.** వైదికి-వెలనాడు-కౌండిన్యస-ఓరుగంటి యశోధరూప మీనాక్షి-22-9-1993-8.22ఏ.యం-ఇంకొల్లు-జ్యేష్ఠ-3వ పాదం-యం.యస్.సి.మాథ్స్.,బి.ఇ.డి.యం.ఏ.,తెలుగు,విద్యావాలంటీర్-నెలకు రూ.10వేలు,**కా.వి:** ప్రభుత్వ ఉద్యోగి/ లెక్చరర్,**కాంటాక్టు:** ఓ సత్యనారాయణమూర్తి,పురోహిత్,ఆంధ్రాబ్యాంకు దగ్గర,ఇంకొల్లు,ప్రకాశంజిల్లా,సెల్: 9966530 817.

**23.** వైదికి-వెలనాడు-హరితస- వేమూరి సాయిశ్రీవాణి-18-4-1991-8.02పి.యం-నెల్లూరు-మృగశిర-1వ పాదం-5.2"-తెలుపు-బి.యస్.సి.,బి.ఇ.డి.,**-కా.వి:** సాఫ్టువేర్ ఇంజనీర్/బ్యాంకు,**కాంటాక్టు:** వి.బి.బాలసుబ్రహ్మణ్యం, ప్లాట్‌నెం.401,లక్ష్మీపల్లవి రెసిడెన్సీ,నవాబుపేట,నెల్లూరు,సెల్:9640093683.

**24.** వైదికి-వెలనాడు-కాశ్యపస-ఉండి శిరీష-23-8-1997-గుడివాడ-భరణి-5.3"-తెలుపు-బి.యస్.సి., ప్రైవేట్ స్కూలు టీచర్,నెలకు రూ.15వేలు,**కావి:** బాగా చదివి,శాశ్వత ఉద్యోగి,**కాంటాక్టు:** యు.శ్రీనివాసశాస్త్రి,రెడ్డి స్ట్రీట్,ఉండవల్లి,గుంటూరు జిల్లా,సెల్: 9985290979.

**25.** ఆరువేలనియోగులు-కౌండిన్యస-పరిమి మౌళిక-1-3-1999-రాత్రి.7గంllలకు-మఖా-చామనఛాయ-డిగ్రీ మొదటి సంవత్సరం-**కా.వి:** ఏదైనా ప్రభుత్వ/ప్రైవేట్ ఉద్యోగపేదైనా డిగ్రీ,మాశాఖవారే కావలెను. **కాంటాక్టు:** పి.యస్.ఆర్.కె.ఏ.అనిల్ కుమార్,మామిళ్లగూడెం,న్యూఏ.పి.జి.వి.బ్యాంకు దగ్గర,ఇం.నెం10-4-62,ఖమ్మం,సెల్: 8096403133.

**26.** వైదీకి-వెలనాడు-తాడేపల్లి శ్రీవల్లి-హరితస-3-7-1994-సాll4.15నిllలకు-నిజాం పట్నం-భరణి-1వ పాదం-తెలుపు-యం.యస్.సి.కంప్యూటర్స్,-5.0"**-కా.వి:** ఏదైనా పి.జి,స్థిరమైన ఉద్యోగం,మాశాఖవారే కావలెను, **కాంటాక్టు:** పి.శ్రీనివాస్,1-210-1.శివాలయం వీధి,నిజాంపట్నం,గుంటూరుజిల్లా,సెల్: 9849346912.

**27.** వైదికి-వెలనాడు-కౌండిణ్యస-లంక్.యల్.సాయిభారతి-10-1-1995-3.40పి.యం-ఒంగోలు-భరణి-1వ పాదం-యం.యస్.సి.,బి.ఇ.డి.,-5.3"**-కా.వి:** బ్యాంకు/ప్రభుత్వం/ సాఫ్టువేర్ ఉద్యోగి,5సంll వయసు తేడా,**కాంటాక్టు:** యల్.శ్రీమన్నారాయణ,ఇంనెం.7-27,రామాలయం వీధి,రామకూరు,ప్రకాశంజిల్లా,సెల్:9492275771.



**28.** వైదికి-వెలనాడు-ఓరుగంటి విమలాంజలి-17-7-1985-10.30ఏ.యం-పమిడిపాడు-డిగ్రి (ఓపన్‌యూనివర్శిటీ) 5.0"-టీచర్**-కా.వి:** మంచి ఉద్యోగస్థుడు,**కాంటాక్టు:** వేమూరి శ్రీనివాసరావు,పురోహిత్,బట్టు ఆంజనేయులు ఇంటిప్రక్కన, సత్రం బజారు,ఉప్పుగుండూరు,ప్రకాశంజిల్లా,సెల్: 9949435132/7893486598.(ద్వితాయ వివాహం,పిల్లలు లేరు).

**29.** వైదికి-వెలనాడు-బొడ్డుపల్లి శ్రీలక్ష్మి-3-5-1985-రాత్రి.12.30-చిలుకలూరిపేట-చిత్తా-4వ పాదం-5.1"-తెలుపు-బి.కామ్.,**-కా.వి:** మంచి ఉద్యోగం,**కాంటాక్టు:** బి.రమాదేవి,రామిరెడ్డిపేట,నరసరావుపేట,గుంటూరుజిల్లా,సెల్: 9502307170.

**30.** వైదికి-వెలనాడు-శాండిల్యస-జపని యన్.యల్.సౌందర్య-30-12-1992-11.10పి.యం-నరసరావుపేట-పూర్వాభద్రా- 2వ పాదం-5.4"-యం.బి.ఏ.,ఐ.పి.సిసి.,**కా.వి:** మంచి ఉద్యోగి,**కాంటాక్టు:** జె.హరిశంకరశాస్త్రి,26-29-59, 7/3,ఏ.టి.అగ్రహారం,గుంటూరు-4,సెల్:9395103407.

**31.** వైదికి-తెలగాణ్యులు-స్వతంత్రకపిస-చల్లా వి.యన్.యస్.లక్ష్మీప్రత్యూష-17-9-1993-రాత్రి.9.16,- గుంటూరు-హస్తా-4వ పాదం-5.4"-బి.కామ్.,కంప్యూటర్స్-ఎరుపు(లీగల్లీ డ్రైవర్సీ,పిల్లలు లేరు),**కా.వి:** సాఫ్టువేర్ ఇంజనీర్/ బ్యాంకు/ప్రభుత్వ ఉద్యోగి,5సంll వయసు తేడా,**కాంటాక్టు:** సిహెచ్.రామమోహనరావు,1-1354,మెయిన్‌బజార్, శ్రీలక్ష్మీనరసింహస్వామి గుడి దగ్గర,మంగళగిరి,గుంటూరుజిల్లా,సెల్:9963296751.

**జీవనకల తెలిన వ్యక్తి బాధకు గురికాడు.**

# యజ్ఞోపవీతం వివాహ బంధం

శివాలయం వీధి,మార్కాపురం,ప్రకాశంజిల్లా, సెల్:9966250595.

## వరులు

**1.వైదికి-తెలగాణ్యులు-హరితస-**శ్రిష్టి శీతారామరవికృష్ణ -5-9-1989-ఉద॥ 2.20 ని॥లకు-స్వాతి-1వ పాదం-బి.టెక్-ఆంధ్రాబ్యాంకు మేనేజరు-నెలకు రూ.50వేలు-**కా.వి:** బి.టెక్/బి.యస్.సి., /యం.బి.ఏ/ఏదైనా ప్రభుత్వ ఉద్యోగం/ బ్యాంకు ఉద్యోగి - **కాంటాక్టు:** శ్రిష్టి వెంకట సుబ్రహ్మణ్యశర్మ,త్రిపురాంతకం-పోస్టు,ప్రకాశంజిల్లా, సెల్: 9959578581/8333015096.. .(6-3)

**4.వైదికి-తెలగాణ్యులు-**వెంగల వెంకట సాయి కృష్ణ సందీప్-10-11-1990-శ్రీవత్సస-ఆశ్లేష-4వ పాదం-బి.టెక్- 5.8"-సాఫ్టవేర్ ఇంజనీర్-ఒరికల్ ప్రైవేట్ కంపెనీ-నెలకు రూ.70వేలు-**కా.వి:** సంప్రదాయం,బి.టెక్ చదివి ప్రొఫెసర్ ఉద్యో గం లేదా ఉద్యోగి. **కాంటాక్టు:** వి.శ్రీనివాస మూర్తి,ఇం.నె.1జ508,జానకిరామ్ పేట,గూడూరు-524101సెల్: 7989506898, 94733 54453.(6-5)

**5.ఆరువేల నియోగి-భారద్వాజస- (ద్వితీయ వివాహం,ఒక మగపిల్లవాడు కలదు)** -తాడువాయి శివశంకర్ -5-11- 1975-అనూరాధ-2వ పాదం-యం.ఏ.,బి.ఇ.డి.,- 5.6"-ఎయిడెడ్ స్కూలులో టీచర్-గుంటూరు-నెలకు రూ.45 వేలు-**కా.వి: .కాంటాక్టు:** శివప్రసాదరావు,రిటైర్డ్ టీచర్, ఇం.నె.1-408, పోలేరమ్మగుడి దగ్గర,పాతూరు,మాచర్ల,గుంటూరుజిల్లా,సెల్:9959585105/996328 9156.(6-4)

**6.ఆరువేలనియోగి-కణ్వస-**భాస్కర్ చిలకపాటి-26-3-1989-ఉద॥ 6.30ని॥లకు-ఒంగోలు,విశాఖ-3వ పాదం-యం.ఏ.,(సోషయాలజి)-5.6"-తెలుపు-మైనంపాడులో వి.ఆర్.ఏ-నెలకు.రూ.15వేలు-**కా.వి:** సాంప్రదాయ కుటుంబీకం- **కాంటాక్టు:** చలప్పాలెం-గ్రామం,మైనంపాడు-పోస్టు,సంతనూతలపాడు మండలం,ప్రకాశంజిల్లా,సెల్: 7893033787 (రామకృష్ణ).(6-3)

**7.వైదికి-తెలగాణ్యులు-హరితస-ఆలశ్యవివాహం-**కందర్ప శ్రీధర్-8-11-1975-ఉద॥ 8.15-పూర్వాభద్ర-2వ పాదం-బి.యల్.,5.3"-చామనచాయ-స్వయం ఉపాది-నెలకు రూ.10వేలు,**కా.వి:** 10వ/ఇంటర్/డిగ్రి,వయసు తేడా 10సం॥లు ఉనాంన ఫర్వాలేదు,**కాంటాక్టు:** కె.సూర్యభాస్కర్,ఇం.నెం.17-31-8,టీచర్స్ కాలని,లలితానగర్,రాజమండ్రి- 533105, సెల్: 73822 87199.(6-2)

**8.ఆరువేలనియోగి-పరాశరా-**మద్దాలి వంశీకృష్ణ-1-12-1986-నెల్లూరు-యం.టెక్-5.10"-అసిస్టెంట్ ప్రొఫెసర్-నెలకు రూ.40వేలు-**కా.వి:** మంచి కుటుంబం,ఆధ్యాత్మిక చింతన,కలుపుగోలుతనం కలిగిన,ఉద్యోగం చేసినా/చేయకపోయినా ఫర్వాలేదు, **కాంటాక్టు:** యం.రేవతి,కేరాఫ్ యం.వంశీకృష్ణ,303,సాహితీ అవెన్యూ,రైల్వేగేట్ రోడ్,వేదాయపాలెం,నెల్లూరు-524004,సెల్: 7097452344.(3-1)



**9.ఆరువేలనియోగి-**బురుగుబండ్ల హనుమత్ వెంకట శేషగిరిరావు-2-10-1983-ఉద॥ 9.46లకు-పుష్యమి-4వ పాదం-డిగ్రీ-5.7"-కంప్యూటర్ హార్డువేర్-నెలకు రూ.35వేలు,-స్వంత ఇల్లు భూములు కలవు,**కాంటాక్టు:** బి.వి.నరసింహా రావు,6-2-95.2వ లైన్,5వ క్రాస్ రోడ్డు,అరండల్‌పేట,నారాయణ స్కూలు ఎదురుగా,గుంటూరు,సెల్:9908356060, (6-1)

**10.వైదికి-కౌండిన్యస-**పర్యం చెంచు శ్రీధర్,16-6-1988-రేవతి-డిగ్రీ-5.8"-తెలుపు-పూజారి మరియు మెకానిక్-నెలకు రూ.25వేలు,**కా.వి:** 10వ తరగతి/ఇంటర్,తగిన సంబంధం,గృహిణి,**కాంటాక్టు:** పర్యం చెంచుమణి,సంతవేలూరు-పోస్టు, చిత్తూరుజిల్లా-517645,సెల్:9666523627.(6-1)

**11.ఆరువేల నియోగులు-కూతిమాసిస-**చీమలమర్రి కార్తీక్-30-9-1991-ఆరుద్ర-1వ పాదం-రాత్రి.10గం॥లకు-బి.టెక్.,యం.బి.ఏ.,-5.7"-తెలుపు-క్వాల్విన్‌క్లీయిన్,చెన్నైయ్‌లో స్టోరు మేనేజరు-వార్షికంగా రూ.6.50లక్షలు-**కా.వి:** ఏదైనా సాఫ్టవేర్/ఏదైనా ప్రైవేట్ ఉద్యోగం,హైదరాబాద్/చెన్నైయ్/బెంగుళూరులలో,**కాంటాక్టు:** సిహెచ్.సుబ్రనమణ్యం,ప్రభుత్వ టీచర్,5-57,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా,సెల్:9676181993/9177253282.(1)

**12.వైదికి-తెలగాణ్యం-భారద్వాజస-**డా॥ నేలబొట్ల ఫణి చంద్రశేఖర్-13-7-1983-మఘ-2వ పాదం-యం.యస్.సి., యం.ఫిల్., పి.హెచ్.డి.,5.4"-చామనఛాయ-టెక్నికల్ ఆఫీసర్-నెలకు.రూ.75వేలు,**కా.వి:** మంచి చదువు/మంచి ఉద్యోగం,**కాంటాక్టు:** యన్.వి.శర్మ,కేరాఫ్ యన్.వి.నటరాజ్,అసిస్టెంట్ లైబ్రరియన్,శ్రీసర్వోదయ కళాశాల,నెల్లూరు,సెల్:9502497252.(1)

మిగతా ప్రక్క పేజీలో . . .

**శాశ్వతంగా తీసుకునే నిర్ణయాలకి కొంత ఎక్కువ సమయం తీసుకొని ఆలోచించాలి.**

# యజ్ఞోపవీతం వివాహ బంధం

శివాలయం వీధి,మార్కాపురం,ప్రకాశంజిల్లా, సెల్: 9966250595.

## వధువులు

**1.ఆరువేలనియోగి-విశ్వామిత్రస**-వాశిరాజు సంతోషీ మనస్విని - 25-11-1994- ఆశ్లేష-బి. టెక్-5.6"-తెలుపు-సాఫ్టువేర్-**కా.వి:** మంచి కుటుంబం,25-28వయసు మధ్య,బి.టెక్,సాఫ్టువేర్ ఉద్యోగి-**కాంటాక్టు:** సెల్:09790980748. మి-8,ఇం.నెం. 94,2వ మెయిన్ రోడ్,నంగమల్లు,చెన్నైయ్-61.(6-6).

## వరులు-

**13.శ్రీవైష్ణవ-కౌండిన్యస**-కుమ్మరగుంట్ల సాయి నరశింహం-30-6-1988-పూర్వాషాఢ-4వ పాదం-బి.టెక్., 5.7"-చామనఛాయ-ఉద్యోగాన్వేషణ-సొంత ఇల్లు (గ్రౌండ్‌ఫ్లోర్ + ఒక అంతస్తుకలదు),6ఎకరముల భూమి కలదు,**కా.వి:** వైష్ణవ/బ్రాహ్మణ ఏశాఖయైనా,**కాంటాక్టు:** 15-77/1,న్యూమీర్జాలగూడ,మల్కాజిగిరి,మేడ్చల్‌జిల్లా,సెల్: 9440264679/6302802201. తండ్రి రిటైర్డ్ డిగ్రీ కాలేజి లెక్చరర్.(1)

**13.ప్రథమశాఖ-కౌండిన్యస-**పట్టస్వామివెంకటరమేష్ శ్యాం-9-12-1983-ఉ॥ 6.55-ఏలూరు-శ్రవణం-2వ పాదం-తెలుపు-5.8"-బి.కామ్ కంప్యూటర్.యం.బి.ఏ.,ప్రైవేట్ ఉద్యోగి నెలకు రూ. 20వేలు-**కా.వి:** చదువుకున్నా/చదువుకోకపోయినా ఫర్వాలేదు,ఉద్యోగం చేసినా చేయకపోయినా ఫర్వాలేదు,అన్ని ఉపశాఖలూ ఆమోదమే.**కాంటాక్టు:** పి.వి.యల్.పరసింహారావు,యస్.బి.ఐ.రిటైర్డ్,ఇం.నెం. 2-105,నియర్ పంచాయితీ ఆఫీసు,సత్రంపాడు ఏలూరు, సెల్: 9959509856.

**14.**వైదికి-వెలనాడు-కాశ్యపస-వారణాశి నాగపవన్ హేమంత్-5-10-1988-ఉ॥ 9-10మధ్య,చిలుకలూరిపేట, పుష్యమి-4వ పాదం,ఎరుపు-5.7",బి.కామ,బి.ఇ.డి.,యం.ఏ., ఇంగ్లీషు,ప్రభుత్వ సోషలన టీచరు,నెలకు రూ. 40వేలు, **కావి:** ఉద్యోగం చేయనవసరం లేదు.ఒంగోలు,విజయవాడ,గుంటూరు జిల్లాలో చదివి ఏదైనా డిగ్రి,మాశాఖలూ,ఉప శాఖలూ ఆమోదమే,**కాంటాక్టు:** వివెంకట సుబ్రహ్మణ్యం,5-309/2,ఆర్.టి.సి.కాలని,చిలుకలూరిపేట,గుంటూరుజిల్లా, సెల్: 8143133959.

**15.**వైదికి-వెలనాడు-శ్రీవత్సస-కూచిబొట్ల రమేష్-22-6-1987-ఉ॥ 11.10లకు-తెనాలి-భరణి-3వ పాదం-తెలుపు-5.9"-యం.యస.సి.(క్రెమిస్ట్రీ),లెక్చరరు,శ్రీచైతన్యకాలేజి,సం॥కి రూ.లక్షా 80వేలు,**కా.వి:** ఏదైనా డిగ్రి,అన్ని శాఖలూ ఆమోదమే,**కాంటాక్టు:** కె.కుటుంబశాస్త్రి,21-9-12,భాగవతులవారి వీధి,రామలింగేశ్వరపేట,తెనాలి,గుంటూరు జిల్లా ,సెల్:9247647212.

**16.**వైదికి-వెలనాడు-భారద్వాజస-మేడిచర్ల పవన్ భరద్వాజ-12-3-1990-ఉ॥ 8.0గం॥లకు బంటుమిల్లి-ఉత్తర 2వ పాదం-ఎరుపు-5.7"-యం.యస్.సి.ఎలక్ట్రానిక్ సీనియర్ ఇంజనీర్,నెలకు రూ. 25వేలు,**కా.వి:** మాశాఖలలో ఉపశాఖలలో ఆమోదమే,**కాంటాక్టు:** యం.కృన్ణమోహన్,ఇం.నెం. 2-4-125/44,/ఏ,మల్లికార్జుననగర్,ఉప్పల్, హైదరాబాద్-సెల్:9912370213/9951038150.

**17.**వైదికి-వెలనాడు-కౌండిన్యస-కూడవర్తి మురళి-24-1-1986-ఉ॥ 7.20ని॥లకు-గుంటూరు-ఆరుద్ర-4వ పాదం,చామనఛాయ-5.8"-10వ తరగతి,పురోహితం,నెలకు రూ. 20వేలు,**కా.వి:** 10వ తరగతి,అన్ని శాఖలూ ఆమోదమే **కాంటాక్టు:** కె.కన్నారావు,కేరాఫ్ యం.యస్.ఆర్.ఆంజనేయులు,6-31-14,డొంకరోడ్,8/4,అరండల్‌పేట,గుంటూరు,సెల్ 7075005804.9492487198,8330969642.

**18.**మధ్వ -కాశ్యపస-గోవిందు వేంకట సుబ్రహ్మణ్య విజయానంద్-24-11-1984-రాత్రి.6.30-చిలుకలూరిపేట-జ్యేష్ఠ- 4వ పాదం-తెలుపు-5.5"-బి.ఏ.క్లర్క్ ప్రైవేట్ కంపెని,నెలకు రూ. 12వేలు,**కా.వి:** బేసిక్‌చదువు సాంప్రదాయ కుటుంబం, అన్నిశాఖలూ ఆమోదమే,**కాంటాక్టు:** జి.వి.శేషగిరిరావు,133-7-17/37,హిమానినగర్, నగరల్,అమరావతి రోడ్,గుంటూరు,సెల్: 9394152354,0863-2239603.

**అసలు పోరడకుండా ఉండడం కంటే,పోరాడి ఓడిపోవడమే మేలు.**

# ఉచిత వివాహ సమాచార కేంద్రం

శ్రీఏ.సుదర్శనరావు, బి-13,యఫ్-2,కేంద్రీయ విహార్, మియాపూర్,
హైదరాబాద్-500049, సెల్:9963203924,040-23046192.

## వధువులు వధువులు

**1.ఆరువేల నియోగి-శ్రీవత్సస**-ముల్పూరి కల్యాణ సుజన- 9-8-1987-సాయ॥4.40ని॥లకు-శ్రవణం-4పా 5.4"- హైదరాబాద్-బి.టెక్ యం.యస్.,యు.యస్.ఏ-బిజినెస్ యలాలసిస్ట్.,**అమెరికా-కా.వి:**- అమ్మాయి చదువుకు సమాన మైన చదువు,ఉద్యోగం అమెరికాలో ఉన్న వారికి ప్రాధాన్యం- ,**కాంటాక్టు:** తండ్రి - యల్.సుబ్రహ్మణ్యం, హైదరాబాద్- సెల్:9908508998.

**2.వైదికి-వెలనాడు-కౌండిన్యస**-వారణాసి అలేఖ్య-23-12-93- రాత్రి.28-హైదరాబాద్-బి.టెక్-హెచ్.సి.ల్,హైదరాబాద్- **కాంటాక్టు:** తండ్రి: విఠల్సత్యనారాయణ,హైదరాబాద్,సెల్: 9391145825.

**3.ఆరువేలనియోగులు-హరితస**-బి.స్వాతిరత్న-23-8-1993-ఉదు॥11.03-తెనాలి-బి.టెక్.,ఇసిఇ,**కాంటాక్టు:** తండ్రి బి.వి. గిరి కుమార్, గుంటూరు-6,సెల్:7842548951.

**4.ఆరువేలనియోగులు-హరితస**-అన్నలూరి నీలిమ-6-8-1995-అనూరాధ-5.2"-చామనఛాయ-బి.టెక్.,-ఇ.ఇ.ఇ.- ఐ.బి.యం. బెంగుళూరు- **కా.వి:**సాఫ్టవేర్,గవర్నమెంటు/బ్యాంకు బి.టెక్పై చదువు,**కాంటాక్టు:** దశరథరామమూర్తి,జెర్రిపల్లి రాపూరం, సెల్:97053 28182.

**5.కీర్తి-వార్ధులస-ద్వితీయ వివాహం**-సాఫ్టవేర్-5.4"-26-2-1987- నెలకు రూ.50వేలు- తెలుపు- **కా.వి:**- వెల్ సెటిల్డ్,మొదటి/ద్వితీయ వివాహం చేసుకొనేవారైనా-**కాంటాక్టు:** 9397925375.

**6.పల్లేర్ల ఋచిక శరణ్య-శ్రీవత్సస-ఉత్తరాభాద్రా**-7-6-1991-5.9"-తెలుపు-యం.బి.బి.యస్-యన్.ఆర్.ఐ.గుంటూరు,**కా.వి:** పి.వి.రాజగోపాల్,యస్.బి.ఐలోఉద్యోగం,తల్లి: ఉషారాణి,కెనరాబ్యాంకులో ఉద్యోగం,**కాంటాక్టు:** 9949663613/9440822502.

**7.వారణాశి అలేఖ్య-కౌండిణ్యస-అశ్వని**-23-12-1993-మధ్యా॥ 1.28-హైదరాబాద్-5.6"-తెలుపు,బి.టెక్-హెచ్.సి.యల్, హైదరాబాద్లో ఉద్యోగం-**కా.వి: కాంటాక్టు:** 9391145825.

**8.ఆరువేలనియోగులు-హరితస-బి.స్వాతిరత్న**-23-8-1993-ఉదు॥ 11.03-తెనాలి- 5.3"- విశాఖ-1వ పాదం,బి.టెక్(ఇ.ఇ.ఇ),**కాంటాక్టు:** బి.వి.గిరికుమార్,కృష్ణనగర్,2వ వీధి,గుంటూరు-6,సెల్:7842548951.

**9.వాదులస-అన్నపూర్ణ-1986**-ఇంటర్-5.5"-**కాంటాక్టు:** పతంగి ఆదినారాయణ,సెల్: 7702578187.

## వరులు వరులు

**1.వైదీకి- ములకనాడు - కౌండిన్యస** - సాధు రాఘవేంద్ర- 8-6-1983- రేవతి-4పా॥-5.6"-యం.బి.ఏ.,-హెచ్.ఆర్- మౌరిటెక్-వార్షి కంగా రూ.8లక్షల **కా.వి:**-శాఖాబేధం లేదు. అందం,డిగ్రిపైన **కాంటాక్టు:**తండ్రి సుబ్రహ్మణ్యం,హైదరా బాద్,సెల్: 9247284632.

**2.ఆరువేల నియోగి-కాశ్యప**-సీతంరాజు వేణుగోపాల్ -10- 4-1980-ఉదు॥10.05ని॥- విజయవాడ- 5.6"- మృగశిర-3,పా॥ -యం.కామ్.,యకనెట్స్ మేనేజరు,వార్షికంగా రూ. 6లక్షలు-**కా.వి:**-శాఖాభేదం లేదు,డిగ్రి,అందంగల అమ్మాయి , **కాంటాక్టు:**తండ్రి: యస్.ఆర్.యస్.ప్రసాద్, సికింద్రా బాద్,సెల్:9968306932/040-48518751.

**3.ఆరువేల నియోగి-కాశ్యపస**-సీతంరాజు జయమణి కుమార్-29-12-1998-ఉదు॥.10.40-విజయవాడ-యమ్.బి.ఏ.,బి.కామ్.,రెసిడెంట్ మేనేజరు తర్ఫో ఇంజనీరింగ్ సర్వీసువార్షికంగా రూ.24లక్షలు **కా.వి:**-తెలుపలేదు-**కాంటాక్టు:** యస్.ఆర్. యస్.ప్రసాదు,సికింద్రాబాద్, సెల్:996830 6932/040-48518751.

**4.ఆరువేలనియోగులు-కాశ్యపస**- సీతంరాజు సుధాకర్- 14-10-1986-ఉదు॥ 6.58ని॥లకు,శతభిషం-2పా॥ -5.4"-బి.టెక్., -పి.జి-సీనియర్ ఇంజనీరు వార్షికంగా రూ. 8లక్షలు, **కా.వి:**- డిగ్రి,శాఖాభేదం లేదు.అమ్మాయి అందంగా ఉండాలి. **కాంటాక్టు:** తండ్రి- యస్. ఆర్.యస్.ప్రసాదు,సికింద్రా బాద్,సెల్:9908306932/040-4818751.

**5.ఆరువేల నియోగి-భరద్వాజస**-అనంతరాజ్ జయ వర్ధన్-18-8-1986-ఉదు॥ 8.25-జగదేవి (పామూరు వద్ద)-ఉత్తరాషాడ- 5.11"-యం.సి.ఏ,న్యూస్ రీడర్, యల్.ఐ.సి. ఏజెంట్,నెల్లూరు- **కా.వి:**- గృహిణి, శాఖాభేదం లేదు,డిగ్రి,- **కాంటాక్టు:** తండ్రి-మాలకొండేశ్వరరావు, నెల్లూరు, సెల్:9491452599.

**6.వైదీకి-వెలనాడు-కాశ్యపస**- వారణాశి రాహుల్ కృష్ణ- 20-8-1992-రాత్రి.9.50ని॥-5.10"-కృత్తిక-1పా॥- యమ్.ఫార్మశి- అరవిందో రీసెర్చి అసోసియేట్,హైదరాబాద్, నెలకు.రూ.25వేలు-**కా.వి:**-ఫార్మశి/డిగ్రి,శాఖ బేధం లేదు **కాంటాక్టు:** వి.యస్.బాలాజి, ఒంగోలు, సెల్:9441269175/08592-256895.

**మిగతా ప్రక్క పేజీలో . . .**

# ఉచిత వివాహ సమాచార కేంద్రం

శ్రీ ఏ.సుదర్శనరావు,బి-13,యఫ్-2,కేంద్రీయ విహార్,మియాపూర్,
హైదరాబాద్-500049, సెల్:9963203924,040-23046192.

## వరులు వరులు

**7.**ద్రావిడ-కౌండిన్యస-అయిలా సోమయాజుల శ్రీకాంత్- 25-10-1987-విజయనగరం-5.6"-సాఫ్టువేర్ ఇంజనీర్ - వార్షికంగా. రూ. 9లక్షలు,హైదరాబాద్- **కా.వి:**- శాఖాభేధ: లేదు,ఉద్యోగిని,అందం ఉండాలి.,**కాంటాక్టు:**తండ్రి: రామ మూర్తి ,హైదరాబాద్, సెల్: 995900634/8977953313.

**8.వైదీకి-వెలనాడు-శ్రీవత్సస-**పిల్లుట్ల సతీష్ కుమార్- 5.10"- బి.టెక్,యం.బి.ఏ.- ప్రవేట్ ఉద్యోగం- నెలకు. రూ.35వేలు, **కా.వి:**- డిగ్రి, అందమైన,శాఖాబేధం లేదు **కాంటాక్టు:** రామకృష్ణరావు,హైదరాబాద్,సెల్:9703140045.

9.**ఆరువేల నియోగి-భారద్వాజస**-వుండవల్లి వేణుమాధవ్- 4-10-1988- రాత్రి. 11.50ని॥-గుంటూరు-పుబ్బా- 3పా॥- 5.11"- బి.టెక్.,మెకానికల్-ఇన్ఫోసిస్-సాఫ్టువేర్,75కె నెలకు,**కా.వి:**- శాఖాబేధం లేదు, యం.సి.ఏ./యం.బి. ఏ., **కాంటాక్టు:**తండ్రి: వి.వి.యన్.ప్రసాదు, ఉండవల్లి, సెల్:9949364203/08645-272312.

**10.ఆరువేల నియోగి- కౌండిన్యస-** పొత్తూరి వెంకట శ్రీరామ్-20-10-1988-ఉద॥ 4.30ని॥-గుంటూరు- శ్రవణా- 4పా॥- 5.11"- బి.టెక్-(సి.యస్.సి)-సాఫ్టువేర్- అమెరికా-నెలకు.75వేలు, **కా.వి:**- బి.టెక్/యం.బి.ఏ., వీ.సా కలిగిన అమ్మాయి, **కాంటాక్టు:**తండ్రి: పూర్ణచంద్ర రావు, గుంటూరు,సెల్: 9849668985/0863-2253678.

**11.ఆరువేల నియోగి-కౌండిన్యస**-పంగులూరి చంద్రశేఖర్-27-12-1981-రాత్రి.10.15ని॥-ఏలూరు-పూర్వాషాడ-4పా॥- 5.11"- అందం-బి.టెక్-మేనేజర్ ప్రవేట్ కంపెని-నెలకు రు.40వేలు-**కా.వి:**-డిగ్రి,శాఖా బేధం లేదు,అందమైన అమ్మాయి, **కాంటాక్టు:** శేషగిరి రావు,హైదరాబాద్,సెల్:9848334399.

**12.వైదికి-వెలనాడు-హరితస-**వేంపాటి వంశీకృష్ణన్-23-7-1991-రాత్రి.3.42గం॥లకు-జ్యేష్ఠ-4- అందం-హైదరాబాద్- యం.టెక్ -సాఫ్టువేర్-కెనరాబ్యాంకు ఆఫీసరు-**కాంటాక్టు:** వేంపాటి ఫణిరాజు-8-6-210/2/2,సాయికృష్ణ కాలని,ఓల్డు బోయనపల్లి, సికిందరాబాద్,సెల్:9441462449.

**13.వైదికి-వెలనాడు-**కౌసికస-కప్పగంతుల రవికుమార్-7-11-1987-ఉద॥7.05-మృగశిర-4--5.7"-యం.సి.ఏ-సీనియర్ ఇంజ నీర్- కాంటాక్టు:-జె.పి.నగర్-హైదరాబాద్,హైదరాబాద్-500049,సెల్: 9885558187,9703448196.

**14.వైదికి-వెలనాడు-హరితస-**దేవళ్ళ.వి.చంద్రశేఖర్-29-11-1987-రాత్రి॥ 2.37-పూర్వాభద్రా-3-ఇంటర్- ఐ.టి.ఐ.- గవర్నమెంటు ఉద్యోగి, చెన్నెయ్-జీతం 20కె.,**కాంటాక్టు:** తండ్రి: వి.వలువన్,బిగ్ కాంచీపురం-631502,సెల్: 09944871889/ 09443233938.

**15.**కాశ్యపస-పతంగి **ఆదినారాయణ-2-4-1961-**డ్రైవర్సీ-ఒక **కుమారై-28**సం॥-కొడుకు-**27**సం॥లు **ఉన్నారు,**సొంత ఇల్లు, గుంటూరు **కా.వి:**-ద్వితీయ వివాహం-శాఖాబేధం లేదు-పిల్లలు లేనివారు కావలెను, **కాంటాక్టు:** పతంగి ఆదినారాయణ, గుంటూరు- సెల్: 9397925375/7707578187.

**16.మండపాటి నాగవంశీకృష్ణ-అనూరాధ-**బి.యస్.సి.,-కంప్యూటర్ క్యాషియర్-సి.యం.ఆర్,గుంటూరు-నెలకు రూ. 15వేలు, 5.10"-ఛామనఛాయ-200గజాల ఇంటిస్థలం తెనాలి ఐతానగర్‌లో కలదు,**కాంటాక్టు:** 26-34-15/1ఏ, గుంటూరు,సెల్: 9502889221.

**17.ఆరువేల నియోగి-భరద్వాజస-**ఆత్రేయపు యస్.యం.యన్.ఆదిత్య-6-3-1992-నిజామాబాద్,రాత్రి॥ 8.55లకు-ఉత్తరాభాద్ర-4వ పాదం-యం.బి.ఏ.,6.2"-టెక్ మహేంద్రలో ఉద్యోగం-వార్షికంగా రూ. 6లక్షలు,**కాంటాక్టు:** 9963711357/ 9908405089.

**18.ఆరువేలనియోగి-**గౌతమస-దేశరాజు మెహర్‌ప్రకాష్-11-11-1983-రాజమండ్రి,ఉద॥ 8.15-చిత్తా-4వ పాదం- తులారాశి-బి.కామ్.,యం.బి.ఏ.,(ఫైనాన్స్),5.11",ఢిల్లీలో సాఫ్టువేర్ ఇంజనీర్,ఢిల్లీలో,హైదరాబాద్‌లో స్వంత ఇల్లు కలదు, **కాంటాక్టు:** 9100939644/7780555482.

**19.ఆరువేలనియోగులు-భరద్వాజస-**కంభమెట్టు తులసీరామ్-21-1-1990-మధ్యాహ్నం.12.20,భీమడోలు, ప.గో.జిల్లా-

మిగతా ప్రక్క పేజీలో . . .

23వ పేజీ తరువాయి . ....

విశాఖ-4వ పాదం-5. 6"-ఎమ్మెస్సీ.,కంప్యూటర్స్,కేఫ్ జెమిని,షికాగో,యు.స్‌లో ఉద్యోగం,వార్షికంగా 72వేల డాలర్లు,**కా.వి:** ఆరువేలనియోగులు,5. 2"-5. 4" ఎత్తు ఉండాలి.బి.టెక్/ఆపైన,అబ్బాయి అమెరికాలోనే స్థిరపడతాడు,**కాంటాక్టు:** 8096999302/ 9440157434.

**20.** కణ్వస-**తుర్లపాటి వెంకట జగన్‌మోహన్**-12-4-1984-ఉత్తర,ఫాల్గుణ-4వ పాదం-సూరత్-కన్యారాశి,మధ్యాహ్నం. 4. 30-ఆదివారం-సాఫ్టువేర్ ఇంజనీర్-వార్షికంగా రూ. 10లక్షలు,**కాంటాక్టు:** 8121629695/9502045722.

**21.** **వైదికి-వెలనాడు-హరితస-**వంగవీటి వేణు-(గుడ్డివాడు)-27-2-1980-రాత్రి. 6. 20-పుష్యమి-కర్కాటక రాశి-మాస్టర్ ఇన్ వెస్టర్న్ మ్యూజిక్-టీచర్:రిహాబిటేషన్ డిపార్టుమెంటు-అరిజోనా స్టేట్-6"-చామనఛాయ,స్వస్థలం: విజయవాడ,గత 15సం॥లగా యు.యస్.ఏలో పనిచేస్తున్నాడు,తన పని తానే స్వయంగా చేసుకోగలడు,గ్రీన్‌కార్డు హోల్డర్,**కాంటాక్టు:** **9820160298.**

**బ్రాహ్మణ వధూవరుల పరిచయవేదికల వారికి విజ్ఞప్తి :-** మీకు సంబంధించిన వివాహ పరిచయవేదికల వివరాలు మీ లెటర్‌ప్యాడ్ లేదా కరపత్రంను మాకు పంపితే చాలు "యజ్ఞోపవీతం" పత్రికలో ఉచితంగా ప్రచురిస్తాం. ఈ సదవకాశాన్ని వినియోగించుకోగలరు.. -మేనేజరు.

అంతేకాదు. యజ్ఞోపవీతంలో మీ మ్యాట్రిమోనియల్ సంస్థ పేరుతో "యజ్ఞోపవీతం" పత్రికలో ప్రచురించుటకు అవకాశం కలదు. కాబట్టి తెలంగాణ,ఆంధ్రాలోని బ్రాహ్మణ మ్యాట్రిమోనియల్ నిర్వాహకులు మా కార్యాలయాన్ని సంప్రదించగలరు. -మేనేజరు.

**ఈకూపన్ పంపుతూ మీ అబ్బాయి లేదా అమ్మాయి వివరాలు మాత్రమే ప్రచురించుటకు రూ.100/- (నెలకు)ఫోటోతో అయితే రూ.200/- పంపితే ప్రచురిస్తాము.వరుసగా 6నెలలకు రూ.500/-, ఫోటోతో 6నెలలకు రూ.1000/- చెల్లించాలి.**

ఇంటిపేరుతోసహాపూర్తిపేరు:......................................................................................................

పుట్టిన తేదీ:.........................

నెల:.............................సంవత్సరం:.................................

శాఖ.................................. గోత్రం:.............................

నక్షత్రం:...................................

చదువు:.......................................

ఎత్తు:...................................రంగు:............................

ఉద్యోగ వివరాలు:.......................................................జీతం వివరాలు (నెలకు)రూ..................

కావలసిన వధువు/వరునికి ఉండాల్సిన లక్షణాలు:..........................................................................

......................................................................................................................................

పూర్తి చిరునామా:: -.............................................................................................................

......................................................................................................................................

ఫోన్:...............................సెల్:..................................

సంబంధిత వ్యక్తి సంతకం

# ఉపనిషత్కథలు: ఎవరు గొప్ప?



మనిషి ఒంటరిగా ఉన్న చోట ఏ వివాదమూ రాదు.నలుగురు ఒకే చోట ఉన్నారంటే తప్పకుండా ఒకళ్ళతో ఒకళ్ళు వాదించుకోకుండా ఉండరు. అడవిలో ఒకచోట పుట్టిన అగ్ని అడవి మొత్తాన్ని కాల్చేస్తుంది. దానికి ఎవరూ బాధ్యులు కాదు. అడవిలో ఉన్నచెట్లు ఒకదానితో ఒకటి రాజుకుని నిప్పు పుట్టి అడవంతా వ్యాపించడం వల్ల అడవి మొత్తం నాశనం అవుతోంది.

ఈ రోజుల్లో కుటుంబాల్లోను, దేశాలమధ్య జరుగుతున్న వివాదాలకి కూడా కారణం ఇదే. కుటుంబంలో ఉన్న ప్రతి ఒక్కళ్ళు **"ఈ కుటుంబం నా వల్లే నడుస్తోంది. నేను లేకపోతే ఈ కుటుంబం ఏమైపోతుందో"** అనుకుంటూ

కుటుంబంలో ఉన్న ప్రతి ఒక్కరు తన మాటే వినాలని, తన చెప్పుచేతల్లోనే ఉండాలని, తననే గౌరవించాలని అనుకుంటూ ఉంటారు. కాని, అందరి స్వభావం ఒకేలా ఉండదు. అందరూ ఒకేలా ఉండాలని అనుకోవడం పొరపాటు. అలా అనుకోవడం వల్లే గొడవలు మొదలవుతాయి.

ఇటువంటి పరిస్థితి ఇప్పుడు ప్రతి ఇంటిలోను, సంస్థలోను కూడా కనిపిస్తోంది. మనిషికి ఎప్పటి వరకూ అహంకారం నశించదో, స్వార్థం సమూలంగా నాశనమవదో అంతవరకు ఈ వాదులాటలు నడుస్తూనే ఉంటాయి. దేనిలోను నా ప్రమేయం లేదు. నేను సమాజ కళ్యాణానికి ఒక సాధనం మాత్రమే. అంతటినీ నడిపించే భగవంతుడు ఒకడు ఉన్నాడు అని ఆలోచించ గలిగితే అశాంతి అనేది ఉండనే ఉండదు.

వయస్సులో పెద్దవాణ్ణి జ్యేష్ఠుడనీ, సద్గుణాల్లో మొదటి వాణ్ణి శ్రేష్ఠుడనీ అంటారు. ఈ రెండూ ఒకడిలోనే ఉండవచ్చు కూడా. శరీరంలో ఉండే ఇంద్రియాలన్నింటిలో ప్రాణమే జ్యేష్ఠం, శ్రేష్ఠం. ఎక్కువ సంపద ఉండి, రక్షణ కలిగి ఉన్న గొప్పవాణ్ణి తెలుసుకున్నవాడు తనవాళ్ళల్లో గొప్పవాడౌతాడు.

ప్రతిష్ఠ లేదా ఆశ్రయం గురించి తెలుసుకున్నవాడు ఈ లోకంలోను, పరలోకంలోను కూడా ఆశ్రయం కలవాడు అవుతాడు. కంటితో నేల సమానంగా ఉందో ఎగుడుదిగుడుగా ఉందో తెలుసుకుని ఆశ్రయాన్ని పొంది స్థిరంగా ఉండగలుగుతున్నాడు కనుక కంటికే ఎక్కువ ప్రతిష్ఠ ఉంది.

సంపదని గురించి తెలుసుకున్న మనిషి, దైవానికి సంబంధించిన భోగాలని పొందుతాడు. వేదాల్ని, వేదార్థాల్ని తెలుసుకుని కర్మానుష్ఠానం చేసి దానిద్వారా భోగాల్ని పొందుతున్నాడు కనుక వీటన్నిటికీ కారణమైన చెవే గొప్పది. అదే విధంగా ఆశ్రయాన్ని గురించి తెలుసుకున్నవాడు ఇతరులకి ఆశ్రయంగా ఉంటాడు. ఇంద్రియాల ద్వారా సంపాదించే విషయాలన్నింటికి మనస్సే ఆశ్రయం కనుక మనస్సే గొప్పది.

ఒకసారి ప్రాణం, కన్ను, చెవి మొదలైన ఇంద్రియాలు నేను గొప్ప, నేను గొప్ప అని వాదించుకోవడం మొదలుపెట్టాయి. వాళ్ళ మధ్య జరుగుతున్న గొడవ పెరిగి పెద్దదైంది.

చెవి వచ్చి నేనే అందరిలోకి గొప్పదాన్ని అంటుంది. ఇంతలో నోరు వచ్చి నువ్వేం గొప్ప మాట్లాడకుండా ఉండు. అందర్లో నేనే గొప్ప అంటోంది. కళ్ళు ఉరుముతూ వచ్చి, నువ్వేమీ గొప్పకాదు, నేన గొప్ప అన్నాయి. మొత్తం ఇంద్రియాలన్నీ గొడవ పెట్టుకున్నాయి. కాని, విషయం మాత్రం తేలట్లేదు. కుటుంబంలో వివాదం రాకూడదు కాని, వచ్చిందంటే మాత్రం అంత తేలిగ్గా వదలదు. ఇంద్రియాలన్నీ ఒక కుటుంబం వంటివే . అన్నీ కలిసి ప్రజాపతి దగ్గరికి వెళ్ళాయి. **"ప్రజాపతీ! మాలో ఎవరు గొప్ప అనే విషయాన్ని తేల్చుకోలేక పోతున్నాం మాలో ఎవరు గొప్పో నువ్వు తేల్చి చెప్పు, నీ తీర్పుని మేమందరం అంగీకరిస్తాం"** అన్నాయి.

నిజానికి ఇంద్రియాలు పోట్లాడుకోవలసిన పని లేదు. పరమేశ్వరుడు, ఇంద్రియానికి దేని వని దానికి విడివిడిగా కేటాయించాడు. దేనిపని అది చేసుకుంటే చాలు అసలు గొడవే ఉండదు. అయినా అవి ఊరుకోకుండా వాదులాటకి దిగాయి. ప్రజాపతి వాటికి తీర్పు ఇలా ఇచ్చాడు. మీలో ఎవరు శరీరాన్ని విడిచి బయటకు వెళ్ళిపోతే శరీరం తేజస్సు తగ్గి, శరీరం యొక్క పనులన్నీ ఆగిపోతాయో అదే మీ అందరిలోకి గొప్పది! అన్నాడు.

అప్పటి వరకు నేను గొప్ప అనుకున్న ఇంద్రియాలకి అది తేల్చుకునే సమయం వచ్చింది. మొదట వాక్కు శరీరాన్ని

మిగతా ప్రక్క పేజీలో . ..

**పొగిడేవాళ్ళంతా దుర్మార్గ శత్రువులెవరూ ఉండరు.**

**25వ పేజీ తరువాయి. ..**



విడిచి వెళ్ళిపోయింది. ఒక సంవత్సర కాలం బయట ఉండి తరువాత తిరిగి వచ్చింది. మిగిలిన ఇంద్రియాలు తను లేనప్పుడు బాధపడి ఉంటాయి. కనుక తను రాగానే పరుగున వచ్చి పలకరిస్తాయని అనుకుంది. ఒక్కటీ వచ్చి పలకరించలేదు. తనే వెళ్ళి అందర్నీ అడిగింది. నేను లేనప్పుడు ఎలా ఉన్నారు మీరు? అని.

ఇంద్రియాలు **"మూగవాడు మాట రాకపోయినా ఊపిరి పీలుస్తూ వదులుతూ, కళ్ళతో చేస్తూ చెవులతో వింటూ, మనస్సుతో ఆలోచిస్తూ ఇతర పనులన్నీ చేసుకుంటూ అందరం జీవించే ఉన్నాం. నువ్వు లేకపోయినా మాకు ఏ ఇబ్బందీ కలగలేదు అన్నాయి.** తను గొప్ప కాదని తెలిపోయాక అది శరీరంలోకి వెళ్ళిపోయింది.

తరువాత కన్ను శరీరం నుంచి బయటకు వెళ్ళింది. ఒక ఏడాది తరువాత తిరిగి వచ్చి **" నేను లేనప్పుడు మీరు ఎలా జీవించారు?"** అని అడిగింది. మిగిలిన ఇంద్రియాలు **"కళ్ళు లేక చూడలేక పోయినా ఊపిరి పీలుస్తూ వదులుతూ, నోటితో మాట్లాడుతూ, చెవులతో వింటూ మనస్సుతో ఆలోచిస్తూ బ్రతికేశాం "** అన్నాయి. తను కూడా గొప్ప కాదని తెలుసుకుని కన్ను శరీరంలోకి చేరిపోయింది.

తరువాత చెవి శరీరం నుంచి బయటకి వెళ్ళిపోయింది. ఏడాది దాటాక తిరిగి వచ్చి అడిగింది నేను లేనప్పుడు ఎలా ఉన్నారు? అని. మిగిలిన ఇంద్రియాలు **"చెవిటివాడు వినలేకపోయినా ఊపిరి పీలుస్తూ వదులుతూ, కళ్ళతో చూస్తూ, నోటితో మాట్లాడుతూ, మనస్సుతో ఆలోచిస్తూ బ్రతికేశాం"** అన్నాయి. తను కూడా గొప్ప కాదని అనుకుని చెవి శరీరంలోకి చేరిపోయింది.

తరువాత మనస్సు శరీరం నుంచి వెళ్ళిపోయింది. ఒక సంవత్సరం గడిచాక తిరిగి వచ్చి మిగిలిన ఇంద్రియాల్ని అడిగింది **" నేను బయటకి వెళ్ళిపోయాక ఎలా బ్రతికారు?"** అని. మిగిలిన ఇంద్రియాలు **" మనస్సు లేని చంటిపిల్లలు ఊపిరి పీలుస్తూ వదులుతూ. నోటితో మాట్లాడుతూ, చెవులతో వింటూ, కళ్ళతో చూస్తూ బ్రతికినట్టే. మేమూ బ్రతికా"** అన్నాయి. తను గొప్ప కాదనుకుని మనస్సు శరీరంలోకి వెళ్ళిపోయింది.

ఆ తరువాత ముఖ్య ప్రాణం వెళ్ళిపోవ దానికి సిద్ధపడింది. మంచి జాతికి చెందిన గుర్రాన్ని పరీక్షించడానికి కొరడాతో కొట్టగానే కాళ్ళకు కట్టిక తాళ్ళతో సహ కట్టు కొయ్యల్ని కూడా పెకిలించుకుని వెళ్ళిపోయినట్టు. ప్రాణం వెళ్ళిపోవడానికి సిద్ధమవగానే ఇంద్రియాలన్నీ తమ చైతన్యాన్ని పోగొట్టుకుంటాయి. శరీరం చైతన్యం నశించి శవమై పోయింది . ఏ ఇతర ఇంద్రియాలు కూడా పనిచెయ్యలేక పోయాయి. ఇంద్రియాలన్నింటికి అసలు విషయం అర్థమై పోయింది. అన్నీ కలిసి ప్రాణాన్ని **" ప్రాణమా! నువ్వే మాకు యజమానివి. నువ్వే మా అందరికంటే గొప్పవాడివి. అందుకు మేమందరం అంగీకరిస్తున్నాం. నువ్వు శరీరం నుంచి వెళ్ళిపోవద్దు"** అన్నాయి.

వాక్కు ముఖ్య ప్రాణంతో **" ప్రాణమా! నువ్వే గొప్ప. నేను మాట్లాడడానికి కలిగిన ఈ శక్తి నాది కాదు. ఇది నాకు నీ వల్ల లభించిందే. నువ్వు లేకపోతే నాలో చైతన్యమే ఉండదు"** అంది. ఇప్పుడు ఇంద్రియాలన్నీ ఒక నిర్ణయానికి వచ్చాయి. అవి ఏ శక్తిసామర్థ్యలతో పని చేస్తు న్నాయో ఆ శక్తి తమది కాదని, అది ప్రాణానిదని ఇప్పుడు అన్ని ఇంద్రియాలూ కలిసి ప్రాణాన్ని స్తుతించాయి. **" ప్రాణమా! నువ్వు క్షణం లేకపోయినా మేము బ్రతకలేం. నువ్వు మా అందరిలోకి గొప్పవాడివి. మేము నీకు నమ స్కారం చేస్తున్నాం."**

ప్రాణం ముఖ్యం కనుక, ఉపాసనద్వారా ప్రాణాన్ని ప్రసన్నం చేసుకుని, స్వాధీన పరుచుకుంటే సర్వ శక్తులు అధీనంలోనే ఉంటాయి. మనిషి పెరుగుదలకి అహంకారం అడ్డుగోడ వంటిది. శాంతి సుఖాలకి అది అడ్డుపడుతుంది. నేనే గొప్ప, అందరూ నేను చెప్పినట్టే వినాలి అనే పనికిరాని అహంకారాన్ని వదిలినప్పుడే సమాజంలో సుఖశాంతులు వెల్లి విరుస్తాయి. ●

**బ్రాహ్మణుడిగా జన్మించినందుకు**
**గర్వపడు !**
**బ్రాహ్మణునిగా మనం ఆచరించాల్సిన**
**సంప్రదాయాలను ఆచరించు !**
**ఆదర్శవంతునిగా ప్రవర్తించు ! .**
**ఇదే మన పూర్వీకులు ఇచ్చిన ఆస్తి !!**

# వ్యక్తిత్వ వికాసం రామనామ మహిమ



**వా**నర వీరులు సముద్రం మీద లంకకు వారధి నిర్మించే పనిలో మునిగి ఉన్నారు. ఆ దృశ్యాన్ని లంకలోని ఒక పర్వతాగ్రం మీద నిలబడి రావణుడు చూశాడు. అప్పుడు అతడి పక్కన, భార్య మండోదరి ఉంది.

వానరులు సముద్రంలో శిలలను తెచ్చి వెయ్యడమూ, అవి మునిగిపోకుండా నీళ్ళపై తేలడమూ ఇద్దరూ గమనించారు.

**" వానరులు తెచ్చి పడవేస్తున్న శిలలు నీళ్ళపై తేలుతున్నాయి! అదెలా?"** అని రావణుడు ప్రశ్నించాడు.

అందుకు మండోదరి, **" వానరులు రామ నామం జపిస్తూ శిలలలను సముద్రంలో పడవేస్తున్నారు. అందుకే ఆ శిలలు సముద్ర జలాలపై అలా తేలుతున్నాయి!"** అని జవాబిచ్చింది.

ఆ జవాబు విని రావణుడు, **" రావణుడు' అని శిల మీద వ్రాసి వేస్తే, ఆ శిల కూడా నీళ్ళపై తేలుతుంది"** అన్నాడు దర్పంతో. ఇలా అంటూ, రావణుడు ఒక శిలను పుచ్చుకొని దానిపై **'రావణుడు'** అని వ్రాసి, సముద్రంలో పడవేశాడు.

అలా రావణుడు పడవేసిన శిల కూడా సముద్ర జలం మీద తేలింది!


అది చూసి మండోదరి ఆనందంతో **' నా భర్త పేరు వ్రాసిన శిల కూడా నీళ్ళ మీద తేలింది! అలా అయితే నా భర్త పరాక్రమశాలీ, కీర్తిమంతుడూ'** అని మనస్సులో అనుకొన్నది.

తన మనస్సులో మెదలిన మాటను ఆమె, భర్తకు తెలపడం కూడా చేసింది.

అందుకు రావణుడు, **" నేను ఆ శిలపై ' రావణుడు'** అని నా పేరు వ్రాశాను. అప్పుడు నా మనస్సులో **' రామ, రామ, అని రామనామం చెప్పుకుంటూ, రాముణ్ణి తలచుకొని నా పేరు వ్రాసిన శిలను సముద్రంలో వేశాను!"** అని అసలు విషయం చెప్పాడు.

కర్ణాకర్ణిగా విన్న పై ఉదంతం రామనామ మహిమను వేనోళ్ళా చాటుతున్నది. ●

## వికాస మంత్రాలు



మనం మోకాళ్లపై కూర్చున్నందుకే ఇతరులు గొప్పవారు అయ్యారు. ఇక మనమూ లేచి నిలబడదాం!

## ఔన్నత్యం

- ఉన్నత స్థానంలో కూర్చోవడం వల్ల కాక,ఉత్తమ గుణాల వల్లే ఎవరైనా గొప్పవారు కాగలరు. రాజభవనంపై కూర్చున్నంత మాత్రాన కాకి గద్దగా మారదు కదా! అని చాణక్యుడు చెబుతాడు.
- . మనం ఉన్న స్థానంలో కాక,మనం పయనించాలి. కొన్నిసార్లు గొప్పతనం ఉంటుంది. మనం పయనించాలి. కొన్నిసార్లు అనుకూల పరిస్థితుల్లో,కొన్నిసార్లు ప్రతిసార్లు ప్రతికూల పరిస్థితుల్లో...కానీ పయనించే తీరాలి.అయితే కొట్టుకుపోకూడదు. ఉన్న చోటే పాతుకు పోకూడదు...అని మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ అంటారు.
- . మన అందరం గొప్పవరం కాలేము,అయితే ఏదైనా గొప్ప దానితో అనుబంధాన్ని మాత్రం మనం తప్పకుండా ఏర్పరచుకోగలం.

**గొప్ప గొప్ప విజయాలన్నీ మొదట్లో అసాధ్యాలుగా భావించబడినవే.**

ధారావాహికం

# మహనీయులు: విజయకృష్ణ గోస్వామి

-శ్రీయం.పి.సాయినాథ్

*గత సంచిక తరువాయి. ..*



**వి**జయకృష్ణగోస్వామి గురువు గారైన పరబ్రహ్మ పరమహంసజీ గో స్వామిని బృందావనంలోఒక సంవత్స రం ఉండి రమ్మన్నారు. విజయకృష్ణగో స్వామి, ఆయన వెంట కుటుంబం, శిష్యులు కూడా తరలివెళ్ళారు.

బృందావనంలో ఎవరూ ఏజంతు మనకూ హానితలపెట్టదు. అక్కడ దోమలు విపరీతంగా ఉండేవి కూడా. కాని, అక్కడ దోమలను చంపటం నేరం క్రిందనే భావించి, చంపేవారు కాదు.

అక్కడ కొన్ని రోజులు గడిచాయి. గోస్వామి రెండవ కుమార్తె చిన్న పిల్ల పేరు కూటు. ఆమె తన తండ్రితొ నాన్నా ! నన్ను దోమలకుడుతున్నాయి అన్నది. గోస్వామి నవ్వాడు. నీవే చెప్పరాదా? నన్ను కుట్టవద్దని అన్నాడు కూతురుతో తండ్రి తనతో అలాహస్యంగా పలికాడని అనుకున్నది. నీవే చెప్పు అన్నది కూతురు చనువుగా. సరే అలాగే చెబుతానువే అన్నాడు గోస్వామి ఓ దోమలారా! మా అమ్మాయి చిన్నపిల్లమీరుకుడు తున్నాఉ. భరింపలేని భాధగా ఉన్నది. ఆ పిల్లను కుట్టకండి అన్నాడు గోస్వామి కూటు సంతోషంగా వెళ్ళిపోయింది. ఈ సంభాషణను ఒక శిష్యుడు వినడం జరిగింది.కొంతకాలం గడచింది. అ శిష్యుడు ఒక రోజున కూటుతో దోమలు నిన్నింకా కుడుతున్నాయా? అని ప్రశ్నించాడు. **“ బాబా తండ్రి కుట్టవద్దని దోమలకు చెప్పారుకదా! ఇక అవినన్నెలా కుడతాయి**? అన్నది అమాయకంగా శిష్యుడు తానోకగుణపాఠం నేర్చుకున్నాననుకున్నాడు. పిల్లకు ఉన్నంత నమ్మకం తనగురువుపై తనకు లేకపోయెనే అని విచారించాడు.

ఒక రోజున గోస్వామి తన శిష్యులతో ఒకరిని పిలిచి, ఇతడవి ఉత్తరదిక్కుల్లో ఒక లేత చెట్టు పెరుగుతోంది. దాని ఆకులనుతినటానికి ఆతోలేదా మేకోవస్తుంది. ఆజంతువు ఆకు లను నమిలి మ్రింగగానే, ఆ జంతువును తరిమివేసి, దానికి ఒక కంచెను ఏర్పాటు చేసి రమ్ము అని పంపారు.

అడవిలో ఉత్తరదిక్కుగా పయనించిన ఆ శిష్యుడు ఒక్కడే చెట్టునుచూచాడు. దూరం నుండి కేక రావటాన్ని చూచాడు. అది చెట్టు దగ్గరకు వచ్చి 5 ఆకులనమిలి తినేదాక ఊరుకున్నాడు. దానిని అవతలకు బలవంతంగా పంపాడు. ఆ లేత చెట్టు చుట్టూ కంచెను ఏర్పాటు చేసి గురువు వద్దకు వచ్చాడు. ఆ శిష్యునిలో కొన్ని సందేహాలు కలిగాయి. అవి ఆయనకు అడిగి నివృత్తి చేసుకున్నాడు. గోసాయి తనగదిలో నాల్గు గోడలు మధ్యనుండగా, ఎక్కడో అడవిలోనున్న మొక్క సంగతి ఎలా తెలిసింది? గోసాయి ఆ మొక్క తనకు రాబోయే ఆపరమ గుర్తించి తననుకాపాడమని వేడుకొన్నది అని చెప్పాడు. ఇదే రెండవ ప్రశ్న-5 ఆకు లను మాత్రము ఆ మేక ఎందుకు తిని నచ్చినట్లు? ఆ మేక ఒక్క ఆకును తిన కుండా కూడా తరిమికొట్టవచ్చును గదా? అని. మేకకు ఆహారం ఆకులు. అది అయిదు తింటే, అప్పటికి దాని ఆకలి కొంతవరకు తీరినట్లే, ఆకలితో తినుటను మాత్రమే అంగీకరించడం జరిగింది.



అప్పుడప్పుడు ఆయన ఆశ్రమంలో కొన్ని విశేషాలు జరిగేయి. ఒక్కొక్కసారి ఆశ్రమవాసులు భయభ్రాంతులవటం జరిగేదికూడాను. గోస్వామి ఒక్కొక్కసారి ధ్యానంలోనికి వెళ్లి పోయేవారు ఆయన అప్పుడు శరీరం మీద స్పృహ ఉండేది కాదు. ఒక్కొక్కసారి ఒక సర్పము మెల్లగా ఆయనపైకి ప్రాకి కూడ చుట్టుతిరిగే ముఖం మీద తన పడగను పెట్టి, ఇంకా ఛాతి, మెడలవైపు దేనినో వింటున్నట్టుపోయేది. మెల్లగా అదిదిగి వెళ్లిపోయేది.

ఇటువంటి సంఘటనలే మహనీయుల జీవితాల్లో తారసపడటం గమనించవచ్చు. ఉదాహరణకు ఏకనాధుని వృత్తాంతము. ఏకనాధుని అధ్యాత్మిక గురువు జనార్ధనస్వామి. ఏకనాధుడు సులభ పర్వతం పైన, జనార్ధన స్వామిఆదేశంతో ప్రతి నిత్యంతపస్సు చేసేవాడు. ఒక పశువుల కాపరి నిర్ణీత సమయంలో పాలు ఇస్తుండేవాడు.

ఒకరోజు పశువుల కాపరి ముందుగా వచ్చాడు. ఒక పాము ఏకనాధుని శరీరం పైకి ప్రాకి వెళ్ళింది. అది తన పడగను ఆయనకు గొడుగా పట్టింది దానిని చూచన పశువుల కాపరి, అది ఏకనాధునకు ఏమి అపకారం చేస్తుందోనని, కేకలు పెట్టసాగాడు. అది ఏమీ చేయకుండా వెళ్లిపోయింది.

అయితే ఏకనాధునకు సమదీ భంగమయింది. పశు వుల కాపరి ఈ విషయాన్ని ఏకనాధులవారికి చెప్పాడు ముందు ముందు ఆపద తెస్తుందో ఆ పాము అని జాగ్రత్తగా కాపాడమని హెచ్చరించి కదిలాడు కాపరి. ఏకనాధుడు నవ్వు కున్నాడు. విజయకృష్ణ గోస్వామి తన శిష్యులను పిలిచాడు దగ్గరకు రమ్మని.

**ఇతరుల్ని సంతోషపెట్టేందుకు నువ్వు మూర్ఖుడివి కావద్దు.**

# దేశానికే ఆదర్శం కర్నూలు జిల్లా బ్రాహ్మణ సంఘం

– కీ॥శే॥ కరరంరాజు వెంకటేశ్వర్లు,నెల్లూరు.



భారతదేశ చరిత్రలో ఏ రాష్ట్రంలోనూ బహుశా ఒక జిల్లా కేంద్రానికి,అదీ ఒక బ్రాహ్మణ సామాజికవర్గానికి రూ.5కోట్ల రూపాయల నిధులు కేటాయించబడడం నిజంగా ఇది రికార్డే. ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్‌ఫేర్ కార్పొరేషన్‌కు పార్టీవ్యక్తి అయిన వేమూరి ఆనందసూర్య గత బడ్జెట్ కంటే ఒక్కరూపాయను అదనంగా చంద్రబాబునుండి మంజూరు చేయించుకోలేకపోయారు. కానీ కర్నూలు జిల్లా బ్రాహ్మణ సంఘంవారు సంఘటితంగా పోరాడి ముఖ్యమంత్రి చంద్రబాబు నుండి రూ.ఐదుకోట్ల నిధులు సాధించారంటే ఆషామాషీకాదు. ఈ జిల్లా సంఘం తెలుగుదేశంపార్టీ నేతలతో అవినాభావసంబంధం కలిగి ఇన్ని నిధులు సాధించడం యావత్ బ్రాహ్మణీకం గర్వపడడమేగాక. వారిని అభినందించవలసి ఉంది.రూ.5కోట్ల నిధులతో జిల్లా కేంద్రమైన కర్నూలులో కమ్యూనిటీహాలు, అపరకర్మల భవనం,హాస్టలు,వేదపాఠశాల భవనాలను నిర్మించనున్నారు. పరుశురామభవన్ పేరుతో భవననిర్మాణానికి కల్లూరు మండలం పెద్దపాడులో 20సెంట్ల స్థలం కూడా ప్రభుత్వ కేటాయించడం ఎంతో సంతోషించదగ్గ విషయం.

---



**ఇండియన్ వర్కింగ్ జర్నలిస్ట్ యానియన్ అధ్యక్షులుగా శ్రీదేవులపల్లి అమర్ ఎంపికయ్యారు.వారికి అభినందనలు. సాక్షి న్యూస్‌చానల్‌లో ప్రస్తుతం పనిచేస్తున్నారు.**

---





**తెలంగాణ రాష్ట్రఅవతరణ దినోత్సవం సందర్భంగా జూన్ 2వతేదీన ఉత్త జర్నలిస్ట్ అవార్డులు పొందిన ఆంధ్రజ్యోతి అసిసెంట్ ఎడిటర్ శ్రీతిగుళ్ల కృష్ణమూర్తి,కరీనగర్ జిల్లా టి.న్యూస్ ప్రతినిధి సూరజ్‌కు అభినందనలు.**

**గమనిక:** గ్రంథ సమీక్ష కొరకు 2ప్రతులు మా కార్యాలయానికి పంపిన సమీక్షను ప్రచురించగలము
–సంపాదకులు.

## చందాదారులకు గమనిక:–

మీకు "యజ్ఞోపవీతం"పత్రిక ప్రతినెలా 20వ తేదీలోగా అందకపోతే దయచేసి ఫోన్లు చేయకుండా,మీ అడ్రసు తెలుపుతూ.మీకు ఏ నెల పత్రిక రాలేదో తెలియజేసి మాసెల్: **9966250595**కు యస్.యం.యస్ పంపండి.మేము తిరిగి **30**వతేదీలోగా పత్రిక మరో కాపి పంపుతాం లేదా కొత్త సంచికతోపాటు మీకు అందలేదన్న ఆ పత్రికను కలిపి పంపుతాం. ***పుస్తకం అందనివారు దయచేసి ఫోన్లు చేయక, యస్.యం.స్ మాత్రమే పంపండి.*** ఈ విషయం చందాదారులు గమనించ ప్రార్ధన. –సంపాదకులు

## రచయితలకు విజ్ఞప్తి

బ్రాహ్మణులను చైతన్యపరిచే వ్యాసాలు,బ్రాహ్మణ ఔన్నత్యం చాటే వ్యాసాలు,కవితలు,ప్రముఖుల పరిచయాలు(వారిఫోటోతో) మాకు పంపిన మీ పేరుతో ప్రచురించగలం.
–సంపాదకులు.




**మహాశివరాత్రి సందర్భంగా త్రిపురాంతక కేత్రంలోని అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం**

శ్రీఓ.సుబ్రహ్మణ్యం,సికింద్రాబాదు–రూ.3,100/–అందింది,ధన్యవాదాలు.

**గమనిక:**- ఎవరైనా విరాళాలు పంపి,తమ పేర్లు ప్రచురించకపోతే వాటిని మా దృష్టికి తీసుకవస్తే తప్పక ప్రచురించగలం.పాఠకుల వద్ద ఇంకా రశీదు పుస్తకాలు వుంటే దయచేసి పంపండి. ఆడిట్‌కోసం అవసరంకలదు. కనుక సహకరించగలరు.
-మేనేజరు.

# హక్కుల సాధనకు బ్రాహ్మణులు సంఘటితంగా కృషి చేయాలి




రాంనగర్: మే:27: బ్రాహ్మణుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అంకితభావంతో కృషిచేస్తుందని,ఢిల్లీలోని తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధి,మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలచారి పేర్కొన్నారు. హక్కుల సాధనకు బ్రాహ్మణులు సంఘటితంగా కృషిచేయాలని సూచించారు. అభివృద్ధి సంక్షేమ పథకాలను బ్రాహ్మణులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.మేనెల 27వతేదీ చిక్కడపల్లిలోని కోనసీమ ద్రావిడ సంఘం భవన్‌లో తెలంగాణ బ్రాహ్మణ సంఘాల సమాఖ్య హైదరాబాద్ –రంగారెడ్డిజిల్లా నూతన కమిటి సభ్యుల పరిచయ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వేణుగోపాలచారి ,మాజీమంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఏఐసిసి కార్యదర్శి గిడుగు రుద్రరాజు,తెలంగాణ బ్రాహ్మణ సంఘాల సమాఖ్య అధ్యక్షులు జగన్‌మోహన్‌శర్మ హాజరయ్యారు. వేణుగోపాలచారి మాట్లాడుతూ గ్రామాల్లోని బ్రాహ్మణ కులస్థులకు విద్యకు సంబంధించిన సేవలను అందించేందుకు సంఘం కృషి చేయాలని సూచించారు. మాజీమంత్రి క్షధర్‌బాబు మాట్లాడుతూ బ్రాహ్మణుల అభివృద్ధి,సంక్షేమం కోసం ప్రభుత్వం నిధులు కేటాయించాలని కోరారు. వెనుకబడిన బ్రాహ్మణ పిల్లలకు విద్యా సౌకర్యం అందించాలని సూచించారు. ఏఐసిసీ కార్యదర్శి రుద్రరాజు మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన బ్రాహ్మణులకు అన్ని రంగాల్లో రావాల్సిన వాటాను ప్రభుత్వం కేటాయించాలని అన్నారు. హైదరాబాద్,రంగారెగ్గి జిల్లాల నూతన కమిటీ అధ్యక్షులు తులసీ శ్రీనివాస్ మాట్లాడుతూ సంఘాన్ని జిల్లాల్లో విస్తరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యదర్శిగా నియమితులైన కరణంనారాయణ ,కోశాధికారి అంబా ప్రసాద్,మహిళా అధ్యక్షురాలు యమున పఠాక్‌లు మాట్లాడుతూబ్రాహ్మణుల సంక్షేమానికి కృషి చేస్తామని చెప్పారు.సంఘవారదీ సందర్భంగా రుద్రరాజుకు,విజయరాజ్యం,వేణుగోపాలాచారి,శ్రీధర్‌బాబుకు ఘనంగా సన్మానించారు.

## ఆంధ్రప్రదేశ్ అర్చకుల సమస్యలను పరిష్కరించండి!



గుంటూరు: మే. 30: వంశపారంపర్య అర్చకత్వ హక్కులు కొనసాగిస్తూ 2017 ఫిబ్రవరి 16వ తేదీన విడుదల చేసిన 76జీవో ఫైనల్ అప్రూవల్ ఆర్డర్ నోటిఫికేషన్‌ను వెంటనే మంజూరు చేయాలని ఏ.పి.అర్చక సమాఖ్య విజ్ఞప్తి చేసింది. మే30వతేదీన రాష్ట్ర సచివాలయంలో అర్చక సమాఖ్య ప్రతినిధులు,దేవాదాయశాఖమంత్రి కె.ఇ.కృష్ణమూర్తి,ముఖ్యకార్యదర్శి మన్మోహన్‌సింగ్,కమీషనర్ అనూరాధను కలిసి వినతిపత్రం అందజేసారు. 34/3 అనువంశిక అర్చకత్వం కొనసాగింపు జీవోను అమలు చేయాలని రూ.5లక్షలలోపు ఆదాయం ఉన్న దేవాలయాలను అర్చకులకు అప్పగిస్తూ 144పెక్షన్ మినహాయింపు,అర్చక వెల్ఫేర్ బోర్డు నియామకం జరపాలని విజ్ఞప్తి చేశారు. ధార్మిక పరిషత్ నియామకం, రాష్ట్రంలో ఉన్న 7వేల దేవాలయాల్లో 30వేల అర్చకుల కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పంధిస్తుందని, త్వరలో డిమాండ్‌లు పరిష్కరిస్తామని డిప్యూటి సి.ఎం.కె.ఇ.హామీ ఇచ్చారు. ఏ.పి అర్చక సమాఖ్య అధ్యక్షులు శ్రీకంఠం నందీశ్వరులు,కె.వి.ఎస్.ఆర్.ఎస్.ఆచార్యులు,ఎం.ఎ.శేషాచార్యులు,జంధ్యాల రామలింగేశ్వర శాస్త్రి,కె. ఫణికుమార్, ఆదిశైవ సంఘ రాష్ట్ర అధ్యక్షులు మురుముళ్ల రాంబాబు,బ్రాహ్మణ కార్పొరేషన్ కోఆర్డినేటర్ సిరిపురపు శ్రీధర్,కె.కిరణ్‌కుమార్, ఉదయగిరి శేషాచార్యులుతదితరులు కే.ఇని కలిసినవారిలో వున్నారు.

**బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడిగా రావూరి** :–గుంటూరు మే 13 బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడిగా రావూరి రామాంజనేయులు ఎన్నికైనట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోనూరు సతీష్ శర్మ ప్రకటించారు. స్థానిక వావిలాల సంస్థ కార్యాలయంలో బ్రాహ్మణ సంఘ సమావేశంజరిగింది. ఈ సంర్భంగా ప్రధాన కార్యదర్శిగా దూశిపాళ్ల శ్రీనివాస్; ఉపాధ్యక్షుడిగా మురుమామిళ్ల శ్రీనివాసశర్మ, శేష తల్పసాయి, వంగల మాధవరావు, కార్య నిర్వాహక కార్యదర్శిగా ఐతి సతీష్; చావలి వెంకట పవన్ కుమార్, వల్లూరి శ్రీనివాస్, కార్యదర్శిగా వెంకట బట్టు, వేదాంతం రామ కృష్ణ, శనగల రామాంజనేయులు, పది మంది సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం మాట్లాడుతూ బ్రాహ్మణులు ఐక్యంగా ఉంటేనే రాజకీయ ప్రాధాన్యం లభిస్తుందన్నారు.

తన జ్ఞానాన్ని దాచుకోలేనివాడు మూర్ఖుడే.

వ్యక్తిత్వం పెంపొందించడం ఇలా. . .

# పోలిక వల్లనే ఆదర్శం,అసూయ!

-బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ.



**తా**ము సాధించలేని దానిని,ఇతరులు సాధిస్తే కలిగే అనసూయవల్ల ఎన్నో వికారాలు ఉత్పన్నమవుతాయి. అందుకే విజయం సాధించి ప్రసిద్ధుడైన ప్రతి వ్యక్తి గురించి అవాకులు చెవాకులు,వదంతులు పుడుతుంటాయి.పుట్టే వికారాలు. ఇంకొందరిలో ఇదే స్వభావం పోటీతత్వంగా మారి కుతంత్రాలకు,హింసకు కూడా దారితీస్తుంది. సృష్టిలో దేని ప్రత్యేకత దానిదే.పదిమందిని చూసి మనమూ అలాగే కావాలని పరుగుతు పెట్టడం అశాంతికి హేతువవుతుంది. ఆ ఒత్తిడిలో ఆత్మన్యూనతకు గురై ఆత్మహత్యలకు కూడా పాల్పడతారు.

వాడికుందని వీడు ఏడవడం! వాడిలా కావాలని హడావుడి పడడం! ఈ రెండు అనర్థాలే.మన ప్రత్యేకతలు ఏమిటో గుర్తించి,వాటికి మెరుగులు దిద్దుకొని మన వ్యక్తిత్వాన్ని మనం చాటుకొనడం ఆనందమార్గం . దానితో సమాజానికి మనదైన ఒక శక్తిని వినియోగించగలం.

ఒక పరమహంసలా,రమణ మహర్షిలా మనమూ జ్ఞానంలో ఎదగాలి ఏనాడూ పోటీపడడం-ప్రయత్నించం-సాధించం.నిజానికి వారితో పోల్చి చూసుకొని అంత ఉన్నత వ్యక్తిత్వాన్ని సాధించాలని తపన పడటం,సాధన చేయడం,పరిశుద్ధతనీ, పరిపూర్ణనీ పొందడం ఉత్కృష్టమార్గం.

*'మహాత్మా యేన గత: సపంథా'* -మహాత్ములు వెళ్ళిన మార్గమే మనకు అనుసరణ-అని తపించే బుద్ధి చాలా మంచిది.

త్యాగరాజు-శ్రీరాముని ముద్దాడిన కౌసల్యా దశరథుల భాగ్యానికి అందంగా అసూయ పడ్డాడు. రామ పాదాలను వదలని హనుమభక్తి తనకు రాలేదేమని చింతించాడు.ఈ అసూయలో,పోటీలో వ్యతిరేక భావాలు లేవు. ఈ పోలిక రామతత్త్వంపై శ్రద్ధని పెంచింది. రామభక్తిని పెంపొందింపజేసింది.

ఉత్తమ స్థితికి చేరుకున్న జ్ఞానుల్ని చూస్తాం,మొక్కుతాం కానీ మనమూ ఆలోచల్ని ఆ స్థాయికి పెంచుకోవాలని అనుకోం. అదే ఒక ధనకుడి వద్దకు,హోదాలో ఉన్నవాడి వద్దకు వెళితే వారిలా పదవిని,సంపదనీ పొందాలని తపన పడతాం. దానితో వేదన పడతాం. పోలిక వల్ల అనవసరపు దు:ఖం,ఈర్ష్య పెంచుకొని మన వ్యక్తిత్వాన్ని సంకు చితపరచుకుంటారు.విశ్వామిత్రుడు వసిష్ఠుని వద్ద మహిమ గల ధేనువు ను చూసి అసూయపడి, దానిని సంపాదించుకోవాలనుకున్నాడు.

**"అక్కడ ఉన్నదే-తనకు లేదే"** అనే క్షుద్ర భావన

> సృష్టిలో దేని ప్రత్యేకత దానిదే. పదిమందిని చూసి మనమూ అలాగే కావాలని పరుగులు పెట్టడం అశాంతికి హేతువవుతుంది. ఆ బత్తిడిలో ఆత్మ న్యూనతకు గురై ఆత్మహత్యలకు కూడా పాల్పడతారు.. వాడికుందని వీడు ఏడవడం! వాడిలా కావాలని హడావిడి పడడం! ఈ రెండూ అనార్థాలే.

హింసకు ప్రేరేపించింది.కానీ తనకు అది ఎంతమేరకు అవసరం! అక్కడే అది ఎందుకుంది! అని ప్రశ్న వేసుకోలేదు.

వసిష్ఠుడు తపస్వి. తన నిరంతర తపోజీవనంతో లోకాన్ని రక్షిస్తున్నాడు. ఆయన ధనసంపాదన కోసం కాలాన్ని వెచ్చిస్తే తపస్సు వ్యర్థమౌతుంది. కొనసాగదు. తన తపస్సు నిర్విఘ్నంగా కొనసాగడానికి యజ్ఞద్రవ్యాలు సంపాదిందించడానికి కామధేను సంతానం సహకరిస్తుంది.దానిని తన తపశ్శక్తితో పోషిస్తున్నాడు. ఆ మహిమ గల ధేనువు నుంచి కావలసినది పొందుతూ సుఖభోగాలలో తేలియాడడం లేదు. భోగారికీ యోగానికీ దూరం.

యోగి-మహిమలను లోక క్షేమం కోసం తప్ప స్వసుఖానికో,భోగానికో,కీర్తి ప్రతిష్ఠలతో వినియోగించడు. అతిథి అభ్యాగతుల విందు తన స్వధర్మం కనుక,ఆ ధేనువు మహిమతో ఆ అరణ్యవాసి అయిన తపస్వి విశ్వామిత్రునికి ఆతిథ్యమిచ్చాడు. దానిని గ్రహించక ఆ మహిమాన్విత ధేనువు తన భోగాల కోసం సంగ్రహించబోయాడు విశ్వామిత్రుడు.

కానీ వసిష్ఠుని తపోబలం ముందు నిలువలేక పోయాడు. సాధించవలసింది భౌతిక సంపదను కాదు. అంత కన్నా విలువైన తపోబలాన్ని అని గ్రహించాడు. మొదట సంపదతో పోల్చుకొని హింసకు దిగి,తపస్సుతో పోల్చుకొని సాధనకు సొద్ధపడి-క్రమంగా తపస్సు ద్వారా మనోవికారాలను జయించాడు.

> మన ప్రత్యేకతలు ఏమిటో గుర్తించి,వాటిని మెరుగులు దిద్దుకొని మన వ్యక్తిత్వాన్ని మనం చాటుకొనడం ఆనంద మార్గం. దానితో సమాజానికి మనదైన ఒక శక్తిని వినియోగించగలం.

కామక్రోధాది దుర్గుణాలను వదలి మహర్షిగా పరిణమించాడు. చివరకు వినయంగా వసిస్ఠుని ఒప్పుదల కోసమే అర్థించాడు. వసిష్ఠుడు మెచ్చుకొనే స్థాయికి ఎదిగాడు. ఏ పోలికలో ప్రమాద ముందో, ఏ పోలిక ఉత్తమ ప్రయత్నానికి దారి తీస్తుందో ఈ కథనం ఆధారంగా అర్థం చేసుకోవచ్చు. ●

# పితృదేవతలు

శ్రీమునిగోటి చంద్రశేఖరశర్మ, బెంగళూరు.

భాద్రపద మాసంలోని బహుళ పక్షం పితృదేవతలకు ప్రీతి పాత్రమైన కాలం. అందుకే దీనిని 'పితృపక్షం' అంటారు. భాద్రపద బహుళ పాడ్యమి మొదలు అమావాస్య వరకు గల మొత్తం పదిహేను రోజులూ పితృదేవతలకు తర్పణ, శ్రాద్ధ విధులను నిర్వర్తించడం. సంతతి యొక్క సద్ధర్మం! ఇలా చేయడం వలన పితృదేవతలకు సంతోషము, సంతృప్తి కలిగి తమ సంతానాన్ని శాంతి సౌఖ్యాలతో, వంశాభివృద్ధితో వర్ధిల్లనని దీవిస్తారని ప్రామాణక శాస్త్రగ్రంథాలైన ధర్మసింధు, నిర్ణయ సింధు చెబుతున్నాయి. మరి అట్టి పితృదేవతలెవరు? వారి వృత్తాంతమేమిటి?

1.సృష్ట్యాదిలో బ్రహ్మదేవుడు కొంతమంది దేవతలను సృష్టిం చాడు. వారిని తానే సృజించినాడు గనుక తననైనా వారు గౌర విస్తాడని ఆశించాడు.

2. వారు పెరిగి పెద్దై ప్రయోజన కారులవుతారని ఆశించాడు.

కానీ వారూ తయారవలేదు పైగా నిర్లక్ష్యంగా ప్రవర్తించసాగారు.

కానీ అలా జరగలేదు. బ్రహ్మ తమ తండ్రియని కూడా యెంచక, ఉ దాసీనంగా చూడసాగారు. అట్టి స్థితి బ్రహ్మదేవునికెంతో బాధకల్గించినది.ఆ బాధ కోపంగా మారినది. ఆపట్టరాని కోపం తో వారిన మూర్ఖుల, జ్ఞానహీనులు కమ్మని శపించాడు. దానితో కనువిప్పు కలిగిన బ్రహ్మపుత్రులు తమ తండ్రి పాదాల మీద పడి క్షమించమని పదే పదే ప్రార్థించినారు.

బిడ్డల మీద గల మమకారంతో బ్రహ్మ మెత్తబడి, " మీకు సంతానం కలిగిన పిమ్మట, వారు పెరిగి పెద్దవారై మీకు జ్ఞానోపదేశం చేస్తారు. దానితో తిరిగి మీరు జ్ఞానవంతు" లవుతారని శాపవిమోచనం తెలిపాడు. ఇది, ఇలా ఉండగా, పితృదేవతల జనన కారణమైన ఒక వింత సంఘటన చోటు చేసికొనింది. అదే సమయంలో.........

బ్రహ్మదేవుని మానసపుత్రిక సంధ్యాదేవి. ఆమె చాలా అందగత్తె. తన కుమార్తె అయిననూ, సంధ్య రూపలావణ్యాదులకు సమ్మోహితుడైన బ్రహ్మదేవుడు ఆమె పై మనస్సుపడ్డాడు (అందుకే అంటారు. ఎఱ్ఱదాని మొగం చూడ బ్రహ్మకైన పుట్టు రిమ్మతెగులని!) ఆతడే కాదు, మూర్ఖులైన అతని పుత్రులు కూడా అదేవిధంగా ఆమెను వాంఛించినారు.

ఆ విచిత్ర స్థితిలో వారి స్వేదం నుండి కొంతమంది పుత్రులు పుట్టారు. కాలక్రమేణా వారు పెరిగి పెద్దై, విద్యాబుద్ధులు నేర్చినారు. చాలా కాలంగా తమ తండ్రులు జ్ఞాన హీనులుగా నున్నారని వారికి తెలియవచ్చింఇ. దానికి చింతించినవారు తమ తండ్రులను తిరిగి జ్ఞానవంతులుగా చేయాలని తలంచి, వారికి భక్తి, జ్ఞాన, వైరాగ్య ప్రపంచతత్త్వాలను బోధించారు. దానితో ( బ్రాహ్మపుత్రులకు జ్ఞానోదయమైనది.

ఆవిధంగా జ్ఞానసంపన్నులైన ఆ తండ్రులు సంతసించి, తమ బిడ్డలతో, ఇక నుంచి మరే మా పితరులు(తండ్రులు) ఎందుకంటే. తండ్రులే విధంగా తమ బిడ్డలకు విద్యాబుద్ధులను నేర్పి జ్ఞానవంతులను చేస్తారో, ఆ విధంగా మీరు మమ్ములను జ్ఞానవంతులను చేశారు. చాలా సంతోషం నాయనలారా!

అని పలికారు. (అందుకే తల్లిదండ్రులు తమ బిడ్డలను నాయన లారా! అని పిలిచి ముద్దు చేస్తారు. అదే సమయానికి అక్కడకు వచ్చిన బ్రహ్మదేవుడు ఆ సన్నివేశాన్ని చూసి, ఆనందించి, తన బిడ్డలను జ్ఞానవంతులుగా చేసిన మనుమలతో"మీరు తండ్రులకే తండ్రులుగా మారి, మీ తండ్రులను విద్యాబుద్ధులను నేర్పినారు గనుకు ఇకనుంచి మీరు పితృదేవతలు గా ప్రసిద్ధులుకాగలరని దీవించి, అంతర్ధానమయ్యాడు.

ఇలా బ్రహ్మదేవుని మనుమలు 'పితృదేవతలు' అయ్యారు. ఆ పితృగణాల పుట్టుకకు కారణమైన సంధ్య పితృమాత అయినది.

(బ్రహ్మాండ పురాణము)

ఇక ఈ పితృదేవతలు ఏడు గణాలుగా ఉన్నారు. వారు 1) వైరాజులు 2) అగ్నిష్వాత్తులు 3) బర్హిషదులు 4) సుకాలినులు 5) హవిష్మంతులు 6) ఆజ్యపులు 7) సోమపులు

– ఏ యాగములూ చేయకుండా పితృత్వం పొందినవారు. అగ్నిష్వాత్తాది పితరులైనారు. వీరు మరీచి పుత్రులు. బ్రాహ్మణులను వీరే పితృదేవతలు.

– కొన్ని యాగములు చేసి పితృత్వం పొందినవారు.బర్హిషద పితరులైనారు వీరు పులస్త్యమహర్షి కుమారులు. వీరు క్షత్రియులకు పితృదేవతలు.

– హవిష్మంతులు వైశ్యులకు పితృదేవతలు కాగా,

సుకాలినులు శుద్రులకు పితృదేవతలైనారు.

ఈ అగ్నిష్వాత్తాది పితరులే –నిజపితరులైన మన తండ్రి,తాత, ముత్తాతలకు మనమిచ్చుకునే హవిస్సులను (కవ్యము) అందజేస్తారు. (ముత్యుపురాణము)

పితృదేవతల భార్య స్వధాదేవి. ఈమె సోదరి స్వాహాదేవి. వీరిరువురు బ్రహ్మమానసపుత్రులైన నవబ్రహ్మలలో ఒక్కడైన దక్షప్రజాపతి కుమార్తెలు. వీరి తల్లి వీరిణి.

స్వధాదేవి ద్వారానే పితృదేవతలకు తర్పణ, శ్రాద్ధాదుల కాలంలో మనం ఇచ్చు నూగులు, నీళ్ళు చేరి వారి ఆకలి దప్పులు తీరుతాయి.అందుకే ఆ సమయంలో స్వధానమస్తర్ప యయామి ..... అని చెబుతారు.

వైశాఖ మాసంలో సూర్యునికి 'ఆర్యమూ' అని పేరు.

ఇతడే పితృదేవతలకు అధిపతి.

ఆ సూర్యుని పుత్రుడైన వైవస్వతుడే శ్రాద్ధదేవుడు

ఇక పితృలోకాధిపతి. యమధర్మరాజు.

ఈనాడు ఈ శరీరంతో మన తాత ముత్తాతలు (పితృ దేవతలు) ఇచ్చిన ఆస్తిపాస్తులను, అంతస్తులను అనుభవిం చుచున్న మనం రాబోవు పితృపక్షాల సమయంలో ఆ పితృ దేవతలందరినీ ఓ సారి భక్తితో తలచుకొని పూజించడం కృతజ్ఞ తా సమర్పణమే కదా?

ఎందుకుంటే రానురానూ తల్లిదండ్రుల పేర్లు తప్ప– తాత ముత్తాతల రోజుల్లోనైనా వారిని తలచుకొని, వారి పేర్లనూ స్మరించుకొని, తరించడానికి ఈ తర్పణము (తృప్తిపర చము)తప్పక ఉపకరిస్తోందన్న విషయాన్ని విస్మరించకపోవడమే మన కర్తవ్యము."దుర్గతీర్య: పితరౌ రక్షతి సుపుత్ర:"(తల్లిదండ్రులు దుర్గతి పాలవకుండా కాపాడేవాడే పుత్రుడు) –చాణక్యనీతి.

**కోపం మనల్ని అల్పులుగా చేస్తుంది. క్షమాగుణం మనల్ని అత్యున్నతులుగా చూపుతుంది.**

## ఆరోగ్య యజ్ఞం

# ఒత్తిడి

చేదు జ్ఞాపకాలు గుర్తుంచుకోకూడదు. ఒంటరిగా ఉండకుండా నలుగురితో మాట్లాడుతూ ఉండాలి. కుటుంబంతో, స్నేహితులతో , కుటుంబ డాక్టర్ లేదా మానసిక ఆరోగ్య నిపుణులకు కలుస్తుండాలి. వ్యాయామం, యోగా, ధ్యానం, మసాజ్ వంటివి చెయ్యాలి. పాజిటివ్ ఆలోచనలకు చేయాలి. ఆసక్తి ఉన్న కార్యకలాపాల్లో నిమగ్న మవ్వాలి. ఖాళీ మెదడు దెయ్యాల కొంప అన్న సంగతి మర్చిపోకూడదు. సాధించిన లక్ష్యాలు గుర్తుచేసుకోవాలి. ప్రతి ఒక్కరినీ ప్రేమించడం వంటి లక్షణాలను అవర్చుకోవాలి.

ఇది సాంకేతిక పరిజ్ఞానమే కాదు ఆధునికత కూడా. కొత్త సహస్రాబ్దిలో మానసిక ఆరోగ్య రుగ్మతలు పట్టిపీడిస్తున్నాయి.జీవితం అత్యంత వేగంగా మారింది. కనీస జీవ అవసరాలైన నిద్ర. ఆహారానికి సైతం సమయాన్ని వెచ్చించ లేకపోతున్నాం. ప్రస్తుతం అనేకమంది ఆయా వృత్తుల్లో నిమగ్నమై 6 నుంచి 8 గంటలు సైతం నిద్రలేకపోతున్నారు. పది నిమిషాలైనా ప్రశాంతంగా కూర్చుని భోనం చేయలేకపోతున్నారు. ఇది మార్పు అవుతుందా? అనుసరణీయం కానీ ఈ సంస్కృతిల ప్రపంచం మారిపోతుందా? ఒక వేళ అవును అయితే మానసిక వైకల్య పరిణామాల వ.....ల్ల తరాలు శారీరక దారుఢ్య మనుగడ రేసులో పాల్గొనాల్సి ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా 2020 సంవత్సరానికి 15 శాతం మంది న్యూరోసైకియాట్రిక్ సమస్యలతో బాధపడే అవకాశం ఉంది. ఆత్మన్యూన్యత, ఆందోళన కేసులు దశాబ్దంలో ఎక్కువగానే వెలుగుచూస్తున్నాయి. అభివృద్ధి చెందుతున్న భారతదేశంలో ముఖ్యంగా దక్షిణాది రాషాట్రల్లో వైరుధ్య ఆలోచనలు పోటీపడుతున్నాయి. దీనివల్ల సాంప్రదాయానికి , ఆధునితకు పోటీ అని వార్యమైంది. ఇది నిరూత్సాహపరిచే అనుభవం. నా రోగుల్లో చాలా మంది 25-35 ఏళ్లలోపు ఉన్నవారే ఎక్కువగా ఉన్నారు. ఆందోళన సంబంధిత రుగ్మతలతో వస్తుంటారు. ఒబెసివ్ కంపల్సివ్ డిజాస్టర్ ,సోషల్ ఫోబియా ఎక్కువగా బాధపడుతున్నారు.

మరో ఆసక్తిరకమైన విషయమేమంటే మగవాళ్లలో ఆందోళనకు సంబంధించిన భావోద్వేగం అని చెప్పోచ్చు. దాదాపు సగం మంది బహిరంగ ప్రదేశాల్లో మాట్లాడటానికి జంకుతారు. 30 శాతం రోగులు ఆందోళన లక్షణాలు కనిపిస్తే 15-20 శాతం మంది ఔట్ పేషెంట్లు ఆందోళనకు సంబంధించిన రుగ్మతలతో బాధపడుతున్నారు. జీవితాంతం ఆందోళనకు సంబంధించిన రుగ్మతలతో 15 శాతం మంది భాదపడుతున్నారు.

ప్రస్తుతం టీన్‌స్ట్రెస్‌ను సాక్షిభూతంగా నిలిచింది. చదువుల, భారీ అంచనాలు, క్రీడలు మ్యూజిక్ తదితర రంగాల్లో పోటీ వల్ల ఈ సమస్య ఏర్పడుతుంది. తల్లిదండ్రులు, సామాజిక ఒత్తిడి వల్ల వస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ప్రజలు ఆర్థిక పురోగతి ,పెద్ద ఇల్లు కావాలని కలలు కంటున్నారు. ఆ కలలను సాకారం చేసుకోవడానికి చేస్తున్న ప్రయత్నాల్లో ఒత్తిడికి గురవుతున్నారు.

యువత టివి, మీడియా ద్వారా వెలిగిపోవాలని చూస్తున్నారు. జీవితంలో రాణించడానికి చూడ్డానికి అందంగా కనబడాలి. పాపులారిటీ రావాలని నమ్మే రోజులివి. ఒక వేళ ఈ కలలు నెరవేరకపోతే ఆందోళన, ఆత్మనూన్యత వారివెంటే ఉంటుంది. పిల్లలు స్వేచ్ఛగా ఆడుకోవడం, సొంతంగా ఎదిగే వాతావరణం కనిపించడం లేదు. దీనికి మంచి పరిష్కారం ఉంది. సుఖనిద్ర, మంచి ఆహారం తీసుకోవడం వల్ల మానసిక సొంతంగా ఎదిగే వాతావరణం కనిపించడం లేదు. దీనికి మంచి పరిష్కారం ఉంది. సుఖనిద్ర, మంచి ఆహారం తీసుకోవడం వల్ల మానసిక సమస్యలను ఎదుర్కోవచ్చు. ఒత్తిడి ఎక్కువగా ఉద్యోగం చేస్తున్న భార్యాభర్తల్లో రావడానికి అవకాశం ఉంది. వారిపిల్లలను జాగ్రత్తగా చూసుకునే పనిలో ఒత్తిడి మీటర్ కాస్తా పెరుగుతుంది. ఆత్మహత్యలు, స్థూలకాయం, దాంపత్య రుగ్మతలు, ప్రమాదాలు, విడాకులు ఒత్తిడికి ప్రధాన కారణాలుగానిలుస్తున్నాయి.

### ఒత్తిడికి దూరంగా ఉండేందుకు సూచనలు:

**చేదు జ్ఞాపకాలు గుర్తుంచుకోకూడదు. ఒంటరిగా ఉండకుండా నలుగురితో మాట్లాడుతూ ఉండాలి. కుటుంబంతో, స్నేహితులతో, కుటుంబ డాక్టర్ లేదా మానసిక ఆరోగ్య నిపుణులను కలుస్తుండాలి. వ్యాయామం, యోగా, ధ్యానం, మసాజ్ వంటివి చేయాలి. పాజిటివ్ ఆలోచనలు చేయాలి. ఆసక్తి ఉన్న కార్యకలాపాల్లో నిమగ్న మవ్వాలి. ఖాళీ మెదడు దెయ్యాల కొంప అన్న సంగతి మర్చిపోకూడదు. సాధించిన లక్ష్యాలు గుర్తుచేసుకోవాలి.ప్రతి ఒక్కరినీ ప్రేమిం చడం వంటి లక్షణాలను అలవర్చుకోవాలి...........**

## ఉద్యోగ సమాచారం

### ఆంధ్రాలో ఆశాభావం వున్న నోటిఫికేషన్లు

డి.యస్.సి,గ్రూప్-1,గ్రూపు-2,గ్రూపు-4,ఎ.ఇ.ఇ. తదితర ఖాళీలు 10వేల వరకు భర్తీ చేపేసేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది.

### తెలంగాణలో ఆశాభావం వున్న నోటిఫికేషన్లు

జూనియర్ లెక్చరర్స్,వి.ఆర్.ఓ.జూనియర్ అసిస్టెంట్స్,పంచాయితీ సెక్రటరీ తదితర పోస్టులు, ఇప్పటి వరకు ఇచ్చిన నోటిఫికేషన్ల ఖాళీలతో కలిపి రాబోయే ఏడాదిలో లక్షా 12వేల ఖాళీల భర్తీకి కసరత్తు జరుగుతున్నది.

# కేంద్రప్రభుత్వ నోటిఫికేషన్లు

## రైల్వేశాఖ ఆర్.పి.ఎఫ్‌లో 8వేల619 కానిస్టేబుల్ పోస్టులు-

జూన్ 1నుండి ఆన్‌లైన్ దరకాస్తులు స్వీకరణ.పదవతగతి అర్హతపై పరీక్ష.

మొత్తం పోస్టులు-8వేల 619పోస్టులు కాగా,పురుషులకు -4వేల403పోస్టులు,స్త్రీలకు-4వేల 216పోస్టులు.

ఎంపికైనవారికి వేతనం-రూ.21వేల700/-,వయోపరిమితి-1-7-2018నాటికి అభ్యర్ధులు 18-25సం॥లోపల వయసు ఉండాలి. వార్షికంగా రూ.50వేల లోపల ఆదాయం ఉన్నవారు పరీక్షఫీజు రూ.250/-(రీఫండబుల్)మరియు మహిళలకు పరీక్ష ఫీజు-రూ.250/-లు మళ్ళీ వెనక్కు ఇస్తారు. (అయితే వీరు పరీక్షకు హాజరైతేనే డబ్బు తిరగి వస్తుంది).మిగతా వారు రూ.500/- పరీక్షఫీజు చెల్లించాలి. వీరికి పరీక్షకు హాజరైన తర్వాత రూ.400/-లు రిఫండ్ ఇస్తారు.

## రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్‌లో 1120 సబ్ ఇన్‌స్పెక్టర్ పోస్టులు-

వీటిలో పురుషులకు 819పోస్టులు,స్త్రీలకు 301పోస్టులు. ఎంపికైతే జీతం రూ.35వేల 400/-

1-7-2018నాటికి 20-సం॥ల మధ్య వయసు ఉండాలి.ఫీజు రూ.500/-లు పరీక్షవ్రాసిన వారికి రూ.400/-లు రిఫండ్ ఇస్తారు.మహిళలకు మరియు వార్షికంగా రూ.50వేల లోపల ఆదాయం ఉన్నవారు పరీక్షఫీజు రూ.250/-(రీఫండబుల్) దరకాస్తు ప్రారంభ తేది: 1-6-2018,చివరితేది: 3-6-2018.పరీక్ష: సెప్టెంబరు/అక్టోబరు నెలలో జరుగును.

## ఐటి,కాన్పూర్‌లో 77 నాన్-టీచింగ్ పోస్టులు.

మొత్తం ఖాళీలు-77,ఆన్‌లైన్ దరకాస్తుకు చివరితేది: జూన్-19,

## ఎయిమ్స్‌లో 30 గ్రూప్-సి పోస్టులు

ఆంధ్రప్రదేశ్‌లోని మంగళగిరి క్యాంపస్‌కోసం రాయ్‌పూర్‌లోని ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ నేరుగా

### గ్రూప్ బీ అండ్ గ్రూప్-సి ఉద్యోగాల భర్తీకి దరకాస్తులు కోరుతున్నారు.

ఆన్‌లైన్ దరకాస్తు ప్రారంభం: మే 19,చివరితేది: జూన్-18వరకు.

## ఎస్.బి.ఐలో 13స్పెషలిస్ట్ ఆఫీసర్ పోస్టులు-

వయసు: 2018 మార్చి 31నాటికి కనిష్టంగా 32,గరిష్టంగా 35సం॥లు.దరకాస్తుకు చివరి తేది ఆన్‌లో-జూన్ 2వతేది.

**'యజ్ఞోపవీతం" జీవితచందా రూ.2000/-మాత్రమే.**
**జీవితచందా చెల్లించిన వారికి యజుర్వేద సంధ్యావందన**
**వి.సి.డి మరియు సంధ్యావంద పుస్తకమును ఉచితంగా పంపబడును.**

చిన్నారుల పేజి

# యుధిష్ఠిరుని ధర్మబుద్ధి

మహాభారతములోని కథ



చిరంజీవి అయిన మార్కండేయ మహర్షి వద్ద పుణ్య కథలు వినిన తరువాత ధర్మాత్ములైన పాండవులు పరమసాధ్వి అయిన ద్రౌపదీదేవి పురోహితుడైన ధౌమ్యుల వారు ద్వైతవనానికి చేరారు. అక్కడ ఉండగా ఒక రోజు ఒకానొక భూసురోత్తముడు పఱుగులిడుతూ వచ్చి " ఓ ధర్మనందనా! యజ్ఞార్థము నేను అరణి (నిప్పు పుట్టించెడు కొయ్య) అరణ్యమునుండి కొనివచ్చి వాటిని ఒక తరుశాఖ మీద పెట్టి మిగిలిన ఏర్పాట్లు చేయుచుండగా ఒక జింక ఎక్కడి నుంచో పఱుగు పఱుగున వచ్చి ఆ వృక్షము ప్రక్కగా వెళ్ళినంత దాని కొమ్ములకు నా అరణి చిక్కుకుంది. అలా నా అరణి తీసుకుని ఆ జింక మళ్ళీ అడవిలోకి పారిపోయింది . నా నిత్య కర్మకు అంతరాయం కలుగకుండా నా అరిణి తెచ్చి కాపాడు" అని వేడుకున్నాడు.

ఆర్తరక్షణి ప్రథమ కర్తవ్యం అని భావించే ధర్మజుడు వెంటనే తన విల్లందుకుని తన తమ్ములతో పాటు ఆ జింక వెళ్ళిన వైపున పఱుగు తీశాడు. అద్భుత వేగంతో పోతున్న ఆ జింక ఎంత ప్రయత్నించినా వారికి చిక్కలేదు. అలా ఎంతో దూరం ఆ జింక వెనకాల పఱుగెట్టారు పాండవులు. తీవ్రమైన అలసట దప్పిక వారిని బాధించాయి అయినా కర్తవ్య పానార్థం జింకను వెంబడిస్తూనేవున్నారు. చివరికి వారు దట్టమైన కాఅడవి లోపలికి చేరుకున్నారు. అక్కడ ఆ జింక కనుమఱుగైపోయింది. మానవ ప్రయత్నం విఫలంకాగా ఎంతో శ్రమతో ఆయాసపడుతున్న పాండవులు ఒక పెద్ద మఱ్ఱిచెట్టు క్రింద విశ్రాంతి తీసుకున్నారు. అప్పుడు నకులుడు ధర్మరాజుతో ఇలా అన్నాడు " నిరంతరము సత్యమార్గమును అనుసరించుచూ ధర్మముతప్పకుండా చెరించే మనకు ఈ దుర్గతి ఎందుకు పుట్టినదో? ఒక జింకను పట్టి ఆ బ్రహ్మణుని అరణి తిరిగి ఇవ్వలేక పోతున్నామే. హతవిధి!" అది విని ప్రాజ్ఞుడైన యుధిష్ఠిరుడు ఇలా బదులిచ్చాడు.


" నాయనా! సుఖము దు:ఖము మనము పూర్వం చేసిన కర్మ బట్టి ఉంటాయి. సత్కర్మలకు సత్ఫలము దుష్కర్మలకు దు:ఖము తప్పదు. చేసిన కర్మ చెడని పదార్థం. కర్మ నాశనముగా కాక ఏదీ జరగదు." భీమసేనుడు ఆ సత్యవాక్కులు విని "' అయితే పరసతి పరమపతివ్రత పైగా ఏకవస్త్ర (రజస్వల) గా ఉన్న పాంచాలీ దేవిని కురుసభకు జుట్టుపట్టుకుని ఈడ్చుకువచ్చిన అతిదురాత్ముడైన దుశ్శాసనుని అక్కడే వధించకుండా ఊరక ఉన్నందుకి మనకి ఈ దుర్గతి పట్టి ఉండవచ్చు" అని అన్నాడు. అది విని శ్రీ కృష్ణ ప్రియ సఖుడైన అర్జునుడిలా అన్నాడు " ధర్మాధర్మ విచక్షణ లేకుండా ఇష్టంవచ్చినట్టు కురువృద్ధుల ముందర నోటికివచ్చినట్టు మాట్లాడిన ఆ కర్ణుని నోరుమూయించక ఓర్చుకున్నందుకే మనకీ దు:ఖములు", అప్పుడు సహదేవుడు "దుష్టశీలుడైన దుర్యోధనుడు అధర్మ జ్యూదం ఆడి మనలను మోసగించినపుడే దుష్టశిక్షణ చేయనందులకే మనకీ దుర్గతి పట్టినది" అని అన్నాడు (జ్యూదంలో పందెం కాసేవాడే ఆడాలన్నది నియమం. అలా కాకుండా తను దనంవొడ్డి శకునిచే ఆడించి గెలుచుట అధర్మం అని సహదేవుని ఆంతర్యం. )

ఇలా వేవిధాల మాటలాడుతున్న సోదరులను చూచి అజాతశత్రుడైన పాండవాగ్రజుడు సకులునితో ఇలా అన్నాడు " నాయనా! నీ సోదరులందరూ తీవ్ర దాహముతో ప్రాణాలుకడపట్టుకు ఉన్నారు. ఈ వృక్షం ఎక్కి దగ్గరలో ఏదైనా జలధార ఉన్నదేమో చూడు". వెంటనే నలుకుడు ఆ చెట్టెక్కి నలువైపులా చూశాడు. దగ్గరలోనే అతి మనోహరమైన తలాకమున్నదని చెప్పాడు. అప్పుడు ధర్మరాజు " నీవు వెళ్ళి నీరు త్రాగి దప్పిక తీర్చుకొని మాకు కూడా కొంత జలం పట్టుకు రా"' అని నలుకునితో అన్నాడు. నకులుడు వెళ్ళి తటాకములోని నీరు త్రాగబోతుండగా ఒక అశరీరవాని ఇలా పలికింది "ఓ మాద్రీంనందన! ఈ జలము నా ఆధీనములో ఉన్నాయి. నీవు ఇవి త్రాగదలుచు కుంటే ముందు నా ప్రశ్నలకు సమాధానాలు చెప్పు". దాహముతో తపిస్తున్న నకులుడు ఆ మాటాలు పట్టించుకోకుండా నీళ్ళు త్రాగినాడు. మఱుక్షణం నిశ్చేష్టుడై పడిపోయాడు. ఆ తరువాత సహదేవ అర్జున భీములు ఒక్కొక్కరుగా వచ్చి సాహసించి ఆ తటాకములో నుండి నీరు త్రాగి మృతుల

మిగతా వచ్చే సంచికలో . . .

**దేవుడు ప్రజలకు స్వేచ్ఛ ప్రసాదిస్తూ,సదా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించాడు.**

## 36వ పేజీ తరువాయి......



వలె ఆ తీరమువద్ద పడిపోయినారు. ఎంతకీ తిరిగి రాని సోదరులను వెతుకుతూ చివరికి ధర్మనందనుడు కూడా ఆ తటాకానికి చేరుకున్నాడు. యుధిష్ఠిరుడు తీరమువద్ద పడివున్న తన ప్రియ సోదరులను చూచి ఆశ్చర్యపోయాడు. వారికేమైనదో అని దు:ఖించాడు. అసమానశూరులు వీరాధివీరులైన ఆ నలుగురు ఏ కారణంబుగా ఈ స్థితిలో ఉన్నారో అని బాధపడ్డాడు. పుణ్యచరిత అయిన కుంతీ దేవికి ఈ విషయము తెలిసిన ఎంత దు:ఖించినచో అని తలచినాడు. " భీష్మ విదురాది పెద్దలు అడిగితే ఏమి సమాధానము చెప్పాటి?" అని ఇట్లు పరిపరి విధముల వగచి దాహముతో ప్రాణాలుపోతున్న ఆ ధర్మజుడు తటాకములోని జలముల త్రాగుటకు ఉపక్రమించెను. మఱల ఆ అశరీరవాణి ఇట్లనియె " నీ సోదరులు సాహసించి ఈ నీరు త్రాగి మరణించిరి. నీవీనీరు త్రాగవలెనన్న నా ప్రశ్నలకు విమల బుద్ధితో సమాధాములు ఇవ్వవలెను." " అయ్యా! నీవు శివుడవో అగ్నిదేవుడవో వాయుదేవుడవో ఇంద్రుడవో? ఇట్టి అజేయులకు ఈ స్థితిని ఇంకెవరు కల్పించగలరు? నాముందు దయ ఉంచి మీ నిజరూపంబు చూపి నా భయము తొలగించండి" అని వేడుకొనిన అతి ఘోరాకృతితో ఉన్న యక్షుడు యుధిష్ఠిరుని ఎదుట నిల్చి నా ప్రశ్నలకు ఉత్తరములు ఈమని అడిగెను. సహజ వినయ సౌశీల్యుడైన ధర్మనందనుడు అతనికి ప్రణమిల్లి " దేవా మీ చిత్తము. కానీ నాబోటి వానికి మీ ప్రశ్నలకు జవాబుటిచ్చుట సాధ్యమా? అయినా నాకు తెలిసినంతలో చెప్తాను" అని అన్నాడు.


ఆ యుక్షుని ప్రశ్నలకు ధర్మజుడు అద్భుతరీతలో ఉత్తరములను ఇచ్చినాడు. సంతృప్తుడైన యక్షుడు "మహాత్మా! నా ప్రశ్నలన్నిటికీ నీవు సదుత్తరములు ఇచ్చి నన్ను మెప్పించినావు. నీ తమ్ములలో ఒకని ప్రాణంబులిచ్చెద. కోరుకొనుము " అని వరమొసంగినాడు. శ్యామాంగుడైన నకులుని బ్రతికించ మని ధర్మరాజు కోరగా యక్షుడు ఆశ్చర్యముగా ఇలా ప్రశ్నించాడు " భీమార్జునులు అతిభీమబలులు. భీమసేనుడు అతని భుజబలముచే నిన్ను నీ సోదరులను అనేక మాఱ్లు మత్సరముచే చంపాలనుకొన్న దుర్యోధనుని కుయుక్తుల బాఱినుండి కాపాడినాడు. ఇక అర్జునునికి సాటి రాగల వీరుడు ఈ లోకంలో లేడు. అతడే మఱల నీ రాజ్యమునీకు అప్పించగలడు. వీరిలో ఒక్కరిని కోరిక నకులుని ఎందులకు కోరినావు"? సమవర్తి అయిన యుధిష్ఠిరుడు ఇలా ధర్మ్యము మాట్లాడినాడు " కుంతీదేవి కుమారులైన ముగ్గురిలో నేను మిగిలినాను. అలాగే మాత యగు మాద్రీదేవి ఇద్దరు పుత్రులలో ఒకడైనా బ్రతకాలి కదా! అందుకే నకులుని బ్రతికించమని కోరినాను. ఇట్లు కాక అన్యుల బ్రతికించమని కోరి అధర్మము చేయలేను". ధర్మజుని ధర్మబుద్ధికి మెచ్చి ఆ యుక్షుడు " నీ తమ్ములందఱిని బ్రతికించెదను" అని కరుణించినాడు. వెంటనే ఆ నలుగురు లేచి కూర్చున్నారు. వారందరి దాహమూ తీరిపోయినది. ఆ యుక్షుడి శక్తి చూచి ఆశ్చర్యపోయి " దేవా! నీవు సామాన్య యక్షుడవు కావు. ఇంద్రుడవో వరుణుడవో అగ్నివో వాయుదేవుడవో లేక ధర్మప్రభువైన నా తండ్రి చెప్పుము' అని ప్రార్థింప ధర్ముడు కరుణించి తన నిజ స్వరూపము చూపి వారికి ఆనందము కలిగించినాడు.

" ఓ రాజా! నేను యమధర్మరాజును. సత్యము శౌచము దయ దానం తపం శమము దాంతి యశము జ్ఞానము యుక్తి నా మూర్తులు. నీ ధర్మబుద్ధి పరీక్షించుటకు వచ్చినాను. నీ ధర్మవర్తనమునకు మెచ్చినాను. ఏమి వరము కావలయునో కోరుకొనుము"అని కాలుడు అడిగినాడు. అప్పుడు పాండవాగ్రజుడు ఆ ధర్ముని స్తుతించి " అయ్యా! నా ఆశ్రమము వద్ద ఉండే విప్రోత్తముడి అరణి ఒక హరిణము ఎత్తుకుపోయింది. ఆ మహనీయుని నిత్యకర్మకు లోపము రాకుండా అతనికి ఆ అరణి ఇప్పించు స్వామి"! అని కోరినాడు. అంతట ఆ ధర్ముడు తానే మృగ రూపమున వచ్చెనని ధర్మరాజుకు ఎఱింగించి అతనికి విప్రుని అరణి ఇచ్చెను. " నాయనా! రానున్న అజ్ఞాతవాసములో మీకు కావలసిన రూపములు నా అనుగ్రహం వల్ల కలుగుతాయి. ఇందువల్ల అసత్య దోషం కలుగకుండా మీరు అజ్ఞాతవాస కాలము పూర్తిచేయగలుగుతారు. నాయనా ధర్మరాజా! నీ కర్తవ్య దీక్షకు మెచ్చి ఇంకొక వరమిస్తాను కోరుకో" అని కాలుడన్నాడు. అప్పుడు ధర్మనందనుడు " స్వామీ! నీ అనుగ్రహము కన్న నాకు కావలసిన దేమున్నది. నా మనసులో అప్పుడూ క్రోధమోహాలు రాకుండా ఎల్లప్పుడూ ధర్మమార్గాన ఉండేటట్లు ఆశీర్వదించండి" అని కోరినాడు. అటులనే దీవించించి యముడు అదృశ్యమయ్యాక పాండవులు ఆశ్రమము చేరి భూసురునకు అరణి ఇచ్చి ఆనందముగ ఉండసాగిరి.

**పిల్లలూ! ఈ కథలోని నీతిని మరొక్కమాఱు చూద్దామ్:**

సజ్జనులుఉ విన్నడూ ధర్మమార్గమును వీడరు. ధర్మరాజు నకులుని కోరి ధర్మవర్తనము ఎంత సూక్ష్మమైనదో మనకు వివరించినాడు. వరం కోరుకో మనినప్పుడు ధర్మజుడు తనకై ఏదీ కోరకుండా విప్రుని అరణి. ఇప్పించమని కోరినాడు!

**ఒక్కోసారి స్వేచ్ఛగా ఉండడంకంటే,శృంఖలాల బంధీగా ఉండడమే క్షేమం.**



# జూన్ నెల రాశి ఫలాలు

## పంచాంగకర్త : డా॥ శంకరమంచి రామకృష్ణశాస్త్రి (ద్రివమ్ సౌజన్యంతో)

**మేషం :**



మనోబలంతో ముందుకు సాగి అనుకున్నది సాధిస్తారు. అవసరానికి తగిన సహాయం అందుతుంది. బంధుమిత్రులతో కలిసి కీలక నిర్ణయాలు తీసుకుంటారు. ఒక శుభవార్త మీ ఇంట ఆనందాన్ని నింపుతుంది. కుటుంబ సభ్యులకు ఎదురు చెప్పకండి. అనవసర ఖర్చులు పెరుగుతాయి. అనారోగ్య సమస్యలు కాస్త ఇబ్బంది పెడతాయి. చేయని పొరపాటుకు నిందపడాల్సి వస్తుంది. మనస్సు చెడ్డపనుల మీదకు మళ్లకుండా చూసుకోవాలి. నెలాఖరులో ఒక శుభవార్త ఆనందాన్నిస్తుంది. ఇష్టదైవారాధన శుభప్రదం.

**వృషభం:**



గ్రహబలం అనుకూలంగా లేదు. వ్యతిరేక ఫలితాలున్నాయి. విశ్వాసంతో పనిచేస్తే అనుకున్నది సాధిస్తారు. విందు వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. మీ ప్రతిభకు, పని తీరుకు అధికారులు లేదా పెద్దల ప్రశంసలు లభిస్తాయి. ఉద్యోగం లేదా వ్యాపారపరంగా అభివృద్ధికి సంబంధించిన శుభవార్త వింటారు. చేపట్టే పనుల్లో ఆటంకాలు ఎదురైనా వాటిని అధిగమించే ప్రయత్నం చేస్తారు. కుటుంబంలో చిన్నపాటి అభిప్రాయభేదాలు వస్తాయి. అనారోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకండి. బంధుమిత్రుల వల్ల ధనవ్యయం జరుగుతుంది. విష్ణు సహస్రనామావళి పఠించడం ఉత్తమం.

**మిధునం:**



బలమైన ప్రయత్నంలో పనులను పూర్తి చేస్తారు. ఆటంకాలు పెరగకుండా ముందుగానే జాగ్రత్తచర్యలు తీసుకోవాలి. ఆర్థికస్థితి మీచెయ్యి దాటిపోవచ్చు. మొహమాటంతో ఇబ్బందులు పెరుగుతాయి. శారీరక శ్రమ తప్పదు. ఆత్మీయుల వల్ల మేలు జరుగుతుంది. ఇంట్లో వారి సహకారంతో మంచి పనులు చేస్తారు. ఎవరితోనూ వాదోపవాదాలకు దిగ వద్దు. కలహాలకు దూరంగా ఉండండి. ఆరోగ్యం అనుకూలంగా ఉంటుంది. మానసిక ప్రశాంతత కోసం ఆధ్యాత్మికత వైపు మనసు మళ్లించడం మంచిది. కీలక విషయాల్లో సమష్టి నిర్ణయాలు విజయాన్నిస్తాయి. శ్రీమహాగణపతి ధ్యానం సర్వ విఘ్ననాశనం

**కర్కాటకం:**



శక్తి సామర్థ్యాలు పెరుగుతాయి. మీలోని లోపాలను ఎప్పటికప్పుడు సరి చేసుకొని గొప్ప ఫలితాలను పొందుతారు. అవసరమైన వాటిపై దృష్టి సారించండి. అవసరానికి తగిన సహాయం అందుతుంది. కుటుంబసభ్యుల మాటకు ఎదురెళ్లకండి. అందరినీ కలుపుకుపోతే విజయాన్ని తొందరగా అందుకుంటారు. బంగారు భవిష్యత్తుకై మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ఈ నెలాఖరులో శుభఫలితాలున్నాయి. ఇష్టదేవతా ప్రార్థన శుభదాయకం.

**సింహం :**




ఇది అదృష్టవంతుమైన కాలం. మీకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి అందరి ప్రశంసలను అందుకుంటారు. పెద్దలు మీ పని తీరులో సంతృప్తి చెందుతారు. మరువలేని విజయాలను సొంతం చేసుకుంటారు. ఒక కీలకమైన విషయంలో మీ ఆలోచనా ధోరణికి ప్రశంసలు లభిస్తాయి. కుటుంబసభ్యులకు శుభకాలం. ఒక శుభవార్త మీ ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది. ఆరోగ్యం సహకరిస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో మీకు అనుకూలమైన నిర్ణయాలు వస్తాయి. దుర్గాదేవిని పూజించడం మీకు శుభప్రదం.

**కన్య**



ఓర్పుతో పని చేయండి. పెద్దల సహకారంతో అనుకున్నది సాధిస్తారు. తలపెట్టిన పనులు నిదానంగా పూర్తవుతాయి. విందు వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఒక ముఖ్యమైన పనిని ఎట్టకేలకు పూర్తి చేస్తారు. ఒక బాధ కలిగిస్తుంది. ప్రయాణాలు కొన్నాళ్లు వాయిదా వేసుకోవడమే మంచిది. కొన్ని సంఘటనలు నిరుత్సాహపరుస్తాయి. కుటుంబ సభ్యుల్లో ఒకరి అనారోగ్యం బాధ కలిగిస్తుంది.నిరాశ చెందకండి.మీ స్వధర్మం మిమ్మల్ని రక్షిస్తుంది.గణపతి ధ్యానం శుభప్రదం.

**తుల :**



మీ సత్ప్రవర్తనే మీ అభివృద్ధికి మూలం. వ్యాపారంలో మీరు తీసుకొనే నిర్ణయాలు ఫలిస్తాయి. మీ పని తీరులో అందరినీ ఆకట్టుకుంటారు. మిత్రుల సహకారం లభిస్తుంది. నూతన కార్యక్రమాలను కుటుంబసభ్యుల అంగీకారం తరువాతే మొదలుపెట్టండి. ఆర్థిక విషయాల్లో క్రమంగా లాభం గడిస్తారు. కుటుంబానికి సంబంధించిన ఒక శుభవార్త వింటారు. సమాజంలో నలుగురికి మేలు చేయాలనే మీ ఆలోచన మిమ్మల్ని ఉన్నతులను చేస్తుంది. శత్రువులకు దూరంగా ఉండాలి. మహాలక్ష్మీ ధ్యానం ఉత్తమ ఫలాలను ఇస్తుంది.

**వృశ్చికం:**




మీ కృషి మిమ్మల్ని గొప్పవారిని చేస్తుంది. మనోబలం తగ్గకుండా చూసుకోవాలి. ఆత్మవిశ్వాసంతో ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోగలరు. చేపట్టే పనులను పట్టుదలతో ప్రణాళికాబద్ధంగా పూర్తి చేస్తారు. ఏకాగ్రత లోపించకుండా చూసుకోవాలి. భవిష్యత్తు ప్రణాళికలు వేస్తారు. ఒక శుభవార్త మీ మనోధైర్యాన్ని పెంచుతుంది. స్థానచలన సూచనలున్నాయి. అనవసర విషయాలకు స్పందించకండి. ఆగ్రహావేశాలకు లోనవ్వద్దు. ప్రశాంతంగా ఆలోచించండి, మంచి జరుగుతుంది. శివారాధన శ్రేయోదాయకం.

మిగతా ప్రక్క పేజీలో . . .

**స్వేచ్ఛఎంత విలువైనది. అమూల్యమైదంటే దానిని రేషన్ సరుకుగా వాడుకోవాలి.**

37వ పేజీ తరువాయి. . .

**ధనుస్సు:**




**ఈ** నెల అదృష్టం వరిస్తుంది. ఉత్సాహంతో పని చేయండి. ఆర్థికంగా శుభఫలితాలున్నాయి. చేపట్టే పనుల్లో ఆటంకాలు ఎదురైనా వాటిని అధిగమించే ప్రయత్నం చేస్తారు.ఒక శుభవార్తను వింటారు.ముఖ్యమైన వ్యవహారంలో పెద్దల దృష్టిని మీరు ఆకర్షిస్తారు.ఆ గుర్తింపు మీకు భవిష్యత్తులో ఉపయోగపడుతుంది. నూతన వస్తువులను కొనుగోలు చేస్తారు. ఉద్యోగం లేదా వ్యాపారంలో మీఆత్మవిశ్వాసాన్ని పెంచే సంఘటనలు సంభవిస్తాయి.కుటుంబ సభ్యుల అభిప్రాయాలకు కొట్టిపారేయకండి.ఆరోగ్యం పట్ల అశ్రద్ధ తగదు.అనవసర విషయాల్లో సమయాన్ని వృథా చేయకండి. శివ ధ్యానం శుభప్రదం.

**మకరం :**



**ఈ** నెల కొద్దిగా జాగ్రత్తగా ఉండాలి. ముఖ్య వ్యవహారాల్లో బాగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. చేపట్టే పనుల్లో కొన్ని ఇబ్బందులు తప్పవు. అధికారులను ప్రసన్నం చేసుకునే విధంగా ముందుకు సాగండి. ఎవరితోనూ మాట పట్టింపులకు పోరాదు. క్రమంగా ఆర్థిక సమస్యలు తగ్గుముఖం పడతాయి. కీలక సమస్యను పరిష్కరించి శత్రువులపై విజయం సాధిస్తారు. ఉత్సాహంతో ముందుకు సాగండి, సత్ఫలితాలను సొంతం చేసుకుంటారు. ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకండి. శనికి తైలాభిషేకం చేస్తే మంచిది.

**కుంభం :**



**ఇ**ది అదృష్టకాలం. మంచి పనులు చేస్తారు. గొప్ప ఆర్థిక లాభాలున్నాయి. పట్టుదలతో వ్యవహరించి పనులను పూర్తి చేస్తారు. మీకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా పూర్తి చేస్తారు. సమయాన్ని అభివృద్ధికై వినియోగిస్తే సత్ఫలితా లుంటాయి. మళ్లీ ఇంతటి గ్రహబలం రావడానికి చాలా సమయం పడుతుందని మరవకండి. తల్లిదండ్రుల ఆశీస్సులు మిమ్మల్ని రక్షిస్తాయి. లక్ష్మీదేవి దర్శనం ఐశ్వర్యప్రదం.

**మీనం :**



**మీ** లక్ష్యంపై మనసు పెట్టి పని చేయండి. అనుకున్నది సాధిస్తారు. ఏకాగ్రత తగ్గకుండా చూసుకోవాలి. కొన్ని సందర్భాల్లో నిపుణుల సలహాలు అక్కరకు వస్తాయి. అవసరానికి తగిన సహాయం అందుతుంది. ఒక శుభవార్తను వింటారు. మీ పని తీరుకు ప్రశంసలు లభిస్తాయి. ఉద్యోగంలో పై అధికారుల సహకారం ఉంటుంది. సొంత నిర్ణయాలు పని చేస్తాయి. మీ నిబద్ధతే మిమ్మల్ని ఉన్నతులను చేస్తుంది. ఆరోగ్యం అనుకూలంగా ఉంది. దుర్గాదేవి ధ్యానం శుభప్రదం.

# క్లాసిఫైడ్స్


**శ్రీమార్కాపురం లక్ష్మీచెన్నకేశవస్వామి చరిత్ర**

స్థలపురాణంతో ఉన్న ఈపుస్తకం వెల రూ. 25/-+ కొరియర్ చార్జీలతో కలిసి రూ. 50/-లు మీకు డి.టి.డి.సి కొరియర్ద్వారా పంపబడును. రిజిష్టర్పోస్టులో కోరువారు రూ. 60/- చెలించవలెను. వివరాలకు: యజ్ఞోపవీతం కార్యాలయం,5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా సెల్:9966250 595ను సంప్రదించగలరు.

**యజ్ఞోపవీతం' పత్రిక**

**పాఠకులకు,వ్యాపారస్తులకు అద్భుత అవకాశం**

జ్యోతిష్యం,వాస్తు,యంత్రం,పుస్తకాలు,వస్తువులు,స్థలం,ప్లాటు ఇలాంటి ప్రకటనలు ఏవైనా తదితర **"యజ్ఞోపవీతం"** పత్రికలో ఒక నెల ప్రచురించుటకు కేవలం రూ. 200/-మాత్రమే,**వరుసగా 3నెలలు ప్రకటన ఇచ్చిన, మరో నెల ఉచితంగా ప్రచురించబడుతుంది.** వివరాలకు: 9966250595ను సంప్రదించండి!

**యజ్ఞోపవీతం వారి వివాహబంధం-4+5**

వెయ్యిమందికి పైగా వధువుల జాబితా వివాహబంధం :- 4.

**600మంది వధూ,వరుల జాబితా అన్ని శాఖల** వారికి,అన్ని వయస్సుగల వారికి ఉపయోగపడుతుంది. రెండూకలిపివెల రూ.500/-,కావలసిన వారు సంప్రదించగలరు- యజ్ఞోపవీతం: సెల్: 9966250595/ 9440458966


Edited,Printed,Published & Owned by Oruganti Mallik,**5/51**,Sivalayam Street, Markapur- **523316**,Prakasam Dt,A.P.Cell:**9966250595,**
Printed at Sri Saisannidhi Offset,**5/51**,Sivalayam Street, Markapur- **523316**,Ph:**08596-222325,Editor:Oruganti Mallik**

# బ్రాహ్మణ వధూవరులకు యజ్ఞోపవీతం పత్రిక అద్భుత అవకాశం !







యజ్ఞోపవీతం మాసపత్రిక మార్చి 2018 నుండి ఇక ప్రతి నెలా 8 పేజీల వధూవరుల తాజా సమాచారం అందిస్తున్నది. కావున వధూవరుల తల్లిదండ్రులు ఈ అద్భుత అవకాశాన్ని వినియోగించుకోండి.

మీ అబ్బాయి / అమ్మాయి వివరాలకు కేవలం రూ. 100/-,
6 నెలలకు రూ. 500/-, ఫోటోతో నెలకు రూ. 200/-లు,
6 నెలలకు రూ. 1000/- లకు ప్రచురించబడును.
మీ వివరాలు 99662 50595 కు వాట్సాప్‌లోను
లేదా యజ్ఞోపవీతం Email కు గాని పంపవచ్చు.

వార్షిక చందా : రూ. 200/-
2 సం॥లకు : రూ. 390/-
3 సం॥లకు : రూ. 580/-
5 సం॥లకు : రూ. 950/-
జీవితచందా : రూ. 2000/-

జీవిత చందాదారులకు మాత్రమే యజుర్వేద సంధ్యావందనం VCD + పుస్తకం ఉచితంగా పంపబడును.

---

అమౌంట్ Paytm 99662 50595 కు లేదా SBI A/c. No. 30186257965
IFS Code : SBIN0012918 కు పంపవచ్చు. లేదా M.O. యజ్ఞోపవీతం, శివాలయం వీధి,
మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా. సెల్ : 9966250595, 94404 58966 కు సంప్రదించవచ్చు.

June 2018 YAGNOPAVEETAM R.N.I. No.: APTEL 20596/2007 Postal Licence No. L/RNP/YV/NDL-2/1-1-2017 to 31-12-2019


Website : www.tripuranthakambrahmanasatram.com
E-Mail : abnas.tripuranthakam@gmail.com

Cell : 9966250595
9440458966



# అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం

రి.నెం. 48/11

**శ్రీ బాలత్రిపుర సుందరీదేవి దేవస్థానం దగ్గర, త్రిపురాంతకం, ప్రకాశం జిల్లా.**

అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం : 5/51, శివాలయం వీధి, మార్కాపురం. ప్రకాశం జిల్లా.

శ్లో: వారణాశ్యామ్ ఏకలక్షంతు । గయాయాం ద్విలక్షకం ॥ ప్రయాగే సప్త లక్షంతు ।
గోసమేతంతు శ్రీ గిరౌ ॥ విశ్వామిత్రం పూర్వంద । దక్షిణ ద్వారమేవచ ॥

భావం : కాశీలో లక్ష మందికి, గయలో 2 లక్షల మందికి, ప్రయాగలో 7 లక్షల మందికి భోజనం పెట్టిన ఎంత పుణ్యమో, శ్రీశైల ప్రాగ్ద్వారమగు ఈ త్రిపురాంతక క్షేత్రమునందు ' ఒక ముద్ద ' పెట్టినను అంతటి పుణ్యం లభించును.

మీ పెళ్ళి రోజు, పుట్టిన రోజు లేదా మీ పితరుల జ్ఞాపకార్థం మీరు కోరిన తిథి లేదా తేదిన **శాశ్వత అన్నదానము** ఒక రోజు అన్నదానం జరుగుటకు రూ. 2,116/- లు.

## సత్రంలో గల సదుపాయములు

- మినరల్ వాటర్ సౌకర్యం.
- అందరికీ టేబుల్ మీల్స్ సాంప్రదాయంగా క్రింద కూర్చునే వారికి కూడా అవకాశం కలదు.
- సత్రంలో 16 గదులు కలవు. వాటిలో 6 గదులకు ఏ. సి. సౌకర్యం కలదు.
- వేడి నీటి సౌకర్యం కలదు.
- శ్రీమత్ బాల త్రిపుర సుందరీ అమ్మవారి దేవస్థానికి 20 అడుగుల దూరంలో ఈ సత్రం కలదు.
- సత్రం ఆవరణలో పూల మొక్కలు ఆహ్లాదమైన వాతావరణం కలదు.
- వాహనాల పార్కింగ్ అవకాశం కలదు. గోపూజ చేయించుకోవచ్చును.

అమ్మవారి వద్ద మొక్కుబడులుగా బారసాల, ఉపనయనం, వివాహం చేసుకొనేందుకు ప్రత్యేక హాలు " శ్రీమత్ బాల త్రిపుర సుందరి కళ్యాణ సదన్ " కలదు. ముందుగా రిజర్వ్ చేసుకొనగలరు.

**Bank of Baroda : A/c. No. 41750100010473 IFS Code : BARB0MARKAP**

అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం **SBI Markapur Online SB A/c. No. 32192389779 / IFS Code SBIN0012918** లో జమచేసి మాకు తెలిపిన మీకు రిజిస్టర్ పోస్ట్‌లో శాశ్వత అన్నదాన బాండును, రశీదును పంపబడును. **SBI Online Tripuranthakam Current A/c No. 34626606882, IFS Code SBIN0003728** కు నేరుగా జమ చేయవచ్చు. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ : 5/51, శివాలయం వద్ద, మార్కాపురం-523 316. ప్రకాశం జిల్లా. సెల్ :9966250595

ఇట్లు : **అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం, త్రిపురాంతకం, ప్రకాశం జిల్లా.**


Edited, Printed, Published & Owned by. Oruganti Mallik, 5/51 Sivalayam Street, Markapur-523316., Prakasam Dt., Cell.: 9440458966
Printed at: Sai samathi offset, 5/51, Sivalayam Street, Markapur. Ph:08596 222225. Editor : ORUGANTI MALLIK